11-09Pg1exHMNWJQEV 1 ONG_11-09Pg1exHMNWJQEV.qxd 9/11/2025 12:48 AM Page 1

హాబుల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

భారత్, చైనాపై 100% సుంకాలు వేయండి: ట్రంప్
ఫ్రాన్స్‌లో వెల్లువెత్తిన నిరసనలు
9

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 221 పేజీలు: 12 వెల: 6.50

# సంక్షేమం సూపర్‌హిట్



## 14 నెలల్లో హామీలన్నీ నెరవేర్చాం

### 'సూపర్ సిక్స్'ను అవహేళన చేసేవారికి జవాబు చెప్పాం

ప్రజా దీవెనతో భేషుగ్గా కూటమి పాలన

దసరా గిఫ్ట్‌గా పన్నులు తగ్గించిన ప్రధాని

'ఆటో మిత్ర' కింద రూ. 15 వేలు సాయం

**అనంతపురం 'సూపర్‌సిక్స్' సభలో సిఎం చంద్రబాబు**

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 14 నెలల కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. కూటమి పాలనలో సంక్షేమం సూపర్‌హిట్ అని, అభివృద్ధి సూపర్‌హిట్ అని మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని, అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ప్రజల సహకారం ఇంకా అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయ పడ్డారు. వైకుంఠపాలి వద్దని కంటిన్యూటీ గౌర్నమెంట్‌తో ఆంధ్రప్రదేశ్‌ను అన్నింటా సూపర్‌హిట్ చేద్దామని, దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా చేస్తామని, గత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి పోటీ చేశామని, అందరూ కలిసి కట్టుగా రాష్ట్రం కోసం పని చేస్తున్నామని, ప్రజల దీవెనతో ఈ హిట్ కాంబినేషన్ ముందుకు కొనసాగుతుందని రా ష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనంతపురం శివారులో లక్షలాది మందితో బుధవారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి దాదాపు గంటసేపు ప్రసంగించారు. సభలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో సీఎం చంద్రబాబునాయుడు

>>2

అనంతపురం సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**ప్రతి పక్ష హోదా లేకపోయినా..**

### అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలు చెప్పాలి

మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సిఎం సూచన

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డికి సవాల్ విసిరారు.

>>2




ఖాట్మండులో ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

### నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వం



చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి

**ఇంకా ఆగని హింసాకాండ.. సైన్యం ఆధీనంలోకి నేపాల్**

**ఖాట్మండు, సెప్టెంబరు 10:** నేపాల్‌లో జనరేషన్ జెడ్ విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో సోషల్ మీడియా ద్వారా ఉద్యమ్యాన్ని ఉసిగొల్పుతున్న ఆ జెన్ జెడ్ గ్రూపుకు చెందిన నేతలు తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌ను ప్రకటించారు. తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి పేరును ప్రకటించారు. ప్రభుత్వాన్ని నడిపేందుకు ఆమెకు పగ్గాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జనరేషన్ జెడ్ తాజాగా ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియా బ్యాన్‌ను వ్యతిరేకిస్తూ జెన్ జెడ్ భారీ ఉద్యమాన్ని చేపట్టింది. జెన్ జెడ్‌లో 13 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉన్న యువత పాల్గొన్నది. అయితే తాము చేపట్టిన ఉద్యమాన్ని కొందరు అవకాశవాదులు తప్పుదారి పట్టించినట్లు జెన్ జెడ్ ఆరోపిస్తున్నది. ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసిన తర్వాత పరిస్థితులు మరీ అదుపు తప్పాయి. అధ్యక్ష కార్యాలయాన్ని, పార్లమెంట్ బిల్డింగ్‌ను, సుప్రీంకోర్టు బిల్డింగ్‌ను నిరసనకారులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నేపాల్ ఆర్మీ దేశాన్ని ఆధీనంలోకి తీసుకున్నది. బుధవారం

>>2



అనంతపురం సభలో ప్రసంగిస్తున్న డి. సిఎం పవన్

### రాష్ట్రాభివృద్ధికే 'సూపర్‌సిక్స్'

ఆర్థిక ఇబ్బందులు అధిగమించి పథకాల అమలు: డి. సిఎం పవన్

**అనంతపురం, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కోసమే సూపర్‌సిక్స్ పథకాలను రూపొందించి ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు బుధవారం అనంతపురం నగరంలోని బైపాస్ వద్ద ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో కలసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల సీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ అది కరవు సీజన్ అని దానిని రూపు మాపే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన యువత ఉద్యోగ అన్వేషణ నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్న దౌర్భాగ్య పరిస్థితుల నుండి బయటపడాలని దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికరణ జరిగే లాగా ప్రణాళికల రూపొందిస్తున్నామని తెలిపారు.పార్టీలు వేరైనా, ప్రజలశ్రేయస్సు ను దృష్టిలో

>>2

## నేపాల్ నుంచి తెలుగువారు వెనక్కి


### వారి సమాచారం సేకరణ, భద్రతపై అధికారులకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

అక్కడివారితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి

రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని భరోసా

నేపాల్ నుంచి బీహార్ మీదుగా 22 మంది ప్రయాణం

**కత్మాండు నుంచి విజయవాడ, విశాఖకు ప్రత్యేక విమానాల్లో తరలింపు**



నేపాల్‌లోని తెలుగువారితో విడియో కాల్ మాట్లాడుతున్న మంత్రి లోకేష్



కత్మాండు నుంచి బీహార్ మీదుగా ప్రత్యేక బస్సులో వస్తున్న 22 మంది తెలుగువారు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకరావడమే ఏకైక అజెండా అని,విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారిలో భరోసా నింపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకు వచ్చేందుకు ఏపీ మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నారు.నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడం పై మంత్రి దృష్టి సారించారు.అనంతపురంలో నేడు నిర్వహించనున్న 'సూపర్‌సిక్స్ సూపర్‌హిట్' సభకు ఆయన హాజరుకావాల్సి ఉంది.అయితే లోకేష్ తన పర్యటన రద్దు చేసుకున్నారు. హుటాహుటిన మంత్రి నారాలోకేశ్ సచివాలయానికి చేరుకున్నారు.. అక్కడ రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్‌రూమ్‌లో సంబంధిత అధికారులతో ఆయన సమన్వయం

>>2

### రాధాకృష్ణన్ రేపు పదవీ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో వేడుక**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నది. రాధాకృష్ణన్‌తో శుక్రవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రమాణం చేయిస్తారని అధికారులు తెలిపారు. పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరుగుతుందని పేర్కొన్నారు.



మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి అయిన రాధాకృష్ణన్ ఇండి కూటమి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. జులై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతికి రాజీనామా చేసిన విషయం తెలి సిందే. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరా ష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతి పక్ష ఇండి కూటమి అభ్యర్థిగా

>>2

## శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

### డా.నాయుడమ్మ పురస్కారం ముద్దిరాల నాగరాజుకు ప్రదానం చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**సైన్స్‌ను గ్రామాలకు తీసుకువెళ్లిన నాయుడమ్మ అంటూ ప్రశంస**




బుధవారం తెనాలిలో నాయుడమ్మ పురస్కారాన్ని మద్దిరాల నాగరాజుకు ప్రదానం చేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 10:** శాస్త్రవిజ్ఞానం ప్రజల పురోభివృద్ధికి తోడ్పడేందుకు డా.యలవర్తి నాయుడమ్మ తపించారనీ, ఆదిశగా జీవితకాలం పనిచేసి ఎన్నో విజయాలను సాధించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. బుధవారం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ పాల్గొన్నారు. సభలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాలకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని గ్రామీణులకు చేరువచేసిన ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డును ఆర్థికరంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్‌గా

>>2

## అపజయాలే విజయాలా?

### 'సూపర్ సిక్స్' విజయోత్సవాలను ఎద్దేవా చేసిన మాజీ సిఎం జగన్

ప్రభుత్వం యధేచ్ఛగా అప్పులు చేస్తోంది..

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం

రైతులను రోడ్డునపడేస్తే సహించం: జగన్



**విజయవాడ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. అపజయాలను విజయాలుగా చెప్పుకుంటూ సూపర్‌హిట్ అంటూ సంబరాలు చేసుకోవడం చోద్యంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా?" అని వైఎస్.జగన్ ప్రశ్నించారు. బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో జగన్ మాట్లాడుతూ తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికి ? అని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే

>>2



పాట్నాలో బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామక పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆందోళన చేస్తున్న అభ్యర్థులు

# అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలు చెప్పాలి

>> మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం చంద్రబాబునాయుడు వైఎస్.జగన్‌కు, ఆ పార్టీ ఎమ్మెల్యేలను డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల వ్యవహారంపై వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో బుధవారం ఉదయం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో అనంతపురం వేదికగా బుధవారం మధ్యాహ్నం సూపర్ సిక్స్–సూపర్‌హిట్ విజయోత్సవ సభ అనంతపురంలో జరిగింది. ఆ సభ వేదికపై నుంచి సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో తీసుకునే చర్యలను వివరిస్తూనే వైసిపి పాలన గురించి, పరోక్షంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురించి సీఎం చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉనికే కోల్పోతోందని, ఫేక్ ప్రచారాలకు, ఫేక్ రాజకీయాలకు దిగుతోందని వైసిపి ఆఫీసులు మూసేసి సోషియల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలని మేం కాదని, మీ రందరూ ఆ నాయకునికి బుద్ధి చెప్పండంటూ జనాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు వెల్లడించారు. వైసిపి నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ము ఉందా అని ఇలాంటి వారు రాజకీయాలకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి వారు అసెంబ్లీకి రాకుండా రప్పా..రప్పా అంటూ రంకెలు వేస్తున్నారని, ఇక్కడ ఉన్నది సిబిఎన్, పవన్‌కళ్యాణ్ అని మీ బెదిరింపులకు భయపడమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒంటిమిట్ట, పులివెందులలో జరిగిన ఉప ఎన్నికల్లో మీ బెండు తీశారని, హింస రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు.

**ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం చంద్రబాబు**

అనంతపురంలో బుధవారం మధ్యాహ్నం అశేష జనవాహిని మధ్య లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు సమక్షంలో సీఎం చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో టీడీపీ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేస్తూ క్లాస్ పీకారు. 47 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నా.. సీఎంగా నాలుగోసారి పని చేస్తున్నా, నా దృష్టిలో సీఎం అంటే చీఫ్‌మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్ అంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నేనే కామన్ మ్యాన్..మా ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్‌గా ఉండాలి దర్జాలు పనికి రావు, ఆర్భాటాలు పనికిరావు, ఇష్టాను సారంగా వ్యవహరిస్తే కుదరదు అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఓ రకంగా ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చినట్లు అయింది. కూటమి ప్రభుత్వంలో నేను, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ ఓ కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నాం, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నేతలు ఇలా అందరితోనూ మేము ముగ్గురు మాట్లాడుతున్నాం. ఎన్నికల కంటే మనపరపతి పెరిగిందని, ఇది శాశ్వితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంఎ పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అపజయాలే విజయాలా?

>> కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా ? అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా ? అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబుకు ఉన్న నైపుణ్యం. కళ్లార్పకుండా పచ్చి అబద్ధాలు చెప్పడమన్నారు.అది ఆయనకు మాత్రమే తెలుసు. ఒకవైపు పథకాల అమలు లేదు. మరోవైపు మోసం. అయినా సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అంటూ వేడుక. ఇది అట్టర్‌ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతంగా విజయోత్సవం చేసినట్లు ఉంది. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇచ్చావా?. ఆడబిడ్డ నిధి కింద రెండేళ్లకు రూ.36 వేలు బాకీ. ఈరోజు అనంతపురంలో సూపర్‌హిట్ పేరుతో సభ పెట్టావు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు. రెండేళ్లకు రూ.72 వేలు బాకీ.అవి ఇవ్వనప్పుడు మోసం కాదా? అది నీ సూపర్‌సిక్స్ హామీ కాదా? 50 ఏళ్లకే పెన్షన్ నెలకు రూ.4 వేలు. ఏడాదికి రూ.48 వేలు. రెండేళ్లకు రూ.96 వేలు బాకీ. ఇది మోసం కాదా? పెన్షన్ల సంఖ్య గత ఏడాది మార్చి నాటికి 66,34,742 ఉంటే, ఈనెలలో మీరు ఇచ్చిన పెన్షన్లు 61,92,864. అంటే దాదాపు 5 లక్షలు కోత. ఇది మోసం కాదా? రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి పోవాలన్నా మహిళలకు ఫ్రీ అన్నావు. కానీ పరిమిత బస్సుల్లోనే అనుమతి. ఇది మోసం కాదా? ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ అన్నావు. కానీ గత ఏడాది ఒక్కటే ఇచ్చావు. ఈ ఏడాది ఒక్కటి కూడా లేదు. అంటే 6 సిలిండర్లకు గానూ, కేవలం ఒక్కటే ఇవ్వడం మోసం కాదా? పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద ఇస్తానన్నావు. అలా రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా? తల్లికి వందనం కింద రెండేళ్లకు రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా, 30 లక్షల మందికి ఎగ్గొట్టి కేవలం రూ.13 వేలు మాత్రమే, ఇంకా చాలా మందికి రూ.8 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా? గత ప్రభుత్వంలో అమలైన పథకాలు రద్దు చేయడం మోసం కాదా? చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, తోడు, చేదోడు, ఉచిత పంటల బీమా, విద్యాదీవెన, వసతిదీవెన, పిల్లలకు ట్యాబ్‌లు రద్దు చేశావు. ఇది మోసం కాదా? చంద్రబాబు చెప్పిన అబద్ధాలు, ఆయన చేసిన మోసంతో ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. ఆయన సూపర్‌హిట్ పేరుతో బలవంతపు వేడుకలు. ఇది దారుణం,ఒక్కటే అడుగుతున్నాను. 15 నెలల్లో దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారు. ఎవరి జేబులోకి పోతోంది ఆ మొత్తం. ఇది రాష్ట్ర చరిత్రలోనే లేదు. రాష్ట్రం విభజించిన రోజు, మొత్తం అప్పులు కలిపి రూ.140,717 కోట్లు ఉంటే ఆయన దిగిపోయేనాటికి రూ,3,90,247. అంటే 22.63 శాతం సీఏజీఆర్. అది మా హయాంలో అది 13.57 శాతం మాత్రమే. ఇక మా ప్రభుత్వ హయాంలో అప్పు రూ.3,90,247 కోట్ల నుంచి రూ.7,21,918 కోట్లకు పెరిగింది. అంటే మా ప్రభుత్వం 5 ఏళ్లలో చేసిన మొత్తం అప్పు రూ.3,32,671 కోట్లు కాగా, చంద్రబాబు కేవలం 15 నెలల్లో చేసిన అప్పు ఏకంగా రూ.1,91,361 కోట్లు. మేము 5 ఏళ్లలో చేసిన అప్పులో57.5% ఈ15 నెలల్లోనే చేశారు.

# రాష్ట్రాభివృద్ధికే 'సూపర్ సిక్స్'

>> ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో గత ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనిని ప్రతిపక్షాలు ప్రజలకు తప్పుగా చూపుతోందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని, అలాగే1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అని ప్రకటించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని పునరుద్ఘాటించారు. యువత అత్యుత్సాహం......పవన్ కళ్యాణ్ ప్రసంగం ప్రారంభించడానికి సన్నద్ధం అవుతుండగా జనసేన పార్టీకి చెందిన యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బారికేట్ స్తంభాలపై ఎక్కి జెండా ప్రదర్శిస్తుండడం గమనించి సున్నితంగా మందలించారు. సభకు హాజరైన ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాధాకృష్ణన్ రేపు పదవీ ప్రమాణం

>> సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి.

## వారం - వర్జ్యం

11-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి మ.12.46
అశ్వని మ.1.58
వర్జ్యం : రా.10.47-12.15
దు.ఉ.10.02-10.51, 2)మ.2.57-మ.3.46
శుభసమయం: ఉ.7.30-8.15-సా.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం** : జాయింట్ ఖాతాలు, ఆర్థిక వినియోగ విషయాలలో శ్రద్ధ వహించండి.

**వృషభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:**దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సోదరుల కలయిక.

**కర్కాటకం** : సంతానపరంగా బాధ్యతగా వ్యవహరిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**సింహం:**పట్టుదలతో ముందుకు సాగి వ్యవహారాలు చక్కదిద్దుతారు. వాహనయోగం.

**కన్య** : ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి.

**తుల** : కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధనలాభం.

**వృశ్చికం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు దూరంగా వుండండి. దుష్టులకు దూరంగా ఉండటమే మంచిది.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దానధర్మలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** శుభకార్యాలను విజయవంతంగా పూర్తిచేస్తారు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:**ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ప్రయాణాలు.

**మీనం** : ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నిప్పటికి సహచర వర్గముతో చికాకులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం అనంతపురం సభా వేదికపై సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

# సూపర్ హిట్

>> ప్రసంగిస్తూ.. ఎన్నికల ముందు ఎంత ఉత్సాహంగా కసిగా ఉన్నారో.. నేడు సభలో కూడా తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ సభ రాజకీయాల కోసం కాదు, ఓట్ల కోసం కాదు ఇప్పుడే ఎన్నికలు కూడా లేవు. బాధ్యతలు గల ప్రభుత్వంగా కూటమి ఇచ్చిన మాట నెరవేర్చిందని చెప్పడాకే ఇక్కడికి వచ్చామన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదిక కూల్చి వేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అఘాదాల్లోకి నెట్టిందని, 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, ఆక్రమణలు, వేదింపులతో అంతటా అశాంతి, అభద్రత కల్పించారని ఆయన విమర్శించారు. 93 కేంద్ర ప్రయోజిత పథకాలను నిలిపివేశారని కూడా గత వైసిపి ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శ చేశారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నామని, నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మేము ప్రకటించిన పథకాలపై నాడు హేళన చేశారని అన్ని అమలు చేశామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ, తల్లికి వందనం, ఫ్రీ బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం–2 పథకాలను అమలు చేశామని ఆయన వివరించారు. ఫ్రీ బస్సు పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి ఏడాదికి మూడు విడతల్లో 20వేలు ఇస్తామన్నాం, తొలి విడతగా ఇప్పటికే ఏడు వేలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి సంస్కరణల ద్వారా పన్నులు తగ్గి, నిత్యావసర వస్తువులు తగ్గనున్నాయని తద్వారా పేదల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ స్కీంను తీసుకొచ్చిందని, పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయన్నారు. అర్చకులు, ఇమామ్, మౌజంలు, పాస్టర్ల గౌరవ వేతనం పెంచాం, ఎస్సీల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ ఎవరికీ నష్టం లేకుండా పూర్తి చేశామని చంద్రబాబు వెల్లడించారు.

**నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఒక్కటే**

ప్రజలకు న్యాయం చేయాలి, రాష్ట్ర పున:నిర్మాణం జరగాలన్నదే మా ఆలోచన అని మాకు ఈ ధ్యాస దప్పా వేరే ధ్యాసే లేదని ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యమని, నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఇదేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి మంచి చేయాలని, మా సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మ ఊడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకే మాట చెబుతున్నా, మీ రంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం, హామీలు నెరవేరుస్తున్నాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మనం పెత్తందార్లం కాదు, ప్రజల భవిష్యత్తుకోసం పని చేసే వారమని, అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వద్దని, ఏ పొరపాటు చేయవద్దని సీఎం చంద్రబాబు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. దేవుడు ఇచ్చిన శక్తి మేరకు పేదరికం లేని సమాజం కోసం శ్రమిస్తానని ఆయన వివరించారు. రాయలసీమలో ఫ్యాక్షన్ ఇజాన్ని అంతం చేసి సాగు నీరు తెచ్చిన ఘనత మనదేనని సీఎం వెల్లడించారు.

సీమ ప్రజల జీవితాలను మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులతో ఎంతో అభివృద్ధి చేశామని, సీమ కరువును శాశ్వితంగా దూరం చేస్తామని రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వే లైన్లు, పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో రతనాల సీమ అవుతుందని, ఎరువు అడ్డు వచ్చినా సీమ అభివృద్ధి ఆగదని ఇది నా భరోసా అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఆవేశంగా మాట్లాడారు. సభ ప్రారంభంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సూపర్‌సిక్స్ పథకాల జెండాలతో వేదికపై తిరగాడుతూ అభివాదం చేశారు. ఈ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ సభకు అధ్యక్షత వహించారు.

# నేపాల్ నుంచి తెలుగువారు వెనక్కి

>> అవుతున్నారు. ఆయనతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహిస్తున్నారు.నేపాల్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏపీ భవన్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష కొనసాగిస్తున్నారు. నేపాల్ లో ఇప్పటివరకు 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం ఉందని ఈ సందర్భంగా అధికారులు లోకేష్‌కు వివరించారు. వీరంతా నేపాల్ లోని వివిధ ప్రదేశాల్లో సురక్షితంగా ఉన్నారని, వీరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. నేపాల్ లోని బఫాల్, సిమిల్ కోట్, పశుపతి నగరం, పింగలస్థాన్ లో వీరంతా ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని వివిధ మార్గాల ద్వారా సంప్రదించి.. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి. వారికి ఆహారం, భద్రతకు సంబంధించి ప్రతి రెండు గంటలకు ఒకసారి మానిటరింగ్ చేయాలి. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలకు చెందిన వారు, వారి సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్ల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సప్ నంబర్ ఏర్పాటు చేయించి పరిస్థితిని క్షణ,క్షణంసమీక్షిస్తున్నారు.నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి తీసుకునే దిశలో చర్యలు చేపట్టారు, ఇప్పటివరకు వచ్చినా అధికారిక సమాచారం ప్రకారం నేపాల్‌లో 187 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వీరంతా నేపాల్ లోని నాలుగు ప్రాంతాల్లో ఉన్నట్లుగా సమాచారం మంత్రి



నేపాల్‌లోని తెలుగువారిని ఎపికి రప్పించేందుకు బుధవారం సచివాలయంలో అధికారులతో చర్చిస్తున్న లోకేష్

లోకేష్‌కు అందించారు.బఫాల్‌లో 27 మంది చిక్కుకున్నారు. వీరు శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో ఉన్నారని సమాచారం. అదే విధంగా సిమిల్ కోట్‌లో కారి అప్పారావు వద్ద 12 మంది, పశుపతి నగరంలోని మహదేవ్ హోటల్ వద్ద విజయ పర్యవేక్షణలో 55 మంది ఉన్నారు. అలాగే గౌశాలలోని పింగలస్థాన్‌లో 90 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. నేపాల్‌లోని ఉన్న భారత రాయబారి నవీన్ శ్రీ వాస్తవకు ఇప్పటికే పరిస్థితిని వివరించారు. ఇప్పటికే వారిని ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల భద్రతే ప్రాధాన్యంగా మంత్రి నారా లోకేశ్ కేంద్ర ఏజెన్సీలు, భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేస్తున్నారు,చిక్కుకున్న వారి కుటుంబాలు అప్ డేట్ సమాచారం పొందడానికి, విళిగి సమన్వయ మద్దతుతో పాటు, ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను మంత్రి ప్రకటించారు. చిక్కుకుపోయిన వ్యక్తుల బంధువులు ఢిల్లీలోని ఏపీ భవన్‌ను 9818395787 నంబర్‌లో కూడా సంప్రదించవచ్చు. నేపాల్ నుండి ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం మా బాధ్యతని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.వస్తువులు పోగొట్టుకుంటే, తాత్కాలిక పాస్‌పోర్ట్‌లను మేము సులభతరం చేస్తాము. ప్రతి వ్యక్తిని వారి సొంత జిల్లాలో సురక్షితంగా దింపాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశించారని వివరించారు.ఈ సాయంత్రం నాటికి ఖాట్మండు విమానాశ్రయం తిరిగి ప్రారంభమవుతుందని, ఆ తర్వాత విజయవాడ విశాఖపట్నంకు తరలింపు విమానాలను ఏర్పాటు చేస్తామని అధికారులు వివరించారు. నేపాల్ లో చిక్కుకున్న విశాఖకు చెందిన సూర్యప్రభతో వీడియో కాల్ మాట్లాడిన మంత్రి లోకేష్.. సమీక్ష సందర్భంగా నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి నారా లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన సూర్యప్రభతో మాట్లాడిన మంత్రి లోకేష్.. నేపాల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని, అక్కడ అందబాటులో ఉన్న సౌకర్యాలపై మంత్రి వాకబు చేశారు. తాము ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి నేపాల్ లో చిక్కుకుపోయామని, ప్రస్తుతం ఓ హోటల్ లో సురక్షితంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీరు ఎక్కడైతే ఉన్నారో అక్కడే ఉండాలని, బయటకు రావొద్దని, ప్రతి రెండు గంటలకు అధికారులు మీతో సంప్రదిస్తారని భరోసా ఇచ్చారు. కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని వారిలో ధైర్యం నింపారు. ఏపీ భవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు నేపాల్ పర్యటనకు వెళ్లి ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలకు తక్షణ సాయం అందించడానికి ఏపీ ప్రభుత్వం దిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. నేపాల్ లో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న తెలుగు వారు +91 98183 95787 నంబర్‌లో నోడల్ అధికారి సురేష్‌ను సంప్రదించవచ్చునని ఓ ప్రకటనలో పేర్కొంది.

సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రితో నిరంతరం సంప్రదిస్తున్నట్లు తెలియజేసింది. అక్కడ తెలుగువారు చిక్కుకుపోయినట్లు తెలిసిన వెంటనే రెసిడెంట్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ నేపాల్‌లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవతో మాట్లాడారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి సహాయార్థం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మానిటరింగ్ కోసం విజయవాడ కంట్రోల్ రూమ్ కు మంత్రి దుర్గేష్ రానున్నారు. ప్రారంభించింది నేపాల్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలుగువారికి అండగా నిలవాలని మంత్రి దుర్గేష్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.ప్యూటీ సీఎం ఆదేశాల నేపథ్యంలో అనంతపురం పర్యటనను రద్దు చేసుకొని విజయవాడకు తిరుగుప్రయాణమైన మంత్రి దుర్గేష్.. నేపాల్ లో ఇరుక్కుపోయిన తెలుగు విద్యార్థులను ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. నేపాల్‌నుంచి తెలుగువారిని ఏపీ రప్పించేందుకు మంత్రి లోకేష్ నిర్వహించిన దౌత్యం ఫలించింది.12 ప్రదేశాల్లో చిక్కుకున్న 217మందిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22మంది తెలుగుపౌరులను సురక్షితంగా బీహార్ బార్డర్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మిలటరీ సాయంతో హెటౌడా నుంచి 58 కి.మీ దూరంలో ఉన్న బీహార్ బోర్డర్ మోతిహరికి తెలుగుపౌరులు బయలుదేరారు. బీహార్ లోని మోతిహరి నుంచి తెలుగుపౌరులను రాష్ట్రానికి తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేపాల్ లో చిక్కుకున్న 217మందిలో 118మంది మహిళలు కాగా, 99మంది పురుషులు ఉన్నారు. విశాఖపట్నం వాసులు 42మంది, విజయనగరం 34మంది, కర్నూలుకు చెందిన వారు 22మంది కాగా, మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారు. తమను క్షేమంగా తరలిస్తున్న మంత్రి లోకేష్ కు తెలుగు ప్రజలు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న 217మంది పౌరుల్లో 173మంది ఖాట్మాండూ పరిసరాల్లోని హోటళ్లలో తలదాచుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ లోకేష్‌తో పాటు నేపాల్‌లో చిక్కుబడిన తెలుగువారికి ధైర్యం చెప్పి భరోసాను ఇచ్చారు.

# తాత్కాలిక ప్రభుత్వం

>> రోజున నిరసనకారులతో చర్చలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. ఆన్‌లైన్ వర్చువల్ మీటింగ్‌లో సుమారు నాలుగువేల మంది పాల్గొన్నారు. ఆ సమయంలో కర్కి పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆర్మీతో పాటు తాత్కాలిక ప్రభుత్వాధికారులతో సుశీలా చర్చల్లో పాల్గొనాలని జెన్ జెడ్ అభిప్రాయపడింది. ఇదిలా ఉంటే నేపాల్ లో రాజకీయ సంక్షోభంలో అక్కడ ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ అవినీతి, అడ్డగోలు నిర్ణయాలపై యువత కదం తొక్కింది. సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించారన్న ఆగ్రహంతో జన్‌జడ్ నిరసనకారులు విధ్వంసం సృష్టించారు. శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు హింసాత్మక రూపం దాల్చాయి. ప్రజాగ్రహానికి జడిసి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీతోపాటు వివిధ శాఖల మంత్రులు కూడా వైదొలిగారు. దేశవ్యాప్తంగా అల్లర్లను కట్టడిచేసేందుకు సైన్యం రంగంలోకి దిగింది. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఎవరైనా విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దేశంలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించి శాంతిని నెలకొల్పేందుకు చర్చలకు రావాలని నిరసనకారులకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో జన్ జడ్ యువత పలు డిమాండ్ల ను సైన్యం ముందుకు తీసుకొచ్చింది. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని డిమాండ్ చేసింది. అంతేకాదు, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరింది. తాము చేపట్టిన ఈ ఉద్యమం ఏ ఒక్క పార్టీ, వ్యక్తి కోసం కాదని స్పష్టం చేసింది. ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం అని తెలిపింది. దేశంలో నిరుద్యోగం, వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే దేశంలో శాంతి నెలకొంటుందని పేర్కొంది. అంతేకాదు, ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. నేపాల్ సైన్యం తమ ప్రతిపాదనలను సానుకూలంగా అమలు చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు తమ డిమాండ్లను ఓ ప్రకటన రూపంలో విడుదల చేసింది.

# శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

>> గుర్తింపును పొందిన మద్దిరాల నాగరాజుకు బహూకరించటం సముచితమన్నారు. వికసిత్ భారత్‌కు వెన్నెముక అయిన ఆర్థికరంగంలో నాగరాజు, పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లారని చెప్పారు. త్రిపుర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి /ఫైనాన్స్ మంత్రిగా ఉన్నపుడు ఆ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శిగా ఉన్న నాగరాజుతో బడ్జెట్ రూపకల్పనలో అనుభవాన్ని ఈ సందర్భంగా గవర్నర్ గుర్తుచేసుకున్నారు. అవార్డు గ్రహీత కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల మాట్లాడుతూ భారతదేశం ఆధునికతను సంతరించుకుంటున్న రోజుల్లో డాక్టర్ నాయుడమ్మ తన పరిశోధనలు, ఆవిష్కరణల ప్రయోజనాలను పరిశ్రమలకే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా చేశారని చెప్పారు. సైన్స్ ను గ్రామాలు, రైతులు, సామాన్యుల వద్దకు తీసుకెళ్లటం ఆయన విశిష్టతగా అన్నారు. ఇటీవలి కాలంలో మన గ్రామీణ భారతదేశం గొప్ప ప్రతిభను చాటిందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు రూ.23 లక్షల కోట్లకు పైగా, 7 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డులతో రూ.10 లక్షల కోట్ల రుణం అందినట్టు తెలిపారు. 84 లక్షలకు పైగా ఎస్‌హెచ్ గ్రూపులకు రూ.3 లక్షల కోట్ల రుణాలు అందటం గ్రామీణ పారిశ్రామికతకు నిదర్శనంగా చెప్పారు. దేశంలోని ఎంఎస్‌ఎంఈలు 11 కోట్లమందికి పైగా ఉపాధిని కల్పిస్తూ వికసిత్ భారత్‌కు ఇంజిన్లుగా ఉన్నాయన్నారు. అలాగే డిజిటల్ మౌలిక వసతులు వికసిత్ భారత్‌కు పునాదిగా నాగరాజు చెప్పారు. యూపీఐ ప్రతి నెలా బిలియన్లకొద్దీ లావాదేవీలను చేస్తోందని గుర్తుచేశారు. ఈ డిజిటల్ నిర్మాణం కేవలం జాతీయ విజయం మాత్రమే కాదనీ, ప్రపంచానికి ఒక నమూనాగా వివరించారు. వీటన్నిటికీ భారతీయ వాణిజ్యబ్యాంకులు విక్సూచిగా ఉన్నాయని చెప్పారు. జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ మాట్లాడుతూ డాక్టర్ నాయుడమ్మను నేషన్ బిల్డర్‌గా అభివర్ణించారు. దేశంలోని 37 జాతీయ పరిశోధనశాలలకు అధిపతిగా చేసిన నాయుడమ్మ తమందరికీ ఎంతో స్ఫూర్తిగా చెప్పారు. విదేశాలు టారిఫ్‌లు పెంచిన నేపథ్యంలో ఎగుమతులు ప్రధానమైన తోలు పరిశ్రమలో 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల వృద్ధి నిజంగా మాకు సవాలుగా చెబుతూ నాయుడమ్మ చూపిన బాటలో అధిగమనిస్తామని ధీమావ్యక్తంచేశారు. సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ , కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల బయోగ్రఫీ పై రూపొందించిన వీడియో లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

MN 3_11-09Pg3exHMNWJQEC.qxd 9/10/2025 11:32 PM Page 1



# మరింత బాధ్యతను పెంచింది

## - భక్తుల సూచనలతో టిటిడి సేవలు మెరుగుపరుస్తా - సాంకేతికత వినియోగంపై దృష్టి : టిటిడి నూతన ఇఒ ఎకె సింఘాల్

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంతోబాటు సాధారణ భక్తులకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు సాంకేతికత వినియోగంపై దృష్టి పెడతామని టిటిడి నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. దేవుని ఆశీర్వాదబలం,తన పూర్వజన్మసుకృతంతోనే రెండవసారి ఇఒగా బాధ్యతలు చేపట్టే అవకాశం కలిగిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అవకాశం మరింత బాధ్యతను పెంచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. టిటిడి ఇఒగా రెండవసారి నియమితులైన సింఘాల్ బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. భక్తుల నుండి అభిప్రాయసేకరణతో సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసిన సమయంలో మెరుగైన నాణ్యమైన సేవలకు సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం నుండి స్వామివారి లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల నాణ్యత మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. గతంలోనూ మూడు సంవత్సరాలు నాలుగునెలలు ఇఒగా శ్రీవారికి, భక్తులకు సేవలందించే అవకాశం కలిగిందన్నారు. టిటిడి అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్ళు కృషి చేసి స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని,అశేషసంఖ్యలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందిస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టిటిడి సేవలు మెరుగుపరుస్తామని చెప్పారు. త్వరలో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టారని, ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో ఏర్పాట్లు బావున్నాయన్నారు. నూతన ఇఒగా బుధవారం ఉదయం ఆయన ఆలయంలోపల రంగనాయకుల మండపంలో బదిలీఅయిన ఇఒ శ్యామలరావునుండి బాధ్యతలు స్వీకరించారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం సింఘాల్‌తో ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం ఆలయంలోపల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆలయంలో ఇఒగా,ఎక్స్‌అఫిషియోసభ్యుడిగా ఎకె సింగాల్ బాధ్యతలు

ఈకార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, ప్రశాంతి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ ఉన్నారు. టిటిడి ఇఒగా రెండవసారి నియమితులైన అనిల్‌కుమార్‌సింఘాల్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో బుధవారం ఉదయం తిరుపతి అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. నడకదారిలో మధ్యమధ్యలో ఆయనను గుర్తుపట్టిన పలువురు భక్తులు పలకరించి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల అనుభవాలను, సూచనలను తీసుకున్నారు. బాధ్యతలు చేపట్టడానికి ముందు నడకదారిలో ఆయన నడచిరావడం విశేషం. గతంలోనూ 1984లో మొదట తిరుమలకు కుటుంబంతో కలసి వచ్చానని, అప్పట్లో స్వామివారి దర్శనం కోసం ఏడుగంటలు ఎదురుచూసి దర్శనం చేసుకున్నానని గుర్తుచేసుకున్నారు. సామాన్యభక్తుడిగా దర్శనం చేసుకున్నపుడు సామాన్యుల బాధలు తెలిశాయని భక్తులతో ముచ్చటించారు.

# అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రోత్సవానికి 44 చిత్రాలు ఎంపిక

## - ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్

### - గుంటూరులో 20న లఘుచిత్రాల ప్రదర్శన

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రోత్సవానికి 44 చిత్రాలు ఎంపిక అయినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , సంచాలకులు లోహిత్ కుమార్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి,విశ్వవ్యాప్తికి అంకితంగా 2026 జనవరి 3 నుండి 5వ తేదీ వరకు అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహిస్తుంది.ఈ క్రమంలో మహాసభల సన్నాహాల్లో భాగంగా తెలుగు భాష వైభవం పై 20 సెప్టెంబర్ 2025 న భారతీయ విద్యా భవన్, గుంటూరు ఆడిటోరియం లో లఘుచిత్ర ప్రదర్శన జరుగుతుంది.ఎంపిక చేసిన లఘుచిత్రాలను ఈ నెల 20 ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శిస్తారు.

తెలుగుతల్లి,సుమధురం,. తెలుగుబాట, విశ్వభాషలందు తెలుగు వెలుగు,తెలుగ వైభవం, తెలుగు మీడియం, తెలుగు లోగిలి, తెలుగు లెస్స, తెలుగు గడ్డ, తప్పిపోయిన తాళం చెవి , పెద్ద బాలశిక్ష , సంపద , మాతృభాషని మరవద్దు, మన తెలుగు భాష,. మళ్ళీ తల్లి ఒళ్ళోకి , మహా ప్రస్థానం, ఆ చంద్ర తారర్కం, వాడుక భాషకు గొడుగు గిడుగు, తెలుగు వెలుగు, ఉనికి, వికటకవి, చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా. మా తెలుగు తల్లికి మల్లెపూదండ, కాసేపు తెలుగులో మాట్లాడుకుందాం, తెలుగు మాట, తెలుగు లెస్స, వెలుగు జిలుగుల తెలుగు, తెలుగు భాష వైభవం, తాతగారి తెలుగు, శ్వాస, ఊట బావి, మ్యూజియంలో తెలుగు తల్లి, మన మాతృభాష,. మళ్ళీపుట్టాలి,. శుభోదయం, మధులిక ,కృతం, .అమ్మ భాష, మహాశయులు మళ్ళీ పుట్టండి, పాడ్ కాస్ట్, అడుగు జాడలు, కనుమరుగు, తెలుగు వారం, తెలుగు మరిమళం, చిత్రాలు ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి.

## రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ఐదుగురు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ప్రభుత్వం ఐదుగురు డైరెక్టర్లను నియమించింది. ఈ సంస్థ చైర్మన్‌గా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన దేగల ప్రభాకర్‌ను ఇంతకు ముందే నియమించారు. తాజాగా కోనసీమ జిల్లా గన్నవరం నియోజకవర్గానికి చెందిన బాలభారతి మట్టపర్తి, విజయవాడ సెంట్రల్‌కు చెందిన జలకం రాజారావు, ఆత్మకూరు నుంచి కటారి రమణయ్య, కర్నూలుకు చెందిన మనోజ్‌కుమార్ భీమిశెట్టి, మైదుకూరు నియోజకవర్గానికి చెందిన పండిటి మల్హోత్రాలను డైరెక్టర్లను నియమిస్తూ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

### -పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ అని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఆమె అన్నారు. హామీలు అమలు చేశామని అప్పుడే సక్సెస్ సభలు జరపడం హాస్యాస్పదమన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగ బిడ్డలు ఉంటే ఒక్కరికైనా 3 వేల నిరుద్యోగ భృతి ఇచ్చారా? అని ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ.. స్థాపించని పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకున్నంత మాత్రానా ఉద్యోగాలు ఇచ్చినట్లా ? అని అన్నారు. ఒక్కరికి భృతి ఇవ్వకుండా, ఒక్క ఉద్యోగం రాకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యిందని ధ్వజమెత్తారు.

18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందలు ఆర్థిక సహాయం అనేది సూపర్ సిక్స్ హామీ అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో ఒక్క మహిళకైనా 15 వందలు ఇచ్చారా అని ఆగ్రహించారు.

# చెరువులు.. పల్లె ప్రగతికి ఆధారాలు

## - ట్రిపుల్ ఆర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలని.. నీటి నిల్వ సామర్థం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకానికి సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసరముందన్నారు. నీటి వనరుల సుస్థిర నిర్వహణకు సామాజిక భాగస్వామ్యంతో పాటు స్వయం సమృద్ధి వ్యవస్థల మద్దతు అవసరమన్నారు. ట్రిపుల్ ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువుల అభివృద్ధికి సంబంధించి రూ. 14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీ ఆర్‌లు ఉండే లా చూ డాల న్నా రు. చెరు వు కట్టల పటిష్టీకరణ, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుతో పర్యాటకంగా కూడా అభి వృద్ధికి వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి,

డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హస్త కళల ఉత్సవంలో కొండపల్లి మాదిరి బుట్టబొమ్మను పరిశీలిస్తున్న ఆర్.పి. సిసోడియా

## ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయాల కథను చెబుతోంది: ఆర్.పి. సిసోడియా

**విజయవాడ, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త ప్రతినిధి:** లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీలు భారతీయ జీవన వారసత్వానికి ప్రతిబింబం. మన కళాకారుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, వారికి గుర్తింపు, మార్కెట్లు, ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను అందిస్తాయి," అని హస్తకళలు, జౌళి శాఖ (పరిశ్రమలు, వాణిజ్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అన్నారు. విజయవాడ మొగల్ రాజపురం అమ్మ కల్యాణ మండపంలో జరుగుతున్న హస్త కళల ఉత్సవాన్ని బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఈ తరహా వేదికలు భారతీయ హస్తకళల అందం, వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా కళాకారులను వినియోగదారులు, రూపకర్తలు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయని వివరించారు. "ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయం, సహనానికి ప్రతీక. ఈ కళలను రాబోయే తరాలకు కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత" అని సిసోడియా పేర్కొన్నారు. లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీ ప్రదర్శన ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నదన్నారు. కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, చెక్క చిత్తరువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు ప్రధాన కళల్లో పోటీ నిర్వహించామని, బంగారు, వెండి, కాంస్య పతకాలు, రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు.

# మండుటెండలో అనంతపురం సూపర్ సిక్స్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్

## - ఫలించిన అనంత నేతల కృషి - ఆకట్టుకున్న చంద్రబాబు ప్రసంగం - అభిమానులను నిరాశపరిచిన పవన్ కళ్యాణ్, మూడు పార్టీల బలోపేతానికి సభ ప్లస్ పాయింట్

**అనంతపురం, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త బ్యూరో)** భగభగమనే మండుటెండలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పార్టీలు(టిడిపి, జనసేన, బిజెపి) తొలిసారిగా బుధవారం అశేష జనవాహినితో ఉమ్మడిగా అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో సభ అదరహో అనిపించింది. ఒకవైపు మండుటెండలో ఇబ్బంది పడుతూ మరోవైపు తమ నేతల ప్రసంగాన్ని వినేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు ఎంతో ఇక్కట్ల గురయ్యారు. గత వారము, పది రోజుల నుంచి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సభ విజయవంతం కోసం , జన సమీకరణ కోసం పడిన ప్రయత్నం ఫలించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని ప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నారాయణ తదితర రాష్ట్ర నాయకులు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలు, నాయకులతో ఆయా ఎమ్మెల్యేలతో కలిసి సభ విజయవంతానికి సమాయత్తం చేశారు . అనంతపురం నగరంలో నేతల ఇళ్లకు మంత్రులు తేనీటి విందు స్వీకరిస్తూ అక్కడే సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో విజయవంతం కోసం సమాలోచన చేస్తూ వచ్చారు.. ఆ విధంగా రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నాయకుల, మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానుల ప్రయత్నం ఫలించింది. సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలకు కార్యకర్తలు, నాయకుల నుంచి సభలో మంచి స్పందన లభించింది. సీఎం చంద్రబాబు నాయుడు దాదాపు సభలో గంటసేపు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రసంగం పదినిమిషాలు కూడా సాగలేదు. పవన్ కళ్యాణ్ క్లుప్తంగా మాట్లాడడం వల్ల జనసేన అభిమానులను నిరాశపరిచినట్లు అయ్యింది. ఎండ వేడిమి ఎక్కువగా ఉండడం వల్లే తమ నేత పవన్ కళ్యాణ్ తక్కువసేపు మాట్లాడారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ కంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఎక్కువసేపు మాట్లాడారు అని చెప్పొచ్చు.. ఏది ఏమైనా సభ సక్సెస్ అయింది. సభ విజయవంతంతో కూటమ పార్టీల నేతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని సీఎం చంద్రబాబు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా



విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. అని చెప్పొచ్చు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది.

## ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ అపూర్వ విజయం :రాష్ట్ర బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్

**విజయవాడ, సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ డి ఎ అభ్యర్థి ఉపరాష్ట్రపతి గా సిపి రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించి అపూర్వమైన విజయం నమోదు చేశారని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. ఈ విజయం బిజెపి మరింత బలపడింది అని మాధవ్ అభిప్రాయపడ్డారు.రాహుల్ అబద్దాల కు చెంపపెట్టు గా మాధవ్ అభివర్ణించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఎం పి లు బాసటగా నిలిచి ఉపరాష్ట్రపతి గా సిపి రాధాకృష్ణన్ కు అద్భుత విజయాన్ని అందించారు. ఇప్పటికైనా అబద్ధాలు మానుకోవాలని రాహుల్ కు మాధవ్ హితవు పలికారు తెలుగు భాషకు జీవం పోసిన మహోన్నత వ్యక్తి విశ్వనాథ సత్యనారాయణ ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసి, శ్రీమద్రామాయణ కల్పవృక్షం ద్వారా జ్ఞానపీఠ అవార్డు అందుకున్న తొలి తెలుగు రచయితగా చరిత్ర సృష్టించిన,

పద్మభూషణ పురస్కార గ్రహీత, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతిని పురస్కరించుకొని, తెలుగు భాషకు వారు చేసిన ఎనలేని సేవలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాను.

# తిరుమల సమాచారం

## మంచి నిర్ణయాలతో మెరుగైన సేవలందించాలి

### - టిటిడి చైర్మన్ నాయుడును కలిసిన నూతన ఇఒ సింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు మంచి నిర్ణయాలతో పనిచేయాలని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ,నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు సూచించారు. సంస్థ ప్రతిష్ట ఇనుమడింపజేసేలాగా పనితీరు ఉండాలని, మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భక్తుల సేవలకు పునరంకితంకావాలని ఈ సందర్భంగా నూతన ఇఒ సింఘాల్‌కు సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎకె సింఘాల్ చైర్మన్ బిఆర్‌నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో ఇఒను చైర్మన్ సత్కరించారు. ఈ సందర్భంగా బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్ ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు !

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయి. స్వామివారి వాహనసేవలను విజయవంతం చేయడం, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆలయ మాఢవీధుల్లో, ఆలయుం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దడం, బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, బ్రహ్మరథం మరమ్మతులు, గొల్లమండపం వద్ద మలయప్పస్వామి చిత్రమాలికకు రంగులు వేయడం వంటి పనులు చేస్తున్నారు. ఆలయం ముందు భక్తులకు రోజువారీగా సేవలపై సమీక్షించుకునేందుకు వీలుగా టిటిడి, విజిలెన్స్, పోలీసుశాఖల శిబిరాలు ఏర్పాటుచేస్తున్నారు. అన్ని విభాగాలను టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఉత్తేజపరిచి పర్యవేక్షిస్తున్నారు. 24వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిఘట్టంగా ధ్వజారోహణం జరిగే రోజు సిఎం చంద్రబాబునాయుడు తిరుమలకు వస్తుండటం, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో అదనపు ఆకర్షణలుగా కటౌట్లు, సెట్టింగ్‌లు సిద్ధమవుతున్నాయి.

## 16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబర్10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 24నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో 16వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు.మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వహిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ,ఆణివార ఆస్థానం ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాథన సేవరద్దుచేశారు. కాగా 15వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. 16న విఐపి బ్రేక్ రద్దుచేశారు.

## 14నెలల్లో సంస్కరణలతో నాణ్యమైన సేవలు

### - బదలీ అయిన ఇఒ శ్యామలరావు ఉద్వేగం



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో పనిచేసే అవకాశం భాగ్యం కలిగిందని, 14నెలల కాలంలో సంస్కరణలతో అనేక విషయాలపై మెరుగైన సేవలందించేదిశగా చర్యలు తీసుకున్నామని బదిలీ అయిన టిటిడి ఇఒ జె.శ్యామలరావు అన్నారు. తనకు విధి నిర్వహణలో అన్ని విధాలా సహకరించిన అధికారులు, ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో లడ్డూప్రసాదాల నాణ్యతలో, అన్నప్రసాదాల రుచినాణ్యతలో సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్వేగభరితంతో తెలిపారు. వచ్చే 25ఏళ్ళపాటు స్వామివారి అన్నప్రసాదం, లడ్డూల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. చేపట్టిన సంస్కరణలతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తుండటం ఒక అనుభూతిగా మిగిలిపోతుందన్నారు. బదిలీ అయిన శ్యామలరావు బుధవారం ఉదయం కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## గడువులోపు బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పూర్తి కావాలి

### - టిటిడి నూతన ఇఒ ఎకెసింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కేవలం రెండు వారాలు మాత్రమే సమయం ఉందని, గడువులోపు అన్ని ఏర్పాట్లు పూర్తికావాలని టిటిడి నూతన ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశించారు.. మెరుగైన ఏర్పాట్లు, పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు.భక్తులకు అందించే సేవలతో బాటు విధానపరమైన నిర్ణయాలలో టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమష్టిగా నిర్ణయం తీసుకుని భక్తులకు వేగంగా, నాణ్యమైన సేవలందిద్దామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత విస్తృతపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడుకుంటూ భక్తులకు ఇంకా ఎలాంటి మెరుగైన సేవలందించాలో అందరూ కలసి పనిచేద్దామన్నారు. టిటిడి నూతన ఇఒగా అనిల్‌కుమార్‌సింఘాల్ బుధవారం ఉదయం బాధ్యలు చేపట్టిన తరువాత మధ్యాహ్నం తొలిసారిగా అన్నమయ్యభవనంలో టిటిడిలోని విభాగాధిపతులు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అదనపు సివిఎస్ఒ శివకుమార్‌రెడ్డి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిప్యూటీ ఇఒలు లోకనాథం,భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఓఎస్‌డి సత్రానాయక్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆయన పరిచయ కార్యక్రమం, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఇఒ సింఘాల్ మాట్లాడుతూ కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత సేవా దృక్పథంతో,బాధ్యతగా సేవలందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పనులు వేగవంతం చేసి పూర్తిచేయాలన్నారు. టిటిడి చైర్మన్ సూచించే సూచనలు సలహాలు, బోర్డు సభ్యులు, డయల్ యువర్ ఇఒ, ఐవిఆర్ఎస్, వాట్సాప్‌ద్వారా అభిప్రాయసేకరణ,సర్వేలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అభిప్రాయసేకరణలో మార్పులు తీసుకువచ్చి మెరుగైన సేవలందిద్దామన్నారు. వీలైనంతవరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలుచేసే అంశంపై దృష్టిపెట్టాలన్నారు. టిటిడిలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని అధికారులకు ఇఒ స్పష్టం చేశారు. టిటిడిలో గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, మార్పులపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వివరించారు.

వార్త

తమ కాళ్ళ మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కదనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలై పోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పద్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవై ఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూట ఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్ఫైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్న హస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు, మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధి స్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

ఎప్పుడూ ఒకరికి ఇవ్వడం నేర్చుకో అంతేకాని తీసుకోవడం కాదు. అలాగే ఒకరికి సేవ చేయడం నేర్చుకో. అంతేకాని ఒకరిపైన పెత్తనం చేయడం కాదు.



రామకృష్ణ పరమహంస

పనిచేసేతత్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూల కారణాలు.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు



### భారత్‌ను దూరం చేసుకుంటోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై చేసిన విరుద్ధ వ్యాఖ్యలు మరోసారి ఆయన అవిశ్వసనీయతను స్పష్టంచేశాయి. ఒక రోజు భారతదేశాన్ని అమెరికా కోల్పోయింది అని చెప్పి, మరుసటి రోజు తిరిగి మనం భారత్‌ను కోల్పోలేదు అని చెప్పడం ఆయన రాజకీయ అయోమయానికి నిదర్శనం. మాటల్లో ఒకటి, పనుల్లో ఇంకొకటి ఉండడం అంతర్జాతీయ సంబంధాల్ని గందరగోళానికి గురిచేస్తుంది. భారత్‌పై విధించిన అధిక సుంకాలు, రష్యా చమురు దిగుమతులపై ఒత్తిడి, పాకిస్థాన్‌తో మధ్యవర్తిత్వం చేశానన్న అనవసర వ్యాఖ్యలు ఇవి అన్నీ అంతర్జాతీయ దౌత్యవైఫల్యాలే తప్పవేరేమీ కావు. నోబెల్ శాంతి బహుమతికి మద్దతుఇవ్వలేదన్న అసంతృప్తితో ప్రతీకారం తీర్చుకోవడం ఒకఅగ్రరాజ్యనాయకుడికితగని వ్యవహారం.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### తిన్నింటి వాసాలు లెక్కించేవారు..

వ్యాపారస్థులు భాగస్వాములని తమవద్ద పని చేసేవారిని రాజకీయ పదవుల్లో ఉన్నవారు తమ సహచర మంత్రులని, మిత్రులని చివరికి రక్తసంబంధీకులని ఒక కంటకని పెడుతూ పరిస్థితులని ఎప్పటికప్పుడు గమనిస్తూ చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ రంగాల్లో నమ్మించి మోసం చేసే వంచకులు, వెన్నుపోటు దారులు ఎక్కువగా ఉంటారు. పైకి మంచి వారిలాగా నమ్మకస్తుల్లాగా నటిస్తారు. సమయం, అవకాశం చక్కగానే తమ కపట బుద్ధిని బయటపెట్టుకుంటారు. ఇలాంటివారి మూలంగా వ్యాపారస్తులుమోసపోతారు. వ్యాపారంలోనష్టపోతారు. రాజకీయ నాయకులు వెన్నుపోట్లకు గురై పదవులను కోల్పోతారు.

- మిథునం, హైదరాబాద్

### కూలీ డబ్బులు చెల్లించాలి

గత మూడు నెలలుగా ఉపాధి హామీకూలీలా డబ్బులు రాక పల్లెల్లో పనిస్తంభించిపోయే పరిస్థితిఉంది. పారదర్శకత పేరుతో రోజుకు రెండు సార్లు ఫోటో కొట్టాలి అని నిబంధన పెట్టిన ప్రభుత్వం పైసలు 15 రోజుల్లో అందించాలి అని చట్టంలో పేర్కొన్న విషయాన్ని మాత్రం మరిచిపోయింది. డబ్బులు 2లేదా 3నెలలకు వేస్తూ కూలీలా పనికి రావాలన్న ఆసక్తికోల్పోయేలా చేస్తుంది. ఉమ్మడి ఆస్తుల కన్నా వ్యక్తిగత ఆస్తుల సృష్టి జరగడం ముఖ్యం.

- భారత అవినాష్, జనగామ

### ఇ.సి నిజాయితీగా పని చేస్తోందా!

మహారాష్ట్ర శాసన సభఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. అదే ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి ఇందుకు పూర్తి విరుద్ధమైన ఫలితాలను చవి చూసింది. ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఎన్నికలు జరిగే సమయానికి మహాయుతి కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత పెల్లుబికింది. ఫిరాయింపు దారులతో ఏర్పడిన మహాయుతి ప్రభుత్వం మంచి పాలన పారదర్శక పాలన అందించటంలో పూర్తిగా విఫలమై విమర్శల పాలయింది. ఓటమి ఖాయమనుకున్నారు. అలాగే పరిస్థితులన్నీ అనుకూలంగా దండి అధికారంలోకి వస్తుందనుకున్న ప్రతిపక్ష కూటమి ఘోర పరాజయం పాలైంది. అలానే 2023 మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కూడా ఇలానే జరిగింది.

-శాస్త్రి, హైదరాబాద్

### ఇదంతా దేనికోసం..

నాటి రాచరిక రాజకీయంలో రాజు తల తీసినవాడే రాజు. నేటి రాజకీయంలో పరోక్షంగా అల్లర్లు సృష్టించినవాడే నాయకుడు. విధానం మారినా! విధులు ఒకటే. పల్లెల్లో, పట్టణాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడ చూసినా రాజకీయమే. తమ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ చట్టాన్ని చుట్టంలాచేసుకొని మంచివారి ముసుగులో తమకనుకూల నిర్ణయాలతో రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేవారున్నారు. బయటకుమామూలుగా కనబడినా మంచి పనులు చేసిన మంచిమనుషులూ ఉన్నారు. అంతర్జాతీయంలో అల్లర్లు అరాచకాలతో నేపాల్ పార్లమెంటు దహనం. గతంలో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల సమ్మెగా మొదలై ఆదేశ ప్రధానినే తరిమారు. ఇక్కడ కూడా అదేవిధానం వాడారు. రష్యా ఉక్రెయిన్‌లు యుద్ధాలతో దద్దరిల్లుతున్నాయి.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### సానుకూల నిర్ణయం అవసరం

ఏపి రాష్ట్రంలో అధికారిక ప్రభుత్వం ఇస్తున్న వివిధ పెన్షన్లలో పిహెచ్ కు చెందిన వారికి ప్రభుత్వం నోటీసులు పంపారు. దానికి సంజాయిషీతో పాటు సదరం విభాగం వారు ఇచ్చిన శాతం సరైనదని వైద్యాధికార్ల ద్వారా ధ్రువపత్రం పంపవచ్చు. పింఛను ఆగిపోవడంవల్ల ప్రతిజిల్లాలో నోటీసులకు బాధ పడి, వారి అనర్హతకుకారణం తెలుసుకునేందుకు జిల్లా కార్యాలకు తరలివచ్చారు. పింఛను మంజూరుకు 40 శాతం కనిష్టం ఐతే వారుఅర్హులే. వీటినిపరిశీలనకువిభాగంద్వారారూఢి పరచవచ్చు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# అవినీతి రహిత సమాజం స్వప్నమా! సాధ్యమా?

*నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్యత్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలాతీర్చిదిద్ద బడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీగల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు. అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా, ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈమార్పు ఒకరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆమార్పు ప్రారంభమవుతుంది. అందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే అవినీతిరహిత భారతం దూరపు కలలా కాకుండా సాకారమైన వాస్తవంలా నిలుస్తుంది. ప్రతిఒక్కరూ తమ పరిధిలో చిన్నచిన్న అడుగులు వేస్తూ అవినీతిరహిత ఆలోచనతో ముందుకుసాగితే, ఆ చిన్నచిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాందిఅవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని, సుపరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందుతారు.*

ననుబోలు రాజశేఖర్

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందింది. కానీ ప్రజాస్వామ్యం అంటే కేవలం ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు వేసుకోవడమే కాదు. పారదర్శకత్వం, న్యాయబద్ధత, అవినీతి రాహిత్యం, ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధి వంటి లక్ష్యాలతో ప్రభుత్వాలు పరిపాలన జరపడం అనే లోతైన అర్థం ప్రజాస్వామ్యంలో దాగి ఉంది. ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలు నియమ నిబంధనలకు కట్టుబడి నిజాయితీతో విధులు నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యం మూల సిద్ధాంతాన్ని ప్రభుత్వాలు పాటించినట్లు అవుతుంది. అయితే, దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ప్రభుత్వాలు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న వ్యవస్థలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్న వార్తలను వింటున్నాం, దృశ్యాలను కూడా చూస్తున్నాం. ఇది ఒక కఠినమైన వాస్తవం. అందుకే ఈ రాజకీయ సామాజిక పరిస్థితులను పరిశీలిస్తుంటే, దశాబ్దాలుగా ఒక ప్రశ్న మాత్రం మనసును తాకకుండా ఉండదు. అదేమిటంటే, అవినీతిరహిత పరిపాలన నిజంగా ఎప్పటికైనా సాధ్యమవుతుందా? లేక అది ప్రజాస్వామ్యపు శాశ్వత కలగానే మిగిలిపోతుందా? ఎన్నికలు జరిగే తీరే అవినీతికి మూలమా? ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యమైన భాగం. కానీ నేటి వాస్తవంలో, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసే రాజకీయ నాయకులకు ఆ వందల కోట్ల డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? ఆ డబ్బు వారు అవినీతిరహిత మార్గంలో సంపాదించిందేనా?, గెలిచిన తర్వాత ఆ డబ్బును తిరిగి సంపాదించుకునేందుకు అవినీతి మార్గాలను ఆశ్రయించకుండా ఉంటారా?అనేప్రశ్నలు మన ముందుకు వస్తూనే ఉంటాయి. ఈ ప్రశ్నలన్నింటికీ నిష్పక్షపాతంగా సమాధానాలు వెతికితే, అవినీతికి మూలం ఎక్కడుందో మనకు స్పష్టమవుతుంది. వందల కోట్లను ఖర్చు పెడితే గాని గెలవని పరిస్థితులు ఏర్పడుతున్న ఈ రాజకీయ వ్యవస్థలో, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ఒక విధంగా బాధితులే అని చెప్పవచ్చు. అవినీతి సంపదకి పునాది ఎన్నికల ఖర్చేనా? ఒక వ్యక్తి తన వృత్తిలో నిజాయితీగా కష్టపడి సంపాదించగలిగేది పరిమిత సంఖ్యలో లక్షలు, లేదా కోట్లు మాత్రమే. కానీ రాజకీయాల్లో మాత్రం ఐదు సంవత్సరాల పరిమిత కాలంలోనే వందల, వేల కోట్లను సంపాదించడం సాధారణ విషయం అయిపోయింది. జీవితాంతం కష్టపడినా ఒక మనిషి సంపాదించలేనన్ని కోట్లు, రాజకీయాల్లో ఐదేళ్లలో ఎలా సాధ్యం? దానికి ప్రధాన కారణం ఎన్నికల వ్యవస్థ. మళ్లీ గెలవాలంటే వందల కోట్లు ఖర్చు పెట్టాల్సిందే. ఆ ఖర్చును తిరిగి సంపాదించాలనే రాజకీయనాయకుల లక్ష్యం వలన, ప్రభుత్వ వ్యవస్థలతో పాటు అనేక ప్రైవేటు వ్యవస్థలు కూడా ఈ అవినీతిచక్రంలో భాగస్వాములు అవుతున్నాయి. అంతేకాదు, వందల కోట్ల సంపాదనకు అనేక అవినీతి పరుల, సంఘవిద్రోహశక్తుల సహకారం అవసరం అవుతుంది. అందుకే వారిని పెంచిపోషించే పరిస్థితి రాజకీయ నేతలకు తప్పనిసరి అవుతోంది. ఈ విధంగా ఎన్నికల్లో



ఖర్చు చేసిన వందల కోట్లు తిరిగి సంపాదించాలనే రాజకీయ నాయకుల కోరికే, అన్ని వ్యవస్థలు అవినీతి మయం కావడానికి అసలు మూలకారణం. కొనడానికి అమ్మడానికి ఓటు ఆట వస్తువా? ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పరిపాలించే ప్రభుత్వమని అంటారు. కానీ నేటి పరిస్థితుల్లో ఎన్నికల గెలుపుకు వందల కోట్ల రూపాయల స్థూల పెట్టుబడి అవసరమవుతున్నది. ఫలితంగా ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఓట్లు కొనుగోలు చేసే రాజకీయ నాయకులకూ, ఆ డబ్బులు ఆశించి అమ్మేప్రజలకూ మధ్య ఒక ఆటవస్తువుగా మారిపోయింది. ఎన్నికల ముందు రోజు డబ్బు, మద్యం, బహుమతులు పంచడం, వాటిని స్వీకరించడం ఒక వింత సంప్రదాయ పండుగగా మారింది. ఈ అపసంప్రదాయం ఒకవైపు నైతిక విలువలను, సమాజ అభివృద్ధిని దెబ్బతీస్తే, మరోవైపు విద్యావంతులైన నిజాయితీ గల నాయకులు ఎన్నికల రంగంలోకి రావడానికి అడ్డంకిగా మారుతోంది. పారదర్శక పరిపాలన అందించవలసిన నాయకులే అవినీతి సంపదకు ఆశపడితే, సామాన్యుల నుంచి ఉన్నతాధికారుల వరకు వారిని అనుసరించడం సహజం. ప్రజలకు మార్గదర్శకులై చైతన్య పరచాల్సిన నాయకులే అవినీతి చేస్తే, సమాజం-దేశం అవినీతి రహితంగా ఎలా ఉంటుంది? అవినీతి సర్వసాధారణ భావనగా మారుతుందా? మెల్లిగా అవినీతి పెద్ద నేరం కాదులే, మనమే కాదు అందరూ చేస్తున్నారు అనే అభిప్రాయం సమాజంలో బలపడుతున్న తరుణంలో, అవినీతి రహిత సమాజం సాధ్యమా? అనే సందేహం కలుగుతుంది. ఇది పూర్తిగా అసాధ్యం కాదు, కానీ చాలా కష్టసాధ్యమైనలక్ష్యం. అవినీతి రహిత పాలన సాధించాలంటే ముందుగాప్రజల్లో డబ్బుకు ఓటు వేయకూడదనే అవగాహన పెరగాలి. అలాగే ప్రజలందరూ మేము ఓటుకు నోటుతీసుకోము అనేస్వచ్ఛంద ప్రతిజ్ఞ చేసుకోవాలి. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ఖర్చుల లెక్కల్లో పారదర్శకత చూపాలి. అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే న్యాయవ్యవస్థ ఉండాలి. ఈ విధానాలు ఇప్పటికే ఉన్నప్పటికీ వాటిని కఠినంగా అమలు చేసే నిబద్ధతను ఎన్నికల నిర్వహణ సంస్థలు, అవినీతిని అరికట్టే సంస్థలు, న్యాయస్థానాలు తీసుకోవాలి. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థ పాత్ర ఏమిటి? అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థే మూల స్తంభం అని చెప్పడం అతిశయోక్తి కాదు. చిన్ననాటి నుంచే విద్యార్థుల మనసుల్లో సత్యం-అసత్యం, నీతి-అవినీతి మధ్య తేడాను బోధించినప్పుడు, వారు విలువలతో నిండిన వ్యక్తులుగా ఎదుగుతారు. నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్యత్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలాతీర్చిదిద్దబడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీ గల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు. అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా, ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈమార్పు ఒకరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆ మార్పు ప్రారంభమవుతుంది. అందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే అవినీతి రహిత భారతం దూరపు కలలా కాకుండా సాకారమైనవాస్తవంలా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో చిన్న చిన్న అడుగులు వేస్తూ అవినీతిరహిత ఆలోచనతో ముందుకు సాగితే, ఆ చిన్నచిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాంది అవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని, సుపరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందుతారు. అదే మనం కలిసికట్టుగా నిర్మించాల్సిన నిజమైన భవిష్యత్తు. ●

# శ్లాబ్‌ల కుదింపు మధ్యతరగతికి ఉపశమనమేనా!



డాక్టర్ తిరునహరి శేషు

పరోక్ష పన్నుల వ్యవస్థలో పారదర్శకతను పెంచటానికి, పన్నుఎగవేతదారులను నియంత్రించడానికి వస్తువులు, సేవలు, అమ్మకాలు, వినియోగంపై విధించే ఒక సమగ్రమైన ఏకీకృత అమ్మకం పన్నుని 101 వ రాజ్యాంగ సవరణ ద్వారా జూలై 1, 2015 నుండి భారత ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. జి ఎస్ టి లాంటి పన్నుల వ్యవస్థ అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల విస్తృతి పెరగటంతో పాటు ప్రభుత్వ ఆదాయం వేల కోట్ల రూపాయల నుండి లక్షల కోట్ల రూపాయలకి పెరిగినది. ప్రస్తుతం ప్రతినెల జిఎస్‌టి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రెండు లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనే విషయాన్ని గమనించాలి. జిఎస్‌టి లాంటి ఏకీకృత పన్నుల వ్యవస్థ అమలలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల కంటే లక్షల కోట్ల రూపాయల ఆదాయం పెంచుకోవటం ద్వారా ప్రభుత్వాలకే ఎక్కువ మేలు జరిగిందనే విమర్శలు కూడా వినపడినాయి. 5, 12, 18, 28 స్లాబ్‌లతో ప్రారంభమైన జిఎస్‌టి పన్నుల వ్యవస్థని 5,18 స్లాబ్‌లకే పరిమితం చేసి 12, 28 స్లాబ్‌లను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిఎస్‌టిని రెండు స్లాబ్‌లకే కుదించాలనే నిర్ణయం వలన సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకి మేలు జరుగుతుందని, 175 రకాల వస్తు, సేవల ధరలు తగ్గుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నారు. చపాతి, పిజ్జా బ్రెడ్, చనా, పరోటా, పన్నీరు లాంటి నిత్యావసర వస్తువుల పైన నోట్‌బుక్స్, పెన్సిల్స్ జీవిత బీమా, వ్యక్తిగత ఆరోగ్య భీమా లాంటి వస్తువులు, సేవలపై జీరో జిఎస్‌టి వలన సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకి ఉపశమనం కలుగుతుంది. వెన్న, నెయ్యి, చెప్పులు, సైకిళ్లు, కాఫీ, హ్యాండీ క్రాఫ్ట్స్, కార్పెట్స్, డయాబెటిక్ ఫుడ్, డయాగ్నస్టిక్ కిట్స్ లాంటి 99 శాతం వస్తువులను 12 శాతం స్లాబ్ నుండి ఐదు శాతం స్లాబ్‌కి మార్చటం వలన అనేక రకాల వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయి. హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్, షాంపూ, చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్, సేవింగ్ క్రీమ్, లాంటి వస్తువుల ధరలు డీజిల్



కార్లు, త్రీ వీలర్స్, మోటార్ సైకిళ్లు లాంటి వాహనాల ధరలు టీవీలు, ఏసీలు, వాషింగ్ మిషన్ లాంటి గృహోపకరణాల ధరలు ట్రాక్టర్ విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, సాగు యంత్రాలు లాంటి రైతాంగం ఉపయోగించే పరికరాల ధరలు కూడా తగ్గనున్నాయి. జిఎస్‌టి స్లాబ్‌ల కుదింపు వలన ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడకుండా జాగ్రత్తలు తీసుకునే క్రమంలో ప్రత్యేక వస్తువులు, లాప్ సైడెడ్ ప్రొడక్షన్, విలాస వస్తువులైన ఖరీదైన వాహనాలు, సిగరెట్స్, సిగార్, కూల్ డ్రింక్స్, టొబాకో, పాన్ మసాలా, కేఫినేటెడ్ బివరేజస్ లాంటి వస్తువులపై 40శాతం జిఎస్‌టి పన్నుని ప్రతిపాదించారు. అన్ని రకాల వస్తు, సేవల పైన జిఎస్‌టి వేయటం వలన ఉత్పన్నమైన పన్నుల భారం నుండి ఉపశమనం కలిగించాలని గతంలో వినియోగదారులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోని ప్రభుత్వం వినియోగదారులపై మరింత పన్ను భారాన్ని మోపిందే కానీ ఎప్పుడూ తగ్గించలేదు. కానీ హఠాత్తుగా ప్రభుత్వం ఇప్పుడే ఎందుకు జిఎస్‌టి స్లాబ్‌లను తగ్గించింది అనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. భారతదేశ ఎగుమతులపై ట్రంప్50శాతం సుంకాలు విధించటం వలన విదేశీ ఎగుమతులు, వినియోగం తగ్గే ప్రమాదం ఏర్పడింది. కాబట్టి ఈసమస్య నుండి బయటపడటానికి స్వదేశీ వినియోగాన్ని, డిమాండ్‌ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్‌లను కుదించడమే కాదు కొన్ని వస్తువులను జిఎస్‌టి పరిధి నుండి కూడా మినహాయించిందని చెప్పాలి. జిఎస్‌టి లోని రెండు స్లాబ్‌లను రద్దు చేయటం వలన దరిదాపు కేంద్ర ప్రభుత్వానికి నెలకి 48 వేల కోట్ల రూపాయల పన్ను ఆదాయం తగ్గుతుంది. అంటే వినియోగదారుల వద్ద ప్రోగు పడిపోయిన ఆ ఆదాయంతో వినియోగం పెంచాలని ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తుంది. మారిన అభివృద్ధి వ్యూహంలో భాగంగా ఒకనాడు పొదుపులను ప్రోత్సహించిన ప్రభుత్వాలు నేడువినియోగాన్నిప్రోత్సహిస్తున్నాయి కాబట్టి ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాల వలన ఎదురయ్యే సమస్యలను అధిగమించటం దేశీయ వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్‌లను కుదించిందనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా జిఎస్‌టిస్లాబ్‌లను కుదించాలనే ప్రభుత్వ నిర్ణయం వలన వినియోగదారులపై పన్ను భారం తగ్గటమే కాదు ధరలు తగ్గి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వస్తు, సేవల డిమాండ్ కూడా పెరిగి తద్వారా పెట్టుబడులు పెరుగుతాయని ట్రంప్ ప్రతీకార సుంకాల వలన ఉత్పన్నమయ్యే సమస్యలను అధిగమించవచ్చని ప్రభుత్వం ఆశిస్తుంది. ●

# హైడ్రోజన్ రైలుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేనా?

డి జె మోహన రావు

భారత రైల్వే వ్యవస్థలో త్వరలో ఒక విప్లవాత్మక మార్పు రాబోతోంది. మొదట బొగ్గుతో నడిచే ఆవిరి ఇంజిన్ల స్థానంలో డీజిల్ లోకోమోటివ్‌లు వచ్చాయి. ఆపై పెరుగుతున్న ఇంధన ఖర్చుల వల్ల విద్యుదీకరణకు ప్రాధాన్యత పెరిగింది. ఇప్పుడు, గ్రీన్ ఎనర్జీ వైపు దృష్టి సారించి హైడ్రోజన్ రైళ్ల శకానికి నాంది పలకబోతోంది. ఈమార్పు కేవలం సాంకేతిక పురోగతిని మాత్రమే కాకుండా, దేశస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను కూడా ప్రతిబింబిస్తుంది. ఈ దిశగా మన దేశం తన మొదటి హైడ్రోజన్ రైలును ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. దేశ మొదటి హైడ్రోజన్ శక్తితో నడిచే కోచ్ (డ్రైవింగ్ పవర్ కార్) చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో విజయవంతంగా పరీక్షించబడింది. ఈ రైళ్లు దేశవ్యాప్తంగా విద్యుత్ సౌకర్యం లేని కొండమార్గాల్లో నడపడానికి ఉద్దేశించబడ్డాయి. పర్యావరణ అనుకూల రవాణా దిశగా ఇది ఒక చరిత్రాత్మక అడుగు. 2030నాటికి నికర సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించాలనే దేశ లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన భాగం. ఇది కేవలం ఒక సాంకేతిక పురోగతి మాత్రమే కాదు, భవిష్యత్తుకు శక్తినిచ్చే భారత విధానంలో ఓ మౌలిక మార్పు. 'రైల్వేస్ కోసం హైడ్రోజన్' అనే పేరుతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ దేశంలో విస్తారమైన రైల్వే వ్యవస్థను మార్చడానికి సిద్ధంగా ఉంది. హర్యానాలో జరిపిన ఒక పైలట్ ప్రాజెక్ట్‌తో ప్రారంభించి, పర్యావరణ అనుకూల ప్రయాణానికి ఇది కొత్త మార్గాన్ని వేసింది. ఈ క్రమంలో హైడ్రోజన్ శక్తితో నడిచే రైళ్లను ఉపయోగించే ఐదవ దేశంగా భారతదేశం జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాల సరసన చేరనుంది. హైడ్రోజన్ రైలు ఆధునిక ఇంజనీరింగ్ అద్భుతం. 'కొరాడియా ఐలింట్' అనేది హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రయాణీకుల రైలు. సాంప్రదాయ రైళ్లకు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. డీజిల్ ఇంజిన్లు ఇంధనం మండించి శక్తిని ఉత్పత్తి చేస్తే, హైడ్రోజన్ రైళ్ల ఫ్యూయల్ సెల్‌లో జరిగే విద్యుత్ రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో హైడ్రోజన్ వాయువు, గాలిలోని ఆమ్లానితో కలిసి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ రైలు మోటార్లను నడిపిస్తుంది. ఫలితంగా కేవలం నీరు, వేడి మాత్రమే బయటకు వెలువడుతాయి. ఇందులో వాయు కాలుష్యం లేకపోవడం వల్ల ఇది పర్యావరణానికి అత్యంత అనుకూలం. కార్బన్ డై ఆక్సైడ్‌కు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. ఇది మొదట జర్మనీలో సెప్టెంబర్ 2022లో



ప్రవేశపెట్టబడింది. నేడు జపాన్, ఫ్రాన్స్ వంటి అనేక దేశాలు ఈ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో తన ముద్ర వేసుకోబోతోంది. మన దేశం రూపొందిస్తున్న రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు. 1200 హార్స్‌పవర్ శక్తితో గంటకు 110 కి.మీ వేగంతో 2,600మందికిపైగా ప్రయాణికులను తీసుకెళ్ళగలదు. యూరప్‌లో నడుస్తున్న రైళ్ల శక్తి 600 నుండి 800 హార్స్‌పవర్ వరకు మాత్రమే ఉండగా మన రైలు వాటిని మించి నిలుస్తోంది. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, రీసెర్చ్ డిజైన్ అండ్‌స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ సహకారంతో స్వదేశంలోనే అభివృద్ధి చేస్తున్నారు. 'హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్' చొరవ కింద 35 హైడ్రోజన్ శక్తితో నడిచే రైళ్లను మోహరించాలనే భారతీయ రైల్వేల విస్తృత లక్ష్యంలో ఈ హైడ్రోజన్ కోచ్ భాగం. ఒక రైలుకు సుమారు 80 కోట్లు. అలాగే ఒక్కో రూట్‌కు గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అదనంగా 70 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రాజెక్ట్ ఆధునిక తయారీలో భారతదేశ స్వావలంబనను స్పష్టంగా చూపిస్తూ మన ఇంజనీరింగ్ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. భారతీయ రైల్వేలు ఇప్పటికే ఉన్న డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్‌ను హైడ్రోజన్ ఇంధన సెల్‌తో తిరిగి అమర్చడానికి ఒక పైలట్‌ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించాయి. గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో సహా ఈ ప్రాజెక్ట్ 111.83 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతోంది. ఉత్తర రైల్వేలోని జింద్ సోనిపట్ విభాగంలో నడపడానికి ప్రణాళిక కూడా చేయబడింది. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, ఇంధన కేంద్రాల ఏర్పాటు వంటి రంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణతో స్థానిక ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుంది. పరిశుభ్రమైన రవాణా వలన నగరాల్లో గాలికాలుష్యం తగ్గి, ప్రజా ఆరోగ్యం మెరుగవుతుంది. ఇది దీర్ఘకాలంలో వైద్యఖర్చులను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా హైడ్రోజన్ రైళ్లు నిశ్శబ్దంగా ఉంటాయి. ఇది ప్రయాణికులకు సున్నితమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. పర్యావరణ ప్రయోజనాలు స్పష్టంగా ఉన్నప్పటికీ హైడ్రోజన్ రైళ్ల భద్రతపై చర్చలు కొనసాగుతున్నాయి. హైడ్రోజన్ అత్యంత మండే స్వభావం కలది. కానీ, ఆధునిక ఇంజనీరింగ్ దాని ప్రమాదాలను తగ్గించడానికి అనేకభద్రతా లక్షణాలను అనుసంధానించింది. మండే ప్రక్రియకు బదులుగా ఎలక్ట్రోకెమికల్ రియాక్షన్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఫ్యూయల్ సెల్స్ వాడకం ఒక ముఖ్యమైన భద్రతా చర్య. అయినప్పటికీ వివిధ వాతావరణాలలో పూర్తి భద్రతను నిర్ధారించడానికి మరింత పరిశోధన జరుగుతోంది. హైడ్రోజన్ రైళ్ల అతిపెద్ద ప్రతికూలత వాటి అధిక ఉత్పత్తి ఖర్చు. అలాగే హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, ఇంధనం నింపడానికి భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడి అవసరం. ●

Main tab page 111_Main tab page 111.qxd 9/11/2025 12:34 AM Page 1



## పిడుగుపాటుకు వ్యక్తి మృతి



**కొండపి, ప్రభాతవార్త**

పిడుగుపాటుకు ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చెందిన సంఘటన కొండపి పంచాయితీ పరిదిలోని కట్టావారిపాలెం గ్రామం లో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కట్టవారిపాలెం గ్రామానికి చెందిన బెజవాడ రామారావు, ఎప్పటిలానే తన సహచరులైన రమేష్, మామిళ్లపల్లి లక్షయ్య అనువారితో కలిసి తమ గొర్రెలను మేపుకోవడానికి చెరువులో వెళ్లారు బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఉరుములతో కూడా వర్షం పడడం జరి గింది. ఈ వర్షానికి వారు ముగ్గురు చెట్టుక్రిందకు రావడం జరిగింది. అందులో లక్ష్మయ్య అనే అతను గొర్రెలను పక్కకి పోతున్నాయని వాటి వద్దకు వెళ్లాడు. ఇంతలో పిడుగు వారి ఉన్న చెట్టు పై నుంచి రామారావు మీద పడటంతో రామారావుకు శరీరం కాళీ అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న రమేష్ అక్కడే సృహతప్పి పడిపోయాడు, పక్కకు వెళ్లిన లక్ష్మయ్య పిడుగు దెబ్బకు కొంత దూరం ఎగిరి పడడం జరిగింది. వెంటనే చుట్టుపక్కల ఉన్న వారు గవ ఎనించి వెంటనే గ్రామంలో కుటుంబసభ్యులు సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్థానిక లు ట్రాక్టర్లు వేసుకొని పోయి మృతి చెందిన రామారావును తన ఇంటికి తీసుకొని వచ్చారు.ర మేష్ను కొండపి ప్రభుత్వ వైద్యశాలలలో చికిత్స పొందుతున్నాడు. లక్ష్మయ్యకు ఎటు వంటి ప్రమాదం కలగలేదు. వెంటనే సమాచారం అందుకున్న తహశీల్దారు ఎస్. శ్రీనివా సులు, యంపి డివో రామాంజనేయులు, పంచాయితీ సెక్రటరి రాంమోహన్రావు, విఆర్వో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు ఎస్సై ప్రేమకుమార్ కేసునమోదు చేసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధమ స్థానం వచ్చేలా సహకరించాలి



**ఒంగోలు, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రాలలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తల కు అనుకూలంగా ఉందో తెలియజేయడానికి ప్రతి సంవత్సరం దేశంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు మీద సర్వే నిర్వహిస్తున్నారు. ఆ సర్వేలలో మన రాష్ట్రం గత నాలుగు సంవత్సరాలుగా ప్రధమ స్థానంలో ఉంది. సులభతర వాణిజ్య విధానంలో భాగంగా 204 సంవత్సరానికి గాను త్వరలో జరగబోయే సర్వేలో దేశంలో మన రాష్ట్రం ప్రధమ స్థానంలో రావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలను 2024 సంవత్సరంలో జిల్లాలో 16 శాఖలకు చెందిన 2374 మందికి ఇప్పటికే ఆయా శాఖలు వారు అవగాహన కల్పించారు. 10-09-2025 పీజీఆర్ఎస్ హాల్‌లో బి.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో 2024లో ఎస్‌డీపీ పోర్టల్ ద్వారా అనుమతులు తీసుకున్న వారికి 16 శాఖలకు చెందిన నోడల్ అధికారులతో పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించి, ఈవోఆర్డీ 2024 ర్యాంకింగ్‌లో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనకు ప్రధమ స్థానం వచ్చేలా సహకరించాలని కోరారు.

## దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బదిరీల పాఠశాలలో స్వీట్లు, కాయలు పంపిణీ



**ఒంగోలు, ప్రభాతవార్త**

దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఆర్.వెంకట్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఒంగోలు భాగ్యనగర్ నాలుగో లైన్ చివర ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల నందు వంద మంది విద్యార్థులకు స్వీట్లు, పండ్లు, కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకు పేద విద్యార్థులకు నిరుపేదలకు మేము అండగా ఉంటామని ఇలాంటి వారికి ఎవరికైనా సాయం చేయదలచిన వారు మా దోస్తీ ఫౌండేషన్ సంప్రదించండి మా ద్వారా సేవలు అందిస్తామని తెలిపారు. నిస్సయిలైన పేదలకు వైద్య ఖర్చులకు జీవనోపాధికి ఆర్థికంగా అండగా ఉంటున్నామని దోస్తీ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తామని తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ కరోనా కష్టకాలంలో పేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు వితరణ చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించారు, అదే విధంగా పేదలకు ఆర్థికంగా దోస్తీ ఫౌండేషన్ అండగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో నత్తల శ్రీనివాసరావు,బదిరుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.పద్మజ, మస్తాన్‌రావు, ఎం.నిర్మలాదేవి, ఆర్.విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం



**చీమకుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చీమకుర్తి పట్టణ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేద్దామని సంతనూతలపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పిలుపునిచ్చారు. చీమకుర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి పట్టణ పార్టీ అధ్యక్షుడు కృష్ణపాటి శేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా పార్టీ అధ్యక్షులు, దరిశి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్ మేరుగు నాగార్జున మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. బూచేపల్లి నాయకత్వం చీమకుర్తి కి దొరకడం ఒక అదృష్టంగా మాజీ మంత్రి అన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త డాక్టర్ మేరుగా కు అండగా నిలిచి వచ్చే ఎన్నికలలో ఆయనను ఘన మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. చీమకుర్తి 24 పోలింగ్ స్టేషన్లలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్కు బూత్ కమిటీ అధ్యక్షులను, అదే విధంగా 20 వార్డులకు పార్టీ ప్రెసిడెంట్ లను రెండు లేదా మూడు రోజులలో ఎన్నిక పూర్తి చేయాలని బూచేపల్లి ఆదేశించారు. చీమకుర్తి పట్టణ బూత్ కమిటీ కన్వీనర్ గా 8వ వార్డు కౌన్సిలర్ సోమా శేషాద్రిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి చంద్ర, గోగినేని వెంకటేశ్వర్లు, చల్లా అంకులు, మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అనుబంధ విభాగాల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరయ్యారు.

## మండల స్థాయిలో యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాం



**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏయంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు అధ్యక్షతన బుధవారం మండల స్థాయి అధికారులు, రైతులకు యూరియా లభ్యత వాడకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం సాగులో ఉన్న విస్తీర్ణం మరియు పంటల గురించి వివరించారు. మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని అన్ని రైతు సేవ కేంద్రాలలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నాను యూరియా ఉపయోగించడం వలన రైతులకు పెట్టుబడి భారం తగ్గుతుందని తెలిపారు. ఈ రవి సీజన్ నుండి నల్ల బర్లీ పొగాకుని ప్రభుత్వం వారు నిషేధించారని రైతు సోదరులు ఎవరు కూడా సాగు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని మన నియోజకవర్గంలో కూడా కావలసినంత యూరియా నిల్వలు ఉన్నాయని తాను స్వయంగా పరిశీలించడం జరిగిందని దీని గురించి రైతులు ఎవరు అపోహలు నమ్మవద్దని రైతులకు సూచించారు. మండలం స్పెషల్ ఆఫీసర్ మొగిలి విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎర్రగొండపాలెం మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా చూస్తున్నామని, రైతులందరూ కూడా అవసరం మేరకు మాత్రమే యూరియా వినియోగించుకోవాలని తెలియజేశారు.

## నల్ల బర్లి పొగాకు సాగుపై రైతులకు అవగాహన




**కొత్తపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కొత్తపట్నం మండలం ఆలూరు గ్రామంలో నల్లబర్లీ పొగాకు సాగు నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. దీనికి మండల వ్యవసాయ అధికారి జి కిషోర్ బాబు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తపట్నం తహసీల్దార్ శాంతి కుమారి, ఆలూరు పీహెచ్ సీ సెంటర్ డాక్టర్ మహేష్ పాల్గొన్నారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు రైతులు సాగు చేయరాదని దీనివలన రైతుకు నష్టం వస్తుందని,కనీస మద్దతు ధర కూడా ఉండటం లేదని తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు మద్దతు ధర కలిగిన పంటలు మాత్రమే వేయాలని తద్వారా కొంతలో కొంత లాభం చేకూరుతుందని తెలిపారు. పి హెచ్ సి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ పొగాకు వలన ఆరోగ్యంకు ఎంతో హానికరమని తెలిపారు. అలాగే ఆలూరు గ్రామంలో ర్యాలీ కూడా నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్,వి ఏ ఏ లు శిరీష,కల్పన, కోటేశ్వరరావు , నాగలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఉపరాష్ట్రపతిని కలిసిన ఎంపీ మాగుంట




**ఒంగోలు, ప్రభాతవార్త**

భారత 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ని ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ భవనంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

# ఇరిగేషన్ ఎఇ రూ.4.41 వేలు స్వాహా ?

- *న్యాయం చేయాలంటూ ఓ మాజీ సర్పంచ్ వేడుకోలు*
- *రెండు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ ప్రదక్షణ విచారణ పేరుతో తీవ్ర జాప్యం*
- *పోలీసులను ఆశ్రయించిన ఫలితం శూన్యమైందన్న మాజీ సర్పంచ్*




**పెద్దారవీడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

సిసి రోడ్ల నిధులను సర్పంచ్‌కు తెలియకుండా ఓ ఎఇ ఏకంగా తన పేరునే నిధులు డ్రా చేసిన సంఘటన పెద్దారవీడు మండలం రామాయపాలెంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే పెద్దారవీడు మండలం రామాయపాలెంలో గత టీడీపి హయాంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. 2013-17 ఆర్థిక సంవత్సరంలో ఎన్ఆర్‌జిఎస్,గ్రామ పంచాయతీ సంయుక్త నిధులతో సిసి రోడ్ల గ్రామ సర్పంచ్ బొచ్చు శ్రీనివాసులు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. రోడ్ల నిర్మాణం జాప్యంతో నిధులు మంజూరు కాకపోవడంతో నిధుల కోసం సర్పంచ్ ఎదురుచూశారు.పదవీ కాలం ముగియడంతో నిధులు రాలేదని వచ్చినప్పుడు ఇవ్వడం జరుగుతందని అప్పటి సర్పంచ్ శ్రీనివాసులుకి పంచాయతీ సెక్రటరీ శిరీషా చెప్పడం జరిగింది. రోడ్ల నిర్మాణానికి సంబంధించి 4 లక్షల 41 వేల రూపాయలు 2019లోనే ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అప్పటికే సర్పంచ్ పదవి కాలంలో లేకపోవడంతో ఇరిగేషన్ స్పెషలాఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఎఇ పోలురాజు పేరుపై అప్పటి సెక్రటరీ 4 లక్షల 41 వేలకు సెల్ఫ్ చెక్కు ఇవ్వడం జరిగింది. ఈ చెక్కును బ్యాంకులో డ్రా చేసుకోవడం జరిగింది. అయితే చేసిన పనికి నిదుల కోసం మాజీ సర్పంచ్ బొచ్చు శ్రీనివాసులు స్పెషలాఫీసర్ సెక్రటరీ చూట్టూ తిరుగుతున్న నిధులు రాగానే తెలియజేస్తామంటూ ఆయనను మభ్యపెట్టారు. అధికారుల వ్యవహారశైలిపై అనుమానం వచ్చి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు పంచాయతీశాఖా కార్యాలయంలో ఆరా తీయగా 2019లోనే పనికి సంబంధించి పెండింగ్ నిధులు 4 లక్షల 41 వేల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు రుజువైంది. మోసపోయానన్న మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తనకు న్యాయం చేయాలంటూ 2023 ఆగస్టు 8న తనకు జరిగింన మోసంపై మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ ఫిర్యాదుపై తీవ్రంగా స్పంచిందించిన ఆర్డీవో సత్వరమే విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఎంపీడీఓ వాస్తవ పరిస్థితిని డిపిఒ ,ఇరిగేషన్ అధికారులకు నివేధించిన ఫలితం శూన్యమైంది. 2 ఏళ్లగా అధికారుల చుట్టూ ప్రదక్షణ చేస్తున్న న్యాయం జరగకపోవడంతో మాజీ సర్పంచ్ బొచ్చు శ్రీనివాసులు మార్కాపురం పోలీసులను ఆశ్రయించారు.తన డబ్బులను స్వాహా చేసిన అధికారులపై సత్వరమే చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలంటూ మార్కాపురం డిఎస్పీ నాగరాజును అభ్యర్థించారు. ఈ నిధులకు సంబంధించి అప్పటి సెక్రటరీ శిరీషను ,నిధులు బ్యాంకులో డ్రా చేసిన స్పెషలాఫీసర్ పోల్‌రాజును ,బాధిత మాజీ సర్పంచ్ బొచ్చుశ్రీనివాసులను పిలిపించి విచారించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ బాధితుడు తప్ప బాధ్యత వహించాల్సి ఉద్యోగులు ఇరువురు విచారణకు రాకపోవడం తప్ప పోలీసుల సైతం అనుమానంన వ్యక్తం చేస్తున్నారు. ఒక సారి సెక్రటరీ వెళ్లి తన వాదన వినిపిస్తే మరో పర్యాయం స్పెషలాఫీసర్ పోల్‌రాజ్ తన వాదనును వినిపించడం తప్ప డిఎస్పీ సమక్షంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు వచ్చినప్పటికీ సదరు ఉద్యోగులు రాకపోవడంతో విచారణ వాయిదా వేయడం జరిగింది. సెక్రటరీ శిరిషా చెప్పే వాదనకు ,స్పెషలాఫీర్ పోల్ రాజు చెప్పే వాదనకు పొంతన లేకపోవడంతో స్వాహా చేసిన నిధులు నిగ్గు తేల్చేందుకు పోలీసులు విచారణ చేపట్టారు. అయితే తన దగ్గర డబ్బులు తీసుకున్నారని ఎఫ్‌డిఓలు ఎలా వచ్చాయని స్పెషలాఫీర్‌గా వ్యవహరించిన పోల్‌రాజు స్పష్టం చేశారు.తాము నిధులు స్వాహా చేయలేదని మార్చి ఇవ్వడం జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పనికి సంబంధించిన నిధులకు సంబంధించి చెక్కును థర్డ్‌పార్టీ పేరుతో ఇవ్వాల్సి ఉండగా తన పేరున సెల్ఫ్ చెక్కుతో నిధులు డ్రా చేయడం ఏమిటంటూ బాధిత మాజీ సర్పంచ్ ప్రశ్నిస్తున్నారు. స్వాహా అయిన నిధుల వ్యవహారంపై పోలీసులు సమగ్ర విచారణ చేసి తనకు న్యాయం చేయాలంటూ శ్రీనివాసులు పోలీసులను కోరుతున్నారు.

# నరేంద్ర మోడీ చర్యలను ప్రతిఘటించండి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి**




**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి సమావేశం బుధవారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో వడ్డే హనుమారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాల ఫలితంగా రైతాంగం తీవ్ర నష్టాల పాలవుతున్నారని అన్నారు. పార్లమెంటు సాక్షిగా రాతపూర్వక హామీ ఇచ్చిన డాక్టర్ స్వామినాథన్ కమిషన్ రిపోర్టుకు అనుగుణంగా కనీస మద్దతు ధరల చట్టబద్ధత కల్పించని కారణంగా దేశీయంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావటం లేదని అన్నారు. మన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 50 సుంకాలను విధించడం ద్వారా అమెరికా మార్కెట్లో మన ఉత్పత్తులను కొనుగోలు చేయటం లేదు. తద్వారా దేశంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. మరొకవైపున ఇతర దేశాల నుంచి మన దేశానికి దిగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై పన్నులను ఎత్తివేసి దిగుమతి చేసుకోవడం ద్వారా ధరలు పడిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారు. ఆగస్టు 15న ఎర్రకోట సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు అండగా ఉంటానని చెప్పి నాలుగు రోజులు గడవక ముందే 19వ తేదీన పత్తిని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి 11 శాతం గా ఉన్న పనులను ఎత్తివేసి రైతులకు తీవ్ర నష్టం కలుగజేశారు. ఇది దేశంలోని ఆరు కోట్ల మంది పత్తి రైతుల కుటుంబాలపై తీవ్ర ప్రభావాన్ని కలిగించింది. కుప్పకూలిన ధరలు అధిక రుణభారం కారణంగా ఇప్పటికే దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగున్నర లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికీ రోజుకి 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే దిగుమతి అవుతున్నటువంటి వ్యవసాయ ఉత్పత్తులపై అధిక పన్నులు వేసి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు తగ్గించినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. పత్తి దిగుమతులపై అధిక సుంకాలను విధించి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పత్తి పండించే గ్రామాలలో రైతులతో సంతకాల సేకరణ చేసి ప్రధానమంత్రి కి మెమోరాండాల్ని పంపాలని వీరారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు డి శ్రీనివాస్, బి రామయ్య, డి పుల్లయ్య, టీవీ శేషయ్య, సిహెచ్ వాసు, జి ప్రసాద్, లెనిన్, ప్రభాకర్ వెంకట్రావు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తాం

**- కలెక్టర్ తమీమ్ అన్సారియా**

**ముండ్లమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. బుధ వారం ముండ్లమూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో యూరియా సరిఫరా, పంపిణీపై రైతులకు అవగాహన కల్గించే ఉద్దేశంతో చేపట్టిన మెగా అవుట్ రీచ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్న తరుణంలో రైతులకు మంచి ఆదాయం రావాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో అన్ని ఆర్ఎస్‌కే ద్వారా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో యూరియా కొరత ఉందని అపోహాతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రైతులను చైతన్యపరిచే ఔట్రీచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. నిన్న 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయిలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోజు 10వ తేదీన మండల స్థాయిలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకు సాగు అనుభవాలు ఉన్నప్పటికిని మారుతున్న కాలానుగుణంగా 25 శాతం మేర ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు మెలుకువలు పాటిస్తూ ఎంత అవసరమో అంత ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తూ సాగు చేసినట్లయితే పెట్టుబడులు తగ్గి, దిగుబడులు పెరిగి రైతుకు మంచి ఆదాయం కలుగుతుందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రాబోయే రోజుల్లో మరిన్ని డ్రోన్ల సాంకేతి కతను రైతులకు అందుబాటులోకి తెచ్చి వినియోగం పెంచనున్నామని అన్నారు. డ్రోన్ వినియోగం, నానో యూరియా, డీఏపీ పిచికారి విధానాన్ని, రైతులకు ఎంత మేర ప్రయోజనంగా ఉంటుంది అన్న విషయాలను క్షేత్ర స్థాయిలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. వ్యవసాయం సులభతరం తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. రైతులు సాంకేతికను అందిపుచ్చుకుని వ్యవసాయం లాభసాటిగా మారాలని సూచించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్దతులను అనుసరించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. దీంతో భూమి సారవంతంగా మారుతుందని, పంటల నాణ్యతతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మంచిదని కలెక్టర్ వివరించారు. వరి పంట నుండి ఇతర పంటలకు ప్రాధాన్యతను ఇచ్చి పంటలను వేసు కోవాలని అన్నారు. వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలను తప్పక పాటించాలని అన్నారు. ఏ పంటకు ఎంత మోతాదు యూరియాను వాడాల్సిందో అంతే యూరియాను వాడాలన్నారు. ఎక్కువ యూరియా వాడకం వల్ల పంట, భూసారం తగ్గిపోతుందన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా సరఫరాలో ఎటువంటి సమస్య లేదని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్, రైతులకు తెలిపారు. ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ జిల్లాలోని రైతులకు కావాల్సినంత యూరియా తెప్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులకు సూచించారు. జిల్లాలో యూరియా పంపిణీ, రైతుల సందేహాల నివృత్తి కోసం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు యూరియా పంపిణీకి సంబంధించిన సమాచారంతో పాటు వ్యవసాయ సంబంధిత తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 8331057078 ఫోన్ నెంబరును సంప్రదించవచ్చునని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త జి.రమేష్ తదితరులు ప్రసంగిస్తూ వ్యవసాయ సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ మెలుకువలను సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డీపీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





6_6.qxd 9/11/2025 12:35 AM Page 1



# రసాయన ఎరువులు వాడకం

## - మానవాళి ఆరోగ్యానికి హానికరం - ఎడిఎ




**అద్దంకి , సెప్టెంబరు 10 ,ప్రభాతవార్త**
అధిక రసాయన ఎరువులు వాడకం మానవాళి ఆరోగ్యానికి హానికరమని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. కోటికలపూడి, కుంకుపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది, యూరియా ఔట్ రీచ్ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ అధిక ఎరువులు వాడకం వలన భూమి స్వభావం మారిపోయి చౌడు బారిన పడుతున్నాయని తెలిపారు. తహసీల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రాని రైతులు వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని, భూమికి ఆధార్ అనుసంధానించాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ నానో యూరియా పిచికారీ చేయడం వలన నత్రజని ఎరువు మొక్కలకు సమర్థవంతం గా అందుతుందని తెలిపారు.అద్దంకి మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో శుక్రవారం నాటికి 120 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.యూరియా తరువాత అందదేమోనని ఎక్కువ కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని,అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో రెవెన్యూఇన్స్పెక్టర్ రామారావు,వ్యవసాయవిస్తరణ అధికారి కోటేశ్వరరావు,గ్రామవ్యవసాయ సహాయకులు సుకన్య,సందిరెడ్డి శ్రీనివాసరావు, కోట శివయ్య,కమ్మ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో చిన్నికి అభినందనలు



**అద్దంకి , సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అద్దంకి పట్టణ అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావుకు, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ భారత్ మిషన్ కార్పోరేషన్ డైరక్టర్గా నియమితులైన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.అభినందించిన వారిలో అద్దంకి అసెంబ్లీ బిజెపిఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, తమ్మన శ్రీనివాసరావు, జువ్వాజి నాగమల్లి, మహిళా నాయకురాలు రూపాంజలి తదితరులు వున్నారు.

# ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో చిన్నికి అభినందనలు



**అద్దంకి , సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
అద్దంకిలోని ప్రముఖ వ్యాపారవేత్త, అద్దంకి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు , ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ భారత్ మిషన్ కార్పోరేషన్ డైరక్టర్ గా నియమితులైన సందర్భంగా సన్మానించారు. ఆయనను సన్మానించిన వారిలో అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జవ్వాజి నాగమల్లి గుప్తా, నూకల రామాంజనేయులు,మామిడి రాంబాబు, తమ్మన శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

# హెచ్ఐవి, మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలి

## - ఎపిఎస్ఆర్టిసి ఎండి ద్వారక వెల్లడి



**అద్దంకి , సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి ) ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి ద్వారక తిరుమల రావు క్యూఆర్కోడ్ ద్వారా వ్యక్తిగత ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చునని అన్నారు. బుధవారం అద్దంకి ఆర్టిసి ఆవరణలో ఎండి ద్వారక తిరుమలరావు క్యూఆర్కోడ్ పోస్టర్ను అవిష్కరించారు. హెచ్ఐవి, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని ద్వారక తిరుమలరావు పిలుపునిచ్చారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృతయుహం దిశ ఆధ్వర్యంలో గోడ పత్రికలను అవిష్కరించారు. రాబోయే రోజుల్లో మనం హెచ్ఐవి ఎయిడ్స్లేని సమాజాన్ని రూపొందించాలి మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని రూపొందించాలనే లక్ష్యంతో అందరం పని చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్, ఓ ఆర్ డబ్ల్యు టీ దుర్గ భవాని జోనల్ మేనేజర్లు, జోనల్ డివిజనల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీశక్తి పథకం ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి

## - ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

## - తహశీల్దార్కు వినతి పత్రం



**కొరిశపాడు , సెప్టెంబరు 10 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలోని స్త్రీ శక్తి పథకం ద్వారా తమ ఉపాధికి గండి పడిందని సత్వరమే ప్రభుత్వం తమను ఆదుకోవాలని కొరిసపాడు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ బుధవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు బ్యాంకు లోన్ల లతోపాటు అప్పులు చేసి లక్షల ఖర్చుచేసి ఆటోలను కొనుగోలు చేశామన్నారు ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బాడుగలు లేక తాము పలు ఇక్కట్లు పడుతున్నామన్నారు ఆటోల నెలకి స్తీలు ఇంటి అద్దెలు పిల్లల ఫీజు లు చెల్లించలేకపోతున్నా మన్నారు అంతేగాక ఆర్టీవో అధికారు లు పోలీసుల చలాన్లు ఆటో డ్రైవర్ల జీవనానికి మరింత భారంగా మారుతున్నాయి అన్నారు కనుక ప్రభుత్వం వారు స్పందించి ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 20వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు ఇంకా లైసెన్స్ గలిగిన ప్రతి ఆటో డ్రైవర్కు పెన్షన్ సౌకర్యంతో పాటు ఇంటి స్థలాలను కూడా మంజూరు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు ఇలా తమ సమస్యల పరిష్కారానికి తాసిల్దార్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలంటూ డిప్యూటీ తాసిల్దార్ ఆరే కృష్ణమోహన్లకు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొండ్రు ఆంజనేయులు, నాతని హనుమంతరావులతోపాటు ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్స్ పాల్గొన్నారు.

# యూరియా ఎరువులు వాడకం తగ్గించాలి - ఎఓ



**జె. పంగులూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
మండలంలోని అలవలపాడు, జాగర్లమూడి వారి పాలెం రైతు భరోసా కేంద్రాలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వ్యవసాయ అధికారి డి.సుబ్బా రెడ్డి మాట్లాడుతూ యూరియా ఎరువులను అధికంగా వాడటాన్ని నివారించడం చాలా అవసరమని అధికంగా వాడుట వలన నీటికాలుష్యానికి దోహదపడు తుందని, జల పర్యావరణ వ్యవస్థలను ప్రభావితం చేస్తుందన్నారు.నేల క్షీ ణత మరియు పోషక చక్రాలలో అసమతుల్యత ఏర్పడవచ్చుని, యూరియా నత్రజని అస్థిరతకు దారితీస్తుంది, ఎరువుల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది న్నారు.ప్రత్యామ్నాయ ఎంపికలు కంపోస్ట్ ఎరువు, జీవన ఎరువులు లేదా పచ్చి రొట్ట ఎరువు వంటి సేంద్రీయ ఎరువులను మరింత స్థిరమైన ప్రత్యామ్నాయాలుగా నానో యూరియాని వాడటం లాభదాయకమని అన్నారు. 2025-26 సంవత్సరం కు సంబంధించి బర్లి పొగాకు పంటను నిషేధించడం జరిగినదని ఇది గమనించి పొగాకు పంట సాగు చేయవద్దని తెలియజేశారు. పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నదని పంటలు సాగు చేసిన ప్రతి ఒక్కరూ పంట నమోదు చేయించుకోవాలని, పొలాలు కౌలుకి సాగు చేసేవారు కౌలు కార్డులు తప్పనిసరిగా గ్రామ రెవెన్యూ అధికారిను కలిసి పొందవలెనని, దీనివలన కలుగు ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు చిన్నబాబు,గోపి కిరణ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మురుగు ముందుకు సాగనంటుంది



**బల్లికురవ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
ఒక వైపు ప్రమాదకర సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, చికెన్ గునియా, కేసులు గతంలో ఈ గ్రామాన్ని వణికించాయి. అయినా గ్రామస్తులలో నిర్లక్ష్యం వీడటం లేదు. మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో మురుగు కాలువలను సైతం ఆక్రమించుకొని చెత్తకుప్పలు వేయటంతో ముందుకు వెళ్లాల్సిన మురుగు కదలనంటుంది. వీధిలోని చేతి పంపు దగ్గర నుండి తరలి, వెళ్లే మురుగు కాలువను చెత్త కుప్పలతో ఆక్రమించుకున్న కారణంగా నిలిచిపోయిన మురుగు కంపు కొడుతుంది. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఇవి మార ముందే సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువ ఆక్రమణను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బత్తులకు పలువురు అభినందనలు





**అద్దంకి , సెప్టెంబరు 10,ప్రభాతవార్త**
అద్దంకి న్యాయస్థానాలలో ఎజిపిగా నియమితులైన సీనియర్ న్యాయవాది బత్తుల రామకోటయ్యను బుధవారం పలువురు కలిసి, సత్కరించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసి వారిలో టిడిపి సీనియర్ నాయకులు, అద్దంకి ఎఎంసి వైఎస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, కొటికలపూడి మాజీ సర్పంచ్ కంచర్ల వెంకటరావు, వలి, శ్రీను,తోపాటు పలువురు నేతలు వున్నారు.

# చిన్నికి డాల్ మిల్లర్స్ సన్మానం



**అద్దంకి , సెప్టెంబరు 10 ప్రభాతవార్త**
అద్దంకి టౌన్ టిడిపి అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ భారత్ మిషన్ కార్పోరేషన్ డైరక్టర్గా నియమితులైన సందర్భంగా పలువురు సన్మానించారు. వీరిలో అద్దంకి డాల్మిల్లర్స్ అధ్యక్షులు చలవాది సుబ్బరామయ్య,1991-92 10వతరగతి బ్యాచ్ సభ్యులు మారం వరప్రసాదరావు, పెరుమాళ్ళ రమేష్, చిట్టంశెట్టి సురేష్బాబు, ఆలూరి ప్రసాద్,గాదంశెట్టి రమేష్.జాగర్లమూడి శ్రీనివాసరావు,ధర్మవరపు శ్రీనివాసరావు,తదితరులు సన్మానించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు.

## రోట్రాక్ట్ కమిటీ ఎన్నిక



**అద్దంకి , సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ సింగర కొండ ఆధ్వర్యంలో బుధవారం శ్రీహర్షిణి డిగ్రీ కాలేజ్లో 20 మంది డిగ్రీ విద్యార్థులతో రోట్రాక్ట్ క్లబ్ ఏర్పాటు చేశారు. రోట్రాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ గా తన్నీరు రాకేష్, సెక్రటరీగా తిరునగరు హేమంత్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ పోపూరి లక్ష్మి వెంకటనరసింహారావు రోట్రాక్ట్ మెంబెర్స్ రోటరీ ప్రెసిడెంట్ సెక్రటరీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శివధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఏ విధంగా సమాజ సేవలో ఉపయోగపడుతుందో అదేవిధంగా రోట్రాక్ట్ కూడా రోటరీ క్లబ్ తో కలసి సేవా కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని,రోట్రాక్ట్ క్లబ్ ఆవశ్యకతను గుర్తించి యువకులు రోటరీ క్లబ్ లో చేరటానికి ఇది ఒక మెట్టు లాంటిదని క్లబ్ గురించి పూర్తి అవగాహన ఏర్పరచుకుంటారని తెలియజేయడం జరిగింది. రోట్రాక్ట్ క్లబ్ ఏర్పాటు నిధుల ఖర్చుతో కూడిన దైనప్పటికీ దాని యొక్క ఆవశ్యతను గుర్తించి ఏర్పాటు చేయడం జరిగింది.

# క్యూఆర్కోడ్తో ఆరోగ్యస్థితిని తెలుసుకోవచ్చు



**అద్దంకి , సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు నిమిషాల్లో తెలుసుకునే అవకాశం, మనకు వచ్చే ఆరోగ్య సమస్యలకు వాటిని ఎలా ఎదుర్కోవాలి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి పలు అంశాలు తెలుసుకోవటానికి ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు రూపొందించిన క్యూఆర్ కోడ్స్కానర్ మీ ఆరోగ్య స్థితిని నిమిషాల్లో తెలుసుకోవడానికి దోహదపడుతుంది. ఇది చాలా ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకోవాల్సిన బాధ్యతుందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు. బుధవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్ల హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిశ) ఆధ్వర్యంలో ఆగస్టు 12 నుండి మొదలై అక్టోబర్ 12 వరకు 60 రోజులు పాటు విస్తృతస్థాయిలో ఉధృతస్థాయిలో ఐఇసి అవగాహన కార్యక్రమంలో భాగంగా అద్దంకి పట్నంలోని శ్రీనగర్ కాలనీలో అంగన్వాడీ కార్యకర్తలకు, అద్దంకిలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్లో, అద్దంకి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేయటం జరిగినది.ఈ క్యూఆర్ కోడ్ వినియోగించుకుని వారి ఆరోగ్య స్థితిగతులను నిమిషాల్లో తెలుసుకున్నారు. ఇది అందరికీ క్షేత్రస్థాయి వరకు చేరే విధంగా చూడాలని అందరికీ చాలా ఉపయోగకరమని విద్యార్థులు తమ మనోభావాల్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ప్రభుత్వ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి ఎస్ పద్మావతి, అద్దంకి హెల్ప్ కి అవుట్ ఇచ్ వర్కర్స్ టి.దుర్గా భవాని ,టి లక్ష్మి తేజస్విని, శివపార్వతి,మల్లేశ్వరి,రమ్య తదితరులు పాల్గొన్నారు.


# కొనకనమిట్ల మండలంలో ఎరువుల కొరత లేదు

## - మండల ప్రత్యేకాధికారి శుభవార్తమ్మ



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలో యూరియా కొరత లేదని, రైతులు అవసరమైన రసాయనిక ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల ప్రత్యేకాధికారి,అసిస్టెంట్ డైరక్టర్ శుభవార్తమ్మ అన్నారు.బుధవారం బౌట్రిచ్ మండల స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎరువులు కొరత లేదన్నారు. వ్యవసాయాధికారి కే.ప్రకాష్రావు మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు యూరియా 36 టన్నులు, 20:20:013 రకం ఎరువు 72 టన్నులు రైతు సేవా కేంద్రాల్లో ఉందని డీఏపీ కొనకనమిట్లలో 6 టన్నులు ప్రస్తుతం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అదే విధంగా ఎరువులు వాడకం తగ్గించి, నానో యూరియా, నానో డీఏపీ, నానో మైక్రో న్యూట్రిన్స్ ద్రవ రూపంలో ఉండే ఎరువులు వాడాలన్నారు. ఇవి రా మెటీరియల్ ఎరువులతో పోలిస్తే సగాని సంగంరేటు తక్కువ అని దీనివల్ల రైతులకు పెట్టుబడి తగ్గి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. నల్లబర్లీ పొగాకు ఎక్కడ సాగు చేయకూడదని చేసినచో వాళ్లపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈశ్వరమ్మ, ఈవోఆర్డీ శ్రీదేవి, ఉప తహసీల్దార్ ఇట్లా అరుణలు ఏవోతో కలిసి కొనకనమిట్లలో ఉన్న రైతు సేవా కేంద్రంను సందర్శించి ఎరువులు ఎంత మోతాదులో ఉన్నాయని తనిఖీ చేశారు. ఏఈఓ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ కొనకనమిట్ల మండల అధ్యక్షులుగా మన్నం నియామకం



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ కొనకనమిట్ల మండల అధ్యక్షులుగాసిద్దవరానికి చెందిన మన్నం సురేష్బాబు నియమితులయ్యారు.జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్బాబు మాట్లాడుతూ తనపైనమ్మకంతోఅధ్యక్షపదవి ఇచ్చినందుకు మండల నాయకులు సభ్యులు సహకారంతో పార్టీ ప్రతిష్ఠతకు కృషి చేస్తానన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావుకు, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శులు మాకినేని అమర సింహం, తంగిరాల అశోక్రెడ్డి, జేవీ నారాయణ, మండల బీజేపీ ఇన్ఛార్జీ శాసనాలు సరోజిని, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మీ, మండల మాజీ బీజేపీ అధ్యక్షులు కిలారి శ్రీనివాసరావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి తొలి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సీపీఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి, కార్మిక వర్గాల పక్షపాతి, పీడిత వర్గాల గొంతుక సీతారాం ఏచూరి తొలి వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మూడో వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో సీపీఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ "సీతారాం ఏచూరి ప్రజాస్వామ్యం పరిరక్షణకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. సమానత్వం రావాలంటే కుల, మత భేదాలు తొలగించాలి. ఈ దిశగా ఏచూరి చేసిన చైతన్య వాహక పోరాటాలు మనందరికీ మార్గదర్శకం అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి. రూబెన్, జవాజి రాజు, బి.కాశయ్య, ఎస్కే నన్నేసా, ఎస్కే మహబూబ్బాషా,కరిముల్లా,నబి,శేషిరెడ్డి,శ్రీను,జాకీర్,షేక్ఇనూస్,రెహనా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పొన్నలూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి మరియు జిల్లా నీటిపారుదల శాఖాధికారి డి.వరలక్ష్మి అన్నారు. పొన్నలూరు ప్రాథమిక వైద్యశాలను, చవటపాలెం,సింగరబొట్లపాలెం విలేజ్హెల్త్ క్లినిక్స్ ను ఆమె బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యశాలలోని సిబ్బంది వివరాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా చవటపాలెం,సింగరబొట్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలంపిలుస్తుంది, ఇంకుడు గుంటల నిర్మాణ కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. సింగరబొట్లపాలెం గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పుల్లారావు,ఎంపీడీవో పి.సుజాత,డిప్యూటీ ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, ఏవో వి.రాము, ఏపీవో సుధాకర్,పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పలు రైళ్లు ఆపవలసినదిగా GM దృష్టికి తీసుకెళ్లిన ఎంపి

**దొనకొండ,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**
ఇటీవల హైదరాబాద్లోని రైల్ నిలయంలో జరిగిన 76వ జోనల్ రైల్వే (ZRUCC) మీటింగ్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిదొనకొండ మరియు కురిచేడు రైల్వే స్టేషన్లలో పలు రైళ్లు ఆపవలసినదిగా, ప్రయాణికులు దూర ప్రయాణాలకు ఇబ్బందులు పడుచున్నారని రైల్వే GM దృష్టికి తీసుకొని వెళ్లగా, 1. 17225 17226 అమరావతి ఎక్స్ప్రెస్ను దొనకొండ మరియు కురిచేడు స్టేషన్ లలో మరియు 1. 17211 17212 యశ్వంతపూర్ మచిలీపట్నం 2. 18047 18048 షాలిమార్ వాస్కో డి గామా (అమరావతి ఎక్స్ప్రెస్) 3. 18463 18464 ప్రశాంతి ఎక్స్ప్రెస్ లను దొనకొండ రైల్వే స్టేషన్ లో 10092025 నుండి ప్రత్యేకంగా నిలుపదల చేస్తూ రైల్వే షెడ్యూల్ విడుదల చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే. ఈ సందర్భంగా రైల్వే GM శ్రీ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

# పాము కాటు కారణంగా వివాహిత మృతి







**దొనకొండ,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**
దొనకొండ మండలం రుద్ర సముద్రం గ్రామానికి చెందిన చిలక అక్కమ్మ w/o శ్యాం సన్ ,వయసు 28 ,కులం మాదిగ ఆమె తేదీ 9.9.25న బాదాపురం గ్రామంలోని తన అక్క ఇంటి వద్ద పంచలో నిద్రిస్తుండగా తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో పాముకాటు గురైనది.అనంతరం ఆమె బంధువులు ఆమెనీ చికిత్స నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ డాక్టర్ గారు చిలకా అక్కమ్మని పరిశీలించి అప్పటికే మరణించినది తెలిపారు నిర్ధారించడమైనది. మృతురాలి మామ అయిన చిలక ఆశీర్వాదం ఫిర్యాదు మేరకు అనకొండ ఎస్సై గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

# రసం పీల్చే పురుగు నివారణ చర్యలు చేపట్టండి




**బల్లికురవ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
పత్తి పంటలో రసం పీల్చే పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు.బుధవారం మండలంలోని మల్లాయపాలెం, నక్కబొక్కల పాడు,గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటి పత్తిలో రసం పీల్చే పురుగుల సమగ్ర సస్య రక్షణ చర్యలను వివరించారు. పత్తిలో సుమారుగా 10 రకాల పురుగులు పైరును ఆశించి పంటకు నష్టాన్ని కలుగజేస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా పచ్చదోమ, పేనుబంక, తామర పురుగులు, తెల్లదోమ, పిండినల్లి, ఇవి పత్తి ఆకుల నుండి రసాన్ని పీల్చడం ద్వారా పంటకు అపారమైన నష్టాన్ని కలుగజేస్తున్నాయి.ఈ పురుగులను నియంత్రించడానికి రసాయన మందులు విచక్షణా రహితంగా ఉపయోగించడం వలన పంట దిగుబడి తక్కువ కావడమే కాకుండా పురుగు ఉధృతి ప్రారంభంలో తగ్గిన తర్వాత ఉధృతి రెట్టింపు అవుతుంది. దీని వలన పంట అధిక నష్టానికి గురి అవుతుంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని పురుగుల యాజమాన్యాన్ని సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం వలన పురుగుల ఉధృతి తగ్గటమే కాకుండా, పంటకు అయ్యే ఖర్చు కూడా తగ్గించుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందవచ్చు అన్నారు. అందుబాటులో ఉన్న వివిధ సస్యరక్షణ పద్ధతులు మేళవించి వాతావరణానికి ఎలాంటి నష్టం కలుగజేయకుండా పంటకు నష్టం కలుగజేసే పురుగులను అదుపులో ఉంచి అవి పురుగు మందులను తట్టుకొనే శక్తిని సంతరించుకోకుండా నిరోధించడమే కాకుండా, పురుగు మందులను వాడకంలోను లోటుపాట్లును సరిచేసి ప్రకృతిలో సమతుల్యాన్ని నెలకొల్పడం సాధ్యమవుతుంది. రైతు స్థాయిలో పాటించదలచిన సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌలాలి, వీఏఏలు రోజా, సాయి ప్రకాష్ రైతులు పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు



**రాచర్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులకు ఆందోళన కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి హెచ్చరించారు.రాచర్ల ఎండిఓ కార్యాలయంలో యూరియా అవుట్ రీచ్ నల్ల బర్లి పొగాకుపై వ్యవసాయశాఖ అధికారులతో కలిసి డీలర్లకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను బట్టి అవసరమైన రైతులకు యూరియా అందిస్తామని ఆయన రైతులకు తెలిపారు. యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని ఆందోళన అవసరం లేదని మండల ఆయన అన్నారు. ప్రస్తుతం యూరియాకు బదులు నానో యూరియా వాడితే ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ షేక్ మొయినుద్దీన్, ఎస్సై పి కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.జ్యోతి, పశువైద్యాధికారి డి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# మార్కాపురంలో టైలర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణ టైలర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నికలు మార్కాపురం క్లాత్మర్చంట్స్ అసోసియేషన్ హాలులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశంలో సీనియర్ యూనియన్ నాయకులు నగలపాటి సుబ్బయ్య నాగిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీలో పీవీ కృష్ణారావు గౌరవ అధ్యక్షుడిగా, వడ్డేపల్లి రాము అధ్యక్షుడిగా, సిహెచ్ శ్రీను ప్రధాన కార్యదర్శిగా, ఎస్కే వలి ఉపాధ్యక్షుడిగా, మొహద్దీన్ సహాయ కార్యదర్శిగా, కంచర్ల ధనుష్ ట్రెజరర్గా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పీ.మోహన్,పీ.శివ,పాలూరి కాశి,మాదాలకుమార్,ఎస్కే జంషీర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వడ్డేపల్లి రాము మాట్లాడుతూ, టైలర్స్ య్యూనియన్ సభ్యులు ఎవరైనా ఆపదలో ఉన్నట్లయితే సహాయం అందజేస్తామని తెలిపారు.యూనియన్కు చెందిన సభ్యులు మరణించినట్లయితే మృతి సంభవించిన ఆ కుటుంబానికి రూ.5 వేలు మట్టిఖర్చుల నిమిత్తం ఇవ్వబడుతుందని వెల్లడించారు.అలాగే,మార్కాపురం పట్టణ టైలర్స్ యూనియన్కు సొంత భవనం ఉందని, దాన్ని ప్రజల సౌకర్యార్థం సచివాలయం అవసరాల కోసం ఉపయోగించేందుకు అప్పగించినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని టైలర్స్ బృందంగా పాల్గొని విజయవంతం చేశారు

# నూకసాని బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీని హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కూరాకు వెంకట్, మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి, నాయకులు చీకటి వెంకట సుబ్బయ్య,సర్పంచ్ వెంకటనారాయణలు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ వారిని అభినందించారు.

7_7.qxd 9/11/2025 12:36 AM Page 1



# రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం..

## - నానో ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వండి..

## - నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి...



**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త**
మార్కాపురంమండలంలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు రసాయన ఎరువుల వాడకం తగ్గించటం, నల్ల బర్లీ పొగాకుసాగు నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీనాయక్ ముఖ్య అతిథిగా, మండల వ్యవసాయ అధికారి కె. బుజ్జిబాయి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు యూరియా వంటి ఎరువులను వ్యవస్థపరిచిన విధంగా వినియోగించుకోవాలని, మన రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అవసరమైన రైతులు తమ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పొందవచ్చని సూచించారు. అలాగే నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని, ఇతర ఆరోగ్యకరమైన పంటల వైపు రైతులు దృష్టి మళ్లించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయి మాట్లాడుతూ, విచక్షణా రహితంగా ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతత తగ్గిపోతుందని, పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుందని హెచ్చరించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని, ద్రవరూపంలో ఉన్న నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఇది రైతులకు పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచే మార్గమని వివరించారు. తాసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ ఎవరైనా డీలర్లు ఎంఆర్పీకి మించి ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్ మాట్లాడుతూ అవసరానికి మించి ఎరువులు వాడకూడదని, సహజ పద్ధతుల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ చిరంజీవి, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతుసేవా కేంద్రాల డీలర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రజక మహిళ హత్య ఘటనపై గిద్దలూరు రజక సంఘం తీవ్ర నిరసన



**గిద్దలూరు, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త**
శ్రీకాకుళం జిల్లా కొత్తవలస గ్రామంలో రజక మహిళ అరసీవాలి హరమ్మ (59)పై దాడి చేసి హత్య చేసిన దారుణ ఘటనపై గిద్దలూరు రజక అభివృద్ధి సంఘం మరియు బీసీ సంఘం తీవ్రంగా స్పందించాయి. ఈ దాడిలో ఆమె కుటుంబ సభ్యులు కూడా తీవ్రంగా గాయపడ్డారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరుతూ, గిద్దలూరు తహసీల్దార్కు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రజకులపై ఈ తరహా దాడులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీల మాదిరిగా రజకులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఉండాలని వారు డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో న్యాయం జరగాలన్న ఆశతో ఈ విన్నపం చేస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గిద్దలూరు రజక సంఘం అధ్యక్షులు పాలక వీటి బాల చెన్నయ్య, సెక్రటరీ తిమ్మనపల్లి గురవయ్య, గౌరవ అధ్యక్షులు ఆవుల మంద శ్రీనివాసులు, శ్రీ మడియాలేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు సలిజాముల కాదరయ్య,సెక్రటరీ అలసందల పల్లి రామాంజనేయులు, తురుమెల్ల సురేష్,గౌరవ అధ్యక్షులు, కొమరోలు శ్రీనివాసులు, తూర్పునాటి గోపాల్,క్యాషియర్ ఆరేపాటి శివశంకర్, అలసందపల్లి పాండు, పొట్టిపల్లి చిన్న అంకయ్య, పులిమద్ది రమేష్, బోయినపల్లి నాగకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం డివిజన్‌లో యూరియా కొరత లేదు...

### - బీజేపీ నేత కృష్ణారావు



**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**
మార్కాపురం డివిజన్ పరిధిలో రైతులకు కావలసిన యూరియాలో ఎటువంటి కొరత లేదని భారతీయ జనతాపార్టీ నాయకులు పి.వి.కృష్ణారావు వెల్లడించారు. బుధవారం ఆయన సంబంధిత వ్యవసాయ అధికారులైన ఏడి బాలాజీ నాయక్, ఏవో బుజ్జిబాయిని కలిసి ఎరువుల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు డివిజన్ పరిధిలో యూరియా పరిపూర్ణంగా అందుబాటులో ఉందని, అవసరాలకు మించిన నిల్వలు ఉన్నాయని ఆధారాలతో పాటు వివరించినట్లు కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరత లేనప్పుడు వైసీపీ నాయకులు తెలంగాణలోని పరిణామాలను ఆంధ్ర ప్రదేశ్‌లోకి లాగుతూ అప్రజ్ఞతతో బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా యూరియాను కేంద్రాల వద్ద పొందగలుగుతున్నారని, ఎరువులపై వైసీపీ చేస్తున్న నిరసనలు మితిమీరినవని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు పాదార్తి ఆంజనేయులు, నాయకులు అల్లెకల సుబ్బారావు, దండేబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అవుట్ రీచ్, నల్లబర్లీ పొగాకు సాగు నిషేధంపై మండల స్థాయిలో రైతులకు అవగాహన

### - అధిక దిగుబడులకు రైతులకు పలు సూచనలు ఇచ్చిన స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు మండల స్థాయిలో యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈయూరియాఅవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మాపీడీ పి.శ్రీహరి రైతులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీతో కూడిన యూనిట్లు, అదే విధంగా మెరుగైన ఆధునిక పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, వర్మీ, కంపోస్టు, హోమ్ కంపోస్టు, వివిధ రకాల ప్రకృతి వ్యవసాయ కషాయాలను తయారు చేసుకుని వ్యవసాయం చేయాలన్నారు. జీవన ఎరువులను, పచ్చిరొట్ట పైర్లు వాడినట్లయితే భూమి, నీటి కాలుష్యం, మానవ ఆరోగ్యంపై దుష్ప్రభావాలు తగ్గించగలమని, అదే విధంగా భూసార పరీక్ష ఫలితాల సిఫార్సు ఆధారంగా ఎరువుల వాడినట్లయితే పెట్టుబడి ఖర్చు తగ్గడమేగాక భూమి, నీటి కాలుష్యాలను నియంత్రించగలమని తెలియజేశారు. ప్లాస్టిక్ రహిత రైతులుగా తయారు కావాలన్నారు. మెరుగైన సాంకేతిక విజ్ఞానం ద్వారా రైతులు అధిక ఉత్పత్తి ద్వారా తేలికగా అధిక ఆదాయాన్ని సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వ్యవసాయాధికారిణి పి.వాసవి రైతులతో మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్లో సాగు చేయబోయే పంటలకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలలో కూడా ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రాబోయే రబీ సీజన్లో నల్లబర్లీ పొగాకు నారు పెంచినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డీఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించి యూరియా ఎంత మోతాదులో వాడాలో అంత మేరకు మాత్రమే తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికర ఆదాయం సంపాదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం తదుపరి అధికారులు, ప్రజా ప్రతినిధులు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మైనంపాడు గ్రామ సర్పంచ్ డి.రమణ, పి.గుడిపాడు ఎంపీటీసీ టి.శేషిరెడ్డి, ఎంఈఓ చంద్రమౌళేశ్వర్,మండల పంచాయతీరాజ్ ఏఈ పి.రామాంజనేయులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ మధుసూదన్ రావు, హౌసింగ్ ఏఈ ఎన్.మణి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కేపీ సుబ్బారెడ్డి, మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల రైతులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మండలం ముందంజలో నిలవాలి

### - స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలో అన్ని శాఖల పరిధిలో అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని మండల స్పెషల్ఆఫీసర్ పి.శ్రీహరి కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ డీఎస్వీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యంగా అన్ని సర్వేల్లో ఫోకస్ పెరగాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి వెల్లడించారు. గ్రామాల్లో సోక్ పిట్స్ నిర్మాణాలపై ప్రత్యేక చర్యలు గైకొనాలన్నారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వేసవి సీజన్‌లో భాగంగా ప్రజలను వ్యాధుల నుండి విముక్తి కలిగించేందుకు ముందస్తుగా తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బుడంగుంట విజయ, పంచాయతీరాజ్ ఏఈ పి.రామాంజనేయులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ మధుసూదనరావు, హౌసింగ్ ఏఈ మణిప్రసాద్,సీహెచ్ఓ మాధవరావు,ఏపీవో వాసంతి,పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్, హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ శ్రీహరితో కూడిన బృందం



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల నూతన స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ పి.శ్రీహరి తో కూడిన బృందం మంగళవారం నాడు సంతనూతలపాడు ప్రభుత్వ హాస్పిటల్,స్థానిక హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ప్రభుత్వ హాస్పిటల్లో ఓపీని స్పెసల్ ఆఫీసర్ తనిఖీ చేశారు. మధ్యాహ్నం నాటికి 44 మంది ఓపీ ఉన్నట్లు రికార్డులో నమోదైంది. తదుపరి కంప్యూటర్‌ను తనిఖీ చేసి సర్వర్‌ను పరిశీలించారు. ఈ హెచ్ఆర్ రికార్డులు, వ్యాక్సిన్ రూమ్, ల్యాబ్ వారు రూమ్‌లు వైద్యుల రూమ్‌లను ఫార్మసీ సెంటర్ ను స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డు రూముల్లో చికిత్స పొందుతున్న ప్రజలను వైద్య సేవలపై స్పెషల్ ఆఫీసర్ ప్రశ్నించారు. ఓపీ నందు తప్పనిసరిగా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేయాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి వైద్య శాఖ వారికి ఆదేశాలిచ్చారు. డెంటల్‌కు సంబంధించి కొన్ని సమస్యలను ఆయనకు వారు వివరించారు. ఓపీని భాగా పెంచాలని, ప్రజలకు మరింతగా వైద్య సేవలను అందించాలని స్పెసల్ ఆఫీసర్ శ్రీహరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. తదుపరి సంతనూతలపాడు హైస్కూల్ ఆయన సందర్శించారు. విద్యార్థులను విద్యాభివృద్ధిపై ఆయన ప్రశ్నించారు. 10వ తరగతి విద్యార్థులతో స్పెసల్ ఆఫీసర్ శ్రీహరి వారితో నేరుగా మాట్లాడారు. భాగా చదివి గ్రామానికి, సమాజానికి, మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని హెచ్ఎంఎం ప్రమోదకు, ఉపాధ్యాయులకు, స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డీఎస్వీ ప్రసాద్, ఎంపీపీ బుడంగుంట విజయ, సంతనూతలపాడు, మైనంపాడు సర్పంచ్‌లు దర్శి నాగమణి, డి.రమణ, ఎంఈఓ చంద్రమౌళేశ్వర్, పంచాయతీ రాజ్ ఏఈ వీరాంజనేయులు, ఏపీవో వాసంతి వైద్యులు సుధామణి, నాగరాజు, శ్రీధర్, సీహెచ్ఓ మాధవరావు, హెచ్ఎం ప్రమోద, వైద్య సిబ్బంది స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి వెంట పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీఓ ప్రసాద్



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు నూతన మండల స్పెషల్ ఆఫీసర్ పి.శ్రీహరి మంగళవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేయగా ఎంపీడీఓ డీఎస్వీ ప్రసాద్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రమణమ్మ, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వీరాంజనేయులు, ఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీవో వాసంతి, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్, మండల పరిషత్ సిబ్బంది నూతన స్పెసల్ ఆఫీసర్ శ్రీహరిని కలిసి స్పెషల్ ఆఫీసర్ శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## సోక్‌ఫిట్స్ నిర్మాణాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం చంద్రపాలెంలో మంగళవారం సాయంత్రం ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సోక్ పిట్స్ నిర్మాణాలను మండల స్పెషల్ అధికారి పి.శ్రీహరి పరిశీలించారు. ప్రజలు తమ ఇంటి ముందు పరిసరాల్లో సైడు కాలువలు వసతులు లేని వాళ్లు ఈ ఇంకుడు గుంటలు నిర్మాణాలను చేయించుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి గ్రామస్తులకు సూచనలు ఇచ్చారు. ఇందుకు ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరు కాగలవని ఆయన అన్నారు. మండలంలో చురుగ్గా ఈ సోక్ ఫిట్స్ నిర్మాణాలను ప్రారంభించాలని ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు గైకొనాలని స్పెసల్ అధికారి శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డిఎస్వీ ప్రసాద్, ఏపీవో వాసంతి, కార్యదర్శి మౌనిక, ఈసీ ఈశ్వరి, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్, చంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ నాయకులు ఆకుపాటికి పలువురు ఘన నివాళులు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలో మంగళవారం జరిగిన సంస్మరణ సభలో గ్రామ నాయకులు ఆకుపాటి సుబ్బారావుకు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి,సర్పంచ్ ఎస్.పుల్లయ్య, ఎంపీటీసీ కే.వెంకటేశ్వరరావు తదితరులు ఘననివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామాల నాయకులు ఆకుపాటిబ్రహ్మయ్య,కందుల లక్ష్మీనారాయణ, లింగిశెట్టి రామాంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ ఆకుపాటి సురేష్ తదితరులు సుబ్బారావుకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## నానో ఎరువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలి

### - ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు




**సింగరాయకొండ, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**
నానో ఎరువుల వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్ శ్రీనివాసరావు కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పాకల గ్రామంలో నానో యూరియా వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు,వ్యవసాయ అధికారులు సమన్వయంతో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రసాయనిక ఎరువుల అధిక వాడకం నేల ఆమ్లత్వం పెంచుతోందని, తెగుళ్లు, వ్యాధులు ఎక్కువయ్యే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల సమతుల్య పోషకాలు అంది అధిక దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.బి.వి. రాజేష్, ఎంపీడీవో డి. జయమణి, వ్యవసాయ అధికారి పూర్ణచంద్రరావు, రైతులు పాల్గొన్నారు.

## యూరియాపై అసత్య ప్రచారం



**తాళ్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
యూరియా కొరత అంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందని పలువురు వక్తలు అన్నారు. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటిలక్ష్మీ, కడియాల లలిత్‌సాగర్ ఆదేశాలతో బుధవారం స్థానిక ఎంపీపీ ఛాంబర్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రైతులను ఆందోళనకు గురి చేయటానికి జగన్ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. మండల పరిధిలో ఎలాంటి ఎరువుల కొరత లేదన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మన్నేపల్లి సొసైటీ చైర్‌పర్సన్ గొంది రమణారెడ్డి(సమర), క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రాచకొండ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, మండల వ్యవసాయాదికారి వి.రవికుమార్, ఏఈఓ ఎం.గోపికృష్ణ గ్రోమోర్ కంపెనీ నిర్వాహకులు జి.సురేష్ రైతులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా వాడకం రైతులు పంటలపై సూచించిన మోతాదు మాత్రమే వాడాలని, ప్రైవేటు దుకాణాల దగ్గరికి వెళ్లి వారు చెప్పే మాటలు విని మోసపోవద్దని, మనకు ప్రభుత్వం ద్వారా సచివాలయ పరిధిలో స్థానిక రైతు సేవా కేంద్రాల యందు యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని వాటిని రైతులు వాడుకోవాలని సూచించారు. దీనిపై అనవసర అపోహ వద్దని రైతులు నమ్మవద్దని మోసపోవద్దని అందరూ తమ ప్రసంగాలలో తెలిపారు. అలాగే నల్లబర్లీ పొగాకును రైతులు తమ పొలాల యందు సాగు చేయవద్దని, ఈ రబీ సీజన్లో పూర్తిగా నిషేధమని వివరించారు. గ్రోమోర్ నిర్వాహకులు నానో యూరియాని, డీఏపీని పంటలపై వాడుట కొనసాగించిన యెడల డబ్బులు ఆదా అవుతాయని పంటలకు కావాల్సిన పోషకాలు నేరుగా అందుతాయని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నర్సయ్య, తాటిరెడ్డి వీర నారాయణరెడ్డి, కోటపాటి శేషయ్య, ఆవులయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం



**అర్ధవీడు, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త**
అర్ధవీడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో గత రెండు రోజుల నుంచి యూరియా అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు బుధవారం యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి జి శివగంగ ప్రసాద్ ఆధ్వర్యంలో అర్ధవీడు మరియు వీరభద్రపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ యూరియా అవసరమైనటువంటి రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి మీరు సాగు చేస్తున్న పంట వివరాలు తెలియజేసి యూరియా పొందవచ్చని తెలియజేశారు. గతంలో అన్నదాత సుఖీభవ సంబంధించి గ్రీవెన్స్ ఇచ్చినటువంటి రైతులకు ఈనెల 4వ తేదీన రూ.5 వేలు ప్రభుత్వం జమ చేయడం జరిగిందని, అర్ధవీడు మండల పరిధిలో 54 మంది రైతులకు జమ చేయడం జరిగిందని తెలిపారు.కావున రైతు సోదరులు నగదు మీ యొక్క ఖాతాలో జమ అయినదీ లేనిదీ సరి చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఐఏ ప్రసంగి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు..

## దివ్యాంగ విద్యార్థులకు వీల్‌చైర్లు పంపిణీ



**కంభం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని స్థానిక బోర్డు స్కూల్ భవిత కేంద్రంలో బుధవారం ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు దివ్యాంగ విద్యార్థులకు సీపీ చైర్లు,వీల్ చైర్లు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ చిన్నారుల జీవనశైలిపై వారి తల్లిదండ్రులతో చర్చించారు.దివ్యాంగ చిన్నారులతో వ్యవహరించే తీరును వివరించారు. అనంతరం ఫిజియోథెరపిస్ట్ సంధ్య చిన్నారులకు శారీరక చికిత్సలు చేశారు. కార్యక్రమంలో సిఆర్పిలు,స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు నూర్జహాన్, హెచ్ఎం వి.వెంకటేశ్వర్లు, ఐఈఆర్పిలు అరుణ్‌కుమార్, ఈశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ, తహశీల్దార్



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు, మండల రెవెన్యూ అధికారి షేక్ నాగూర్ మీరా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న రోగులను కలిసి వైద్య సేవల తీరును అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులకు స్పష్టం చేశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## ఈతకెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మృతి చెందిన విద్యార్థి

### పవన్ తల్లికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
చెరువులో ఈతకు వెళ్లి దురదృష్టవశాత్తు మృతి చెందిన పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్ కుటుంబానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆ కుటుంబానికి ఊరట కల్పించే ప్రయత్నం చేసి ఆర్థికంగా ఆదుకున్నారు.పవన్ తండ్రి పవన్ చిన్న వయసులో ఉండగానే మృతి చెందాడు. తల్లికి కనుచూపు కనిపించదు. దీంతో ప్రధానోపాధ్యాయురాలు పల్లెకోన ప్రసన్నతాంజలి, ఉపాధ్యాయులు స్పందించారు. బాధిత కుటుంబానికి సానుభూతి సంతాపం తెలిపి తమ వంతు సహాయంగా 31 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం జరిగిన కార్యక్రమంలో మృతుడు విద్యార్థి పవన్ తల్లికి అందజేశారు. పవన్ మృతి ఉపాధ్యాయులకు సహా విద్యార్థులను తీవ్రంగా కలిచి వేసింది.ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాల నాయకత్వంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి సానుభూతితో ముందుకు వచ్చి పవన్ తల్లికి ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాల తరుపున అందించిన ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి ఉపశమనాన్ని ఇచ్చింది. పవన్ కుటుంబానికి ఉపాధ్యాయులు చూపిన ఈ మానవత్వం, సమాజంలో విద్యావేత్తలు సానుభూతి సేవా భావానికి నిదర్శనంగా నిలిచింది.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**తాళ్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరంలోని పలు ఎరువులదుకాణాల్లో జిల్లావిజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్,వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించారు.దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. స్టాక్ వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అధిక ధరలకు ఎరువుల విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో విజిలెన్స్ సీఐ ఎన్.రాఘవరావు, మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద్‌రావు, ఏవో కే.శివ నాగ ప్రసాద్, సిబ్బంది రవి కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

## అనంతపురంలో సూపర్‌సిక్స్ సూపర్ హిట్ సభ బ్లాక్ బస్టర్

### - ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం

### - సభ విజయవంతం కృషి చేసిన నేతలందరికి అభినందనలు

### - డిప్యూటీసీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
అనంతపురంలో నిర్వహించిన సూపర్‌సిక్స్ సూపర్ హిట్ సభ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అక్కా చెల్లెమ్మల కోసం దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలను కలిపి రైతులకు సంవత్సరానికి రూ.20వేలు అందించడం ద్వారా రైతులకు అండగా నిలిచామన్నారు. తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి లక్షలాది ఆడబిడ్డలకు, కార్మిక మహిళలకు ఊరట కల్పించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. రాబోయే దసరా పండుగ నుండి ఆటో సోదరులందరికి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తున్నట్లు వెల్లడించారు.

**డిప్యూటీ సీఎంకు స్వాగతం :**
అనంతపురం సభలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యతో కలిసి హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఘన స్వాగతం పలికారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

### - హెల్మెట్ రక్షణ కవచంలా పని చేస్తుంది - ఎస్సై మాధవరావు

**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్సై కే.మాధవరావు అన్నారు. కనిగిరి- వేములపాడు అడ్డరోడ్డు వద్ద విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా బుధవారం వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ రక్షణ కవచంగా పని చేసి రోడ్డు ప్రమాదాల సందర్భంలో వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని ఆయన చెప్పారు. రోడ్డు నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచన, సలహాలను అనుసరిస్తూ సురక్షిత ప్రయాణం చేసి క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలని ఎస్సై వాహనదారులను , ప్రయాణికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి ఆర్టీసీ డిపో అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరం

**- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**




**కనిగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణ ఆర్టీసీ డిపో అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. బుధవారం కనిగిరి ఆర్టీసీ డిపోను పరిశీలించడానికి ప్రజా రవాణా శాఖ కమీషనర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ సీహెచ్ ద్వారక తిరుమలరావు, నెల్లూరు జోనల్‌చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కనిగిరి డిపో రాష్ట్రంలో ఆదాయాన్ని సమృద్ధిగా రాబట్టే డిపోలలో అగ్రగామిగా ఉన్నప్పటికి సదుపాయాల లోపంతో వెనుకబడిందని ఆయన గుర్తు చేశారు. డిపో గ్యారేజి ప్రాంగణాన్ని సిమెంట్ కాంక్రీటుతో అభివృద్ధి చేయాలని, అలాగే తిరుపతి, శ్రీశైలం వంటి యాత్ర ప్రదేశాలకు ప్రత్యేక బస్సులు నడిపి ఆదాయాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమీషనర్ ద్వారక తిరుమలరావు కనిగిరి డిపో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భూసార పరీక్షలతోనే పంటల రక్షణ

**- నానో, సేంద్రియ ఎరువులదే భవిష్యత్**



**కనిగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కనిగిరి మండలం పునుగోడు గ్రామంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం - నానో ఎరువులను వాడదాం అనే రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ యార్డు చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, కనిగిరి ఆర్డీఓ కేశ వర్ధన్‌రెడ్డి, మండల తహసీల్దార్ ఆకుల వెంకట రవికుమార్, వ్యవసాయశాఖ ఏడీ జైనులబ్దిన్, తెలుగుదేశం మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకున్న తర్వాతే ఎరువుల వినియోగం చేయాలని రైతులకు సూచించారు. రసాయన ఎరువుల అధిక వాడకం భూమి ఉరుకుతనాన్ని తగ్గిస్తుందని హెచ్చరిస్తూ సేంద్రియ,నానో ఎరువుల వాడకం ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమని, పర్యావరణానికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా రైతుల్లో రసాయన ఎరువుల వద్దు- సేంద్రియ ఎరువుల ముద్దు అనే నినాదం ప్రతిధ్వనించింది.

## రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



**పామూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్రహాం లింకన్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని బొట్లగూడూరు రైతు భరోసా కేంద్రంలో ప్రత్యేక మండల అధికారి పి.నారాయణ ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడడం వలన సారవంతమైన భూమి సాగుకు పనికి రాకుండా పోతుందని పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని నానో ఎరువుల వాడకాన్ని అవలంబించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంగల తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుస్మిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి





**ముండ్లమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనుల్లో పురోగతి చూపడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, డ్వామా అధికారులను ఆదేశించారు. బుధవారం ముండ్లమూరు మండలం, సింగన్నపాలెం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతలను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత లబ్ధిదారులు కందిమళ్ల రాంబాబుతో మాట్లాడి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆరాతీయగా, సంబంధిత పారిశుధ్య విధులు నిర్వర్తించడం లేదని గ్రామస్తులు జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, సింగన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్లపాటి వెంకటేశ్వర్లుకు చెందిన వరి పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు. యూరియా సక్రమంగా అందుతుందా, ఎకరాకు ఎంత యూరియా వాడుతున్నారు. గ్రామంలోని గ్రామ రైతు సేవా కేంద్రంలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వచ్చి వ్యవసాయ సాగుకు సంబంధించిన సూచనలు ఇస్తున్నారా లేదా ఎకరాకు ఎంత దిగుబడి వస్తుంది. ఎకరాకు ఎంత ఆదాయం వస్తుంది, ప్రకృతి వ్యవసాయ విధానం ఎందుకు చేపట్టడం లేదు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ రైతును అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు 30 వేల వరకు ఖర్చు అవుతుందని, ఖర్చులు పోనూ ఎకరాకు సుమారు 10 వేల వరకు ఆదాయం వస్తుందని, యూరియా సరఫరాలో ఇబ్బందులు లేవని రైతు, కలెక్టర్‌కు వివరించారు. ఈ ప్రాంతంలో ఈ సీజన్లో చాలా మంది రైతులు వరి సాగుకు బదులు మొక్క జొన్న సాగులో కొంత మేర ఆదాయం ఎక్కువగా ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సింగన్నపాలెం గ్రామానికి సంబంధించిన పొలాలు దోనకొండమండలం, పోతవరం, సింగన్నపాలెం మూడు గ్రామాల పరిధిలో విస్తరించి ఉన్నాయని, ఈ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటు చేస్తే సాగు నీటికి ఇబ్బంది ఉండదని ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస రావు, మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, దర్శి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డీపీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ,ముండ్లమూరుపీఓ వెంకటరావు,వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూకసానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**దర్శి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డవలప్‌మెంట్ చైర్మన్,ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లోని హరిత రిసార్ట్స్‌లో బాలాజీని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు బాశం పిచ్చయ్య, అంబటి గోవిందరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటీఎఫ్ నిరసన వారంను జయప్రదం చేయండి



**దర్శి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారం కొరకు ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరసన వారం కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగంగా ఏపీటీఎఫ్ కార్యాలయం నందు మండలశాఖ అధ్యక్షులు తూము శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధనరెడ్డి, ఏపీటీఎఫ్ దర్శి అధ్యక్షులు తూము శ్రీనివాసరావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.కోటేశ్వరరావులు మాట్లాడారు. ఈ సమావేశంలో దర్శి మండల శాఖ సబ్ కమిటీ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు రంగస్వామి, గొరిజాల వేణు, భోగిరెడ్డి శ్రీను, అమరా శ్రీను, సంధు సుదర్శనరెడ్డి, పాణ్యం గోవిందయ్య, నరసింహం, పాణ్యం నజీర్, నాదెండ్ల శ్రీను, ముత్యాల శ్రీను, కంటా శ్రీను, సిహెచ్ రమణయ్య, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత చక్రధర్‌కి ఘన సన్మానం



**దర్శి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

స్థానిక నార్త్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి ప్రస్తుతం ఎర్ర ఓబనపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ మొన్న జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చక్రధర్ సేవలను నార్త్ పాఠశాల పూర్వోపాధ్యాయుల ఎన్.భగవద్గీతాదేవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సులోచన,నాగభూషణం, పి.నారాయణ, ముత్యాల శ్రీను,షేక్ కాశీంవలి, సాహినా బేగం, పాఠశాల విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

## జీసీ,వైపీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఘన విజయం









**కనిగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని జీసీ, వైపీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనపరిచారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం, ఒంగోలు పరిధిలో 2025 ఏప్రిల్ నెలలో నిర్వహించిన, రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు తాజాగా వెలువడగా, ఈ కళాశాల విద్యార్థులు అగ్రస్థానాలు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. విభాగాల వారీగా పది పాయింట్లు గాను వచ్చిన ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. బీఎస్సీ జువాలజీ విభాగానికి చెందిన డోకుపర్తి నాగూర్‌బి 8.96 మార్కులతో ప్రథమ స్థానం సాధించడం జరిగింది. బీఎస్సీ కంప్యూటర్ విభాగానికి చెందిన అంబవరపు శిరీష 8.87 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. బీకాం కంప్యూటర్ అనువర్తనాల విభాగానికి చెందిన ఈర్ల అంజలి 8.46 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. బీఎస్సీ బయాలజీ విభాగానికి చెందిన ఎర్రగుంట్ల మేఘన 8.37 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. బీఎస్సీ అగ్రికల్చర్ విభాగానికి చెందిన షేక్ గుడిపాటి నజ్మా 8.3 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. బీసీఏ కోర్సుకు చెందిన లోక వెంకట సుమశ్రీ8.24 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. బీఏ హిస్టరీ విభాగానికి చెందిన భూమిశెట్టి పనింద్ర కుమార్ 8.28 మార్కులతో ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ ఫలితాలలో అగ్రగాములుగా నిలవడం గర్వకారణం. అధ్యాపకుల కృషి,విద్యార్థుల పట్టుదల కలిసివచ్చి ఈ విజయాలు సాధ్యమయ్యాయి అని పేర్కొన్నారు. అదే విధంగా కరస్పాండెంట్ సుబ్బారావు కూడా విద్యార్థులను అభినందిస్తూ ఇది విద్యార్థుల కష్టపాటు ఫలితం. ఇలాగే భవిష్యత్తులోనూ రాణించి కళాశాలకు మంచి పేరు తేవాలని కోరుకుంటున్నాను అని అభినందించారు. ఈ విజయాలు కనిగిరివిద్యార్థుల ప్రతిభను, కళాశాల విద్యాప్రమాణాలను మరోసారి చాటిచెప్పాయి.

## ఆల్ఫా డిగ్రీ కళాశాల విద్యార్థుల అద్భుత విజయాలు







**కనిగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం, ఒంగోలు పరిధిలో 2025 ఏప్రిల్‌లో నిర్వహించిన రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు ఇటీవల వెలువడగా, ఆల్ఫా డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి అగ్రస్థానాలు సాధించారు. విభాగాల వారీగా 10 పాయింట్లకు గాను సాధించిన ఫలితాలు ఇలా విధంగా ఉన్నాయి. బీఎస్సీ గణిత శాస్త్ర విభాగానికి చెందిన బద్దల రజనీ 9.46 మార్కులతో యూనివర్సిటీ ప్రథమ స్థానం సాధించింది. బీఎస్సీ బొటని విభాగానికి చెందిన దిరిశినాల గీత 9.29 మార్కులతో యూనివర్సిటీ ప్రథమ స్థానం సాధించింది. బీవోక్ వ్యవసాయ విభాగానికి చెందిన ముండ్లపాటి రిషికరాణి 8.67 మార్కులతో యూనివర్సిటీలో ప్రథమ స్థానం సాధించారు. బీ.వోక్ వ్యవసాయ విభాగానికి చెందిన గుండ్లతోటి పావని 8.31 మార్కులతో యూనివర్సిటీలో ద్వితీయ స్థానం సాధించింది. బీఎస్సీ కంప్యూటర్ విభాగానికి చెందిన కుంచాల ప్రశాంతి 9.14 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా ఆల్ఫా డిగ్రీ కళాశాల చైర్మన్ జి.మాలకొండారెడ్డి, ప్రిన్సిపాల్ సమీర్, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి సాధించిన ఈ అద్భుత ఫలితాలు కళాశాలగర్వకారణం. భవిష్యత్తులోనూ ఇలాగే రాణించి కుటుంబాలకు సమాజానికికళాశాలకు మంచి పేరుతేవాలి అని అభినందించారు. ఈ విజయాలు ఆల్ఫాడిగ్రీ కళాశాల ప్రతిష్టను మరింతగా పెంచాయి.



## భూ సమస్య పరిష్కారంపై కలెక్టర్‌కు వినతి



**ముండ్లమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం పర్యటనకు వచ్చిన ప్రకాశం జిల్లా కలెక్టర్ మండలంలోని కెల్లంపల్లి భూ సమస్యపై కలెక్టర్‌కి అర్జీ ఇచ్చిన సీపీఎం నాయకులు కెల్లంపల్లిలో అడవి పోరంబోకు భూమి 1990లో అప్పటి కలెక్టర్ తహసీల్దార్ విజయరావు ద్వారా 7 మందికి పట్టాలిచ్చారు. ఆ పట్టాలను అడ్డుపెట్టుకుని 12 పేర్లతో ఆన్‌లైన్ చేయించుకుని వాస్తవ పట్టాదారులను భూమిలోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకొని మా భూములకు రక్షణ కల్పించాలని వల్లెపు నాగాజు, రవి, నరసింహ, అంజమ్మలు కలెక్టర్ తమీమ్ అన్సారియాకి అర్జీ ఇచ్చిన వారు విచారించి న్యాయం చేస్తామని కలెక్టర్ వివరించడం జరిగింది.

## స్కీమ్ వర్కర్స్ వేతనాలు పెంచాలి



**ముండ్లమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

సీఐటీయు ముండ్లమూరు మండల మహాసభ ఎం.అజిత అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లాకార్యదర్శి రమేష్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్స్ 26000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బోడపాటి హనుమంతరావు మాట్లాడుతూ ఎప్పుడో సాధించుకున్న 8 గంటలకు బదులు 10 గంటలు 12 గంటలు పని చేయాలని చేసే పట్టాలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ,ఆశా మధ్యాహ్న భోజనం కార్మికులు వీరప పాల్గొన్నారు. నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కత్తి తిరుపతమ్మ, కన్వీనర్‌గా ఎం.జ్యోతి, ఎం.అజిత, టి.రేణుక, నేరెళ్ల నిర్మల, హెన్సన్ రాజ్యం, పి.జ్యోతి, టి.రేణుక, డి.నాగమణి, జె.రామాంజనేయులు, పి.సలోన్ ఎన్నికయ్యారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా వినియోగం, లభ్యతపై మండల స్థాయిలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూరియాను వ్యవసాయానికి మాత్రమే వినియోగించాలని, పరిశ్రమల అవసరాలకు ఉపయోగించకూడదని తెలిపారు. యూరియాను వివిధ పంటలకు శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే వేసుకోవాలని, ఎక్కువగా వేయుట వలన త్వరగా చీడపీడలు ఆశిస్తాయని తెలియజేశారు. మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయనిక ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు. అధికంగా ఎరువులు పురుగు మందులు వాడిన పంటను ఆహారంగా తీసుకోవడం మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలియజేశారు. రైతులకు ప్రస్తుతం ఎంత యూరియా అవసరమో అంత మాత్రమే తీసుకోవాలని పంట మధ్యలో, చివరిలో వేసేదానికి అప్పుడు తీసుకోవాలని తెలియజేశారు. సాధారణంగా వేసే గుళిక యూరియాకి బదులుగా నానో యూరియా వాడాలని తెలియజేశారు. మండలంలో 10 సొసైటీలు, 19 రైతు సేవా కేంద్రాల ద్వారా రబీకి సంబంధించిన ఎరువులను సరఫరా చేస్తామని, ఎరువులకు ఎటువంటి కొరత రాలేదని తెలియజేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేళ్ల రవికుమార్, మండల వ్యవసాయాధికారి పి.వెంకటరావు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మందుబాబులకు, ఆకతాయిలకు అడ్డాగా మారిన చిల్డ్రన్స్ పార్క్



**గిద్దలూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద చిన్నారుల వినోదం కోసం సుమారు రూ.11లక్షల వ్యయంతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్ ఇప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. పిల్లలు ఆడుకోవాల్సిన ఈ పార్క్ రాత్రి వేళల్లో మద్యం మత్తులో మునిగే మందుబాబులకు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. పార్క్‌లో బహిరంగంగా మద్యం సేవించి మద్యంబాటిళ్ళు పగలగొట్టడం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వలన చుట్టుపక్కల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాసంఘాల నాయకుడు టి ఆవులయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజల నగదుతో నిర్మించిన ఈ పార్క్ పిల్లలకు వినోదం కలిగించాల్సింది పోయి ఆకతాయిలకు ఆశ్రయంగా మారిందని స్థానికులు రాత్రివేళ స్థానికులు బయటకు రావడానికి భయపడుతున్నారని అన్నారు. ఇది అత్యంత దారుణమైన పరిస్థితి అని ఇప్పటికైనా అధికారులు ముందుకు వచ్చి పార్క్‌లో భద్రతా చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది అని తెలిపారు. పిల్లల కోసం నిర్మించిన పార్క్‌ను తిరిగి చిన్నారుల ఆటవేదికగా మార్చాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**




**ముండ్లమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగలుకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగుల రిజిస్ట్రేషన్ రికార్డ్స్‌ను, క్యాజువాలిటీ రూములను, మెడిసన్ స్టోరేజి విభాగాలను ల్యాబ్ తదితర విభాగాలను సందర్శించి సంబంధిత రిజిస్టర్స్ క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజుల్లో ఎన్ని ఫీవర్ కేసులు నమోదు అయ్యాయి, నమోదు అయిన ఫీవర్ కేసులలో ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 9వ తేదీన 10 ఫీవర్ కేసులు రాగా అందులో 8 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యులు, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రతి ఫీవర్ కేసును క్షుణ్ణంగా పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్, వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా సుపత్రికి వచ్చిన ఓగులతో మాట్లాడుతూ అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పేద ప్రజల ఆరోగ్యం చాలా కీలకమని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని,నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఈ ఏదైనా గ్రామం నుండి ఎక్కువ మంది ఫీవర్‌తో బాధపడుతూ పీహెచ్‌సీకి వచ్చినట్లయితే ఆ గ్రామానినవైద్యులు సందర్శించి పరిశీలించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు,డీపీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుస్మిత, వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ ఆనంద్ సత్యపాల్**

**- చీరాల మెప్మా కార్యాలయాన్ని సందర్శించిన నూతన పీడీ ఆనంద్**

**- మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం**



**చీరాల టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ డ్వాక్రా రుణాల ద్వారా వారిని ఎంతోఆర్థికంగా అభివృద్ధి చేస్తుందని ప్రభుత్వ పథకాలు అన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ డి.ఆనంద్‌సత్యపాల్ అన్నారు. బుధవారం బాపట్ల జిల్లా నూతనంగా నియమితులైన మెప్మా ప్రాజెక్టుడైరక్టర్ డి.ఆనంద్ సత్యపాల్ చీరాల పురపాలక సంఘంలోని మెప్మా కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా సిబ్బంది పరిచయం అనంతరం ప్రాజెక్టు లక్ష్యాలను సమగ్రసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జీవనోపాధుల పెంపుదలకు సంబంధించిన 220 మంది ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి కొత్త యూనిట్లు ఏర్పాటు చేయించి, వారికి సుస్థిరమైన జీవనోపాధులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజలకు డిజిటల్ సేవలు ప్రజలకు డిజిటల్ సౌకర్యాలు చేరువయ్యేలా డీజీ లక్ష్మీల ద్వారా స్థానిక ప్రాంతాలలో కియోస్క్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో సూర్యఘర్ పథకం ప్రయోజనాలు లబ్ధిదారులకు త్వరగా అవగాహన కల్పించి, సోలార్ ప్యానెల్స్‌ను రుణాల ద్వారా అందజేసే ప్రయోజనం చేకూర్చాలని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా మహిళా సంఘాల సాధికారిత మహిళా సంఘ సభ్యులకు ర్యాపిడో ఆటోలు, బైకులు రుణాలరూపంలో అందజేసి ఆర్థికంగా బలోపేతంచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఎం కొండయ్య,సీఓలురత్నకుమారి , సుబ్బారావు,శేషరత్నం,సతీష్,డిఈఓఅనిల్ కుమార్,ఆర్పీవిజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బోయినవారిపాలెం, తోటవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**వేటపాలెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని బోయినవారిపాలెం, తోటవారి పాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి నిర్మలదేవి మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాడుమడుల దశలో ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దీని కొరకు ఎకరాకు సరిపోవు నారుమడికి ఒక టన్ను పశువుల ఎరువు వాడినట్లయితే పోషక లోపాలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ జ్యోతి, మనిషాలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టార్గెట్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన గురుకుల విద్యార్థులు



**వేటపాలెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండ జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలుర గిరిజన గురుకుల పాఠశాల చీరాల విద్యార్థులు కే.విశ్వనాథ్, కే.జాన్ వెస్లీ, కే.ప్రభు, వై.చరణ్ తేజలు రాష్ట్రస్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభ కనపరిచి సెప్టెంబర్ 13,14వ తేదీల్లో విశాఖపట్నం జిల్లాలో జరుగు 3వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనుటకు అర్హత సాధించారని ప్రకాశం జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ షేక్ మునీర్ తెలియజేశారు. విద్యార్థులను పాఠశాల పీఈటీ రాజును పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడి వీరయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## సెయింట్ ఆన్స్‌లో మైక్రోసాఫ్ట్ పవర్ బీఐపై వర్క్ షాపు



**వేటపాలెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

వేటపాలెం మండలంలోని సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో మైక్రోసాఫ్ట్ పవర్ బీఐపై ఒక రోజు వర్క్ షాపును మంగళవారం నిర్వహించినట్లు కళాశాల కార్యదర్శివనమారామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణ రావు తెలిపారు. బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ డేటా సైన్స్ విభాగ విద్యార్థులకు మైక్రో సాఫ్ట్ పవర్ బీఐపై ఒక రోజు వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్‌బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును డేటావ్యాలి, విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సీఎస్ఈ డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే.సుబ్బారావు తెలిపారు. ఈ వర్క్ సాపుకు డేటావ్యాలి, విజయవాడ ఎన్ గణేష్‌రెడ్డి విచ్చేసి మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ పై విద్యార్థులకు అవగాహన కల్పించి డాష్ బోర్డులను తయారు చేయటంపై శిక్షణ ఇచ్చారు. డేటా అనలిస్ట్‌గా తమ కెరియర్‌ను ప్రారంభించి తక్కువ కాలంలోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. పవర్ బీఐ పై విద్యార్థులకు గల సందేహాలను నివృత్తి చేశారు.

## కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయానికి ఫ్యాన్లు, ఛార్జింగ్ బల్బులు అందజేసిన ఎస్సై



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

సీఎస్‌పురం మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఏడు ఫ్యాన్లు, పది ఛార్జింగ్ బల్బులు అందజేసిన సీఎస్‌పురం మండలం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు నాయక్. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ఎస్సై మాట్లాడుతూ భాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నిరసన వారం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి


**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నేటి నుండి మండల, పాత తాలూకా జిల్లా కేంద్రాల్లో తలపెట్టిన నిరసన వారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జేవీఆర్ కోరారు. పెండింగ్ సమస్యల సాధనే ధ్యేయంగా నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నల్ల బ్యాడ్జీలతో పాఠశాల విధులకు హాజరు అవ్వాలని,అలాగే ప్రతి రోజు నిరసన వారానికి సంబంధించిన కార్యక్రమాలను అమలుపరిచి జయప్రదం చేయాలని కోరారు.

11-9Pg5 9th_11-9Pg5.qxd 9/10/2025 11:01 PM Page 1




# నేపాల్ హింసలో చిక్కుకున్న భారత్ వాలీబాల్ క్రీడాకారిణి



**ఖాట్మండు, సెప్టెంబరు 10:** నేపాల్‌లో జెన్‌జడ్ నిరసనలు హింసకు దారితీశాయి. పొఖారా ప్రాంతంలోని ఓ హోటల్‌పై కూడా నిరసనకారులు దాడి చేశారు. దాంతో ఆ హోటల్‌లో బస చేస్తున్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ సాయం కోసం అర్థించారు. భారత ప్రభుత్వం తనకు సాయం చేయాలని ఓ వీడియోలో మొరపెట్టుకున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'నా పేరు ఉపాసన గిల్. వాలీబాల్ లీగ్ కోసం నేపాల్‌కు వచ్చాను. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెంట పడ్డారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవు. రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తు న్నాయి. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగల బెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు చాలామంది సాయం కోసం ఎదురుచూస్తున్నారు' అని గిల్ ఆ వీడియోలో ఆవేదనచెందారు. ఇప్పటికే నేపాల్‌లో ఉన్న భారతీ యులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. కాగా నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు.

# డెంగ్యూ కేసులు 76% పెరిగే ముప్పు




## ఎన్.పినాస్ అధ్యయన వేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవాళి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని తాజా అధ్యయనం హెచ్చరించింది. వాతావరణ మార్పుల కారణంగా 2050 నాటికి ఆసియా, అమెరికా ఖండాల్లోని అనేక దేశాల్లో డెంగీ కేసుల సంఖ్య ఏకంగా 76 శాతం వరకు పెరిగే ప్రమాదం ఉందని అమెరికా శాస్త్రవేత్తలు తేల్చారు. వాతావరణ మార్పులకూ, డెంగీ వ్యాప్తికీ మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఈ అధ్యయనం స్పష్టంగా చెప్పింది. వాషింగ్టన్, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలతో పాటు అమెరికా జాతీయ ఆర్థిక పరిశోధన బ్యూరోకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేపట్టారు. వారి విశ్లేషణ ప్రకారం, ఇది కేవలం భవిష్యత్తు ముప్పు మాత్రమే కాదు. ఇప్పటికే 1995 నుంచి 2014 మధ్యకాలంలో నమోదైన డెంగీ కేసుల్లో 18 శాతం పెరుగుదలకు వాతావరణ మార్పులే కారణమని తేలింది. దీనివల్ల ఏటా సగటున 46 లక్షల మంది అదనంగా డెంగీ బారిన పడుతున్నారని అంచనా వేశారు. డెంగీ వైరస్‌ను వ్యాపింపజేసే దోమలు వృద్ధి చెందడానికి, వ్యాధి వ్యాప్తికి సుమారు 27.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అత్యంత అనుకూలంగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం చల్లగా ఉన్న ప్రాంతాలు వేడెక్కుతున్న కొద్దీ అక్కడ డెంగీ వ్యాప్తి ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉంది. మెక్సికో, పెరూ, బ్రెజిల్ వంటి దేశాల్లోని అధిక జనాభా కలిగిన చల్లని ప్రాంతాల్లో కేసుల సంఖ్య భారీగా పెరగవచ్చని అంచనా వేశారు. ఉష్ణోగ్రత ప్రభావం మేం ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా ఉంది. ఉష్ణోగ్రతలో చిన్న మార్పు కూడా డెంగీ వ్యాప్తిపై పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని మనం ఇప్పటికే చూస్తున్నామని శాస్త్రవేత్తల బృందానికి నేతృత్వం వహించిన వాషింగ్టన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరిస్సా చైల్డ్స్ తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల స్థాయిని బట్టి 2050 నాటికి డెంగీ కేసులు 49 నుంచి 76 శాతం వరకు పెరగవచ్చని ఈ అధ్యయనం హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో కేసుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం కూడా ఉందని, దీనివల్ల దాదాపు 26 కోట్ల మంది ప్రజలు ప్రమాదంలో పడతారని పేర్కొంది. వాతావరణ మార్పులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం, దోమల నియంత్రణ, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, కొత్త డెంగీ వ్యాక్సిన్లను అందుబాటులోకి తేవడం వంటి చర్యల ద్వారా ఈ ముప్పును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ అధ్యయన వివరాలు ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



## విశ్రాంతి లేకుండా ఎన్నికల కోసం పనిచేయాలి

### పార్టీ కేడర్‌తో సిఎం స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 10:** అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేవరకూ 'విశ్రాంతి' అనే మాట మరిచి, పార్టీ కోసం ముమ్మరంగా ప్రచారం చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కార్యదర్శులకు డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన పిలుపునిచ్చారు. తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కార్యదర్శులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ పదేళ్ల అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో పాతాళానికి చేరుకున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వం విజయం సాధించిందని, గడిచిన నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 11.19 శాతానికి పెరిగిందని, రాష్ట్రాన్ని పారిశ్రామికపరంగా అభివృద్ధి చేసే దిశగా ఇటీవల తాను జరిపిన జర్మనీ, ఇంగ్లండ్ దేశాల పర్యటలో భారీగా పారిశ్రామిక పెట్టుబడులను సమీకరించానని చెప్పారు. విదేశీ పర్యటనలో రూ.15,516 కోట్ల పెట్టుబడులు సమీకరించడంతో పర్యటన 'సూపర్ హిట్' అయ్యిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ట్రిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలంటే పెట్టుబడుల సమీకరణ, విదేశీ పర్యటనలు చాలవని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగానే జూలై 3న 'ఏకతాటిపై తమిళనాడు' అనే ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ జిల్లా కార్యదర్శులు, నగర, పట్టణ శాఖ కార్యదర్శులే కాకుండా పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ ఇన్‌ఛార్జులు 'విశ్రాంతి' అనే మాటే మరచిపోవాలని, నిద్రాహారాలు కూడా పట్టించుకోకుండా పార్టీ అభ్యర్థులు, కూటమి అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15న అన్నాదురై జయంతి సందర్భంగా 68 వేల పోలింగ్ కేంద్రాల ఇన్‌ఛార్జులు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, కూటమి అభ్యర్థుల విజయానికి పాటుపడతామని శపథం చేయాలన్నారు. అన్నాదురై జయంతి వేడుకలు తర్వాత సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

# మీడియా మీట్‌లోనే కుప్పకూలిన ఆరోగ్యమంత్రి

**స్టాక్‌హోమ్, సెప్టెంబరు 10:** స్వీడన్ కొత్త ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎలిసబెత్ లాన్ ఆ పదవిలో చేరిన కొద్ది గంటల్లోనే అనారోగ్యానికి గురయ్యారు. ముఖ్యంగా మీడియా సమావేశంలో స్టేజ్ మీదే కుప్పకూలిపోయారు. 48 ఏళ్ల వయస్సు కల్గిన ఆమె స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్, క్రిస్టియన్ డెమోక్రాట్స్ పార్టీ నాయకురాలు ఎబ్బా బుష్‌తో కలిసి పాత్రికేయుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ముఖ్యంగా ఆ వీడియోల్లో లాన్ ఒక అధికారి మాట్లాడుతున్న మాటలను శ్రద్ధగా వింటూ ఒక్కసారిగా ముందుకు పడిపోయారు. తన ముందుకు మైక్ స్టాండ్ ఉండగా దాని మీద నుంచే కింద పడ్డారు. ఈ విషయం గుర్తించిన ఎబ్బా బుష్ వెంటనే లాన్ వద్దకు పరుగెత్తి ఆమెను వెనక్కి తిప్పడానికి సహాయం చేశారు. ఆలోపే ఇతర అధికారులు, పాత్రికేయులు ఆమె చుట్టూ చేరి సహాయం అందించడానికి ప్రయత్నించారు. కానీ అప్పటికే లాన్ స్పృహ కోల్పోయి ఉండగా వెంటనే సిబ్బంది ఆమె ముఖంపై నీళ్లు చల్లారు. ఆ తర్వాత కాసేపటికే ఆమెకు స్పృహ రాగా తనకేమీ కాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఘటన జరిగిన కాసేపటికే ఎలిసబెత్ లాన్ తిరిగి మీడియా సమావేశానికి వచ్చారు. తనకేమీ కాలేదని, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినప్పుడు తనకిలా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే కళ్లు తిరిగి పడిపోవడం వల్ల తనకు ఎలాంటి గాయాలు కూడా కాలేదని ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నాని స్పష్టం చేశారు. ప్రశ్నలుసమాధానాల సెషన్‌ను కూడా రద్దు చేశారు. మాజీ మంత్రి అక్కో అంకర్‌బెర్గ్ జోహాన్సన్ రాజీనామా చేయగా లాన్ ఆరోగ్య మంత్రిగా నియమితులు అయ్యారు. జోహాన్సన్ మూడు సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. 1986లో స్వీడిష్ క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీతో తన వృత్తిని ప్రారంభించారు. ఎలిసబెత్ లాన్ క్రిస్టియన్ డెమోక్రాట్స్ పార్టీలో చాలా కాలం నుంచి సభ్యురాలిగా ఉన్నారు. ఆమె ఇంతకు ముందు 2019 నుంచి గోటెన్‌బర్గ్‌లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. అలాగే ఆమె శాంతి, అభివృద్ధి అధ్యయనాలు, రాజకీయ శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేశారు. అంతేకాకుండా ఆమె



క్యాబినెట్ ఆఫీస్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా కూడా పని చేసి..ఆరోగ్య సంరక్షణ బాధ్యత విచారణలో పాల్గొన్నారు. ఈ సంఘటనలు ప్రజారోగ్య సంరక్షణపై, అలాగే ప్రజా నాయకుల ఒత్తిడితో కూడిన పని వాతావరణంపై చర్చకు దారితీస్తున్నాయి.

ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజా నాయకులకు పని ఒత్తిడి తగ్గించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వాలు మరింత శ్రద్ధ వహించాలని అంటున్నారు.

# భారత్, చైనాలపై 100% సుంకాలు వేయండి

## ఇయూ దేశాలపై ట్రంప్ ఒత్తిడి



**వాషింగ్టన్, సెప్టెంబరు 10:** భారత్,చైనాలపై నూరుశాతంసుంకాలు విదించాలని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ యూరోపియన్ కూటమి దేశాలను డిమాండ్‌చేస్తున్నారు. దీనివల్ల రష్యా ఉక్రెన్‌పై చేస్తున్న యుద్ధాన్ని నివారించగలుగుతామని చెపుతున్నారు. ఈ రెండుదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు వేయాలని ఈయూను కోరారు. రష్యాపై ఆంక్షలు విదించే అంశానికి సంబంధించి సీనియర్ అమెరికన్ ఈయూ అధికారులు వాషింగ్టన్‌లో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఈయూ అధికారులతో ట్రంప్ కాన్ఫరెన్స్‌కాల్‌లో మాట్లాడి రష్యాపై ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు భారత్, రష్యాలపై 100శాతం సుంకాలు వేయాలని కోరారు. చమురు కొనుగోలు చేయడం నిలిపివేస్తామనేవరకూ ఈ ట్యారిఫ్‌లను కొనసాగించాలన్నారు. మేం ఇలాచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ యూరోపియన్ భాగస్వాములతోకలిసి ముందుకు వస్తేనే దీన్ని అమలుచేయగలుగుతామని యుఎస్ అధికారి ఒకరు అన్నారు. అమెరికా సూచనలు అమలుచేసేందుకు తాము సిద్ధమేనని ఈయూ అధికారులు చెప్పినట్లు అమెరికా అధికారులు ప్రస్తావిస్తున్నారు. ఉక్రెయిన్‌లో సత్వరమే శాంతిని నెలకొల్పాలనిఈయూ కూడా భావిస్తోందని, ఈక్రమంలో రష్యాపై ఒత్తిడి అనివార్యమని ట్రంప్ అన్నారు. అయితే భారత్ చైనాలపై ఆంక్షలు విధిస్తే ఎదురయ్యే పరిణామాలపై వారు చర్చలుజరుపుతూన్నరు.రష్యానుంచి చమురు కొనుగోలుచేస్తుండటంపై భారత్,చైనాలపై ట్రంప్ కొన్నిరోజులుగా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు.ఎస్సీఓ సదస్సుకు భారత ప్రధానిమోడీచైనాలోపర్యటించిన సందర్భంగా చైనా, రష్యా, భారత్ అగ్రనేతల ముచ్చట్లు ట్రంప్‌తో పాటు అమెరికన్లను కూడా కలవరపరిచాయి. భారత్‌తో నెలకొన్న వాణిజ్య అడ్డంకులు తొలగించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలో పోస్టుపెట్టారు. ప్రధానిమోడీతో చర్చించేందుకు తాను ఎదురుచూస్తున్నానని ఆ పోస్టులో పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో వెల్లువెత్తిన నిరసనలు

## బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహం




**ప్యారిస్,సెప్టెంబరు 10:** రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఫ్రాన్స్‌లో తాజాగా భారీ ఎత్తున నిరసనలు చెలరేగాయి. ఫ్రాన్స్ ప్రభుత్వం తెచ్చిన బడ్జెట్ ప్రతిపాదనలను వ్యతిరేకంగా వేలాది మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. బ్లాక్ ఎవ్రీథింగ్ పేరుతో పెద్ద ఎత్తున వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్థిక, రాజకీయ సంక్షోభం, సమాజంలో నెలకొన్న అశాంతి కారణంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది స్థానికులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పారిస్ సహా ప్రధాన నగరాల్లో నిరసనకారులు రోడ్లను దిగ్బంధించారు. వాహనాలకు నిప్పు పెట్టారు. పశ్చిమ నగరమైన రెన్నెస్‌లో నిరసనకారులు ఓ బస్సును తగలబెట్టారు. రంగంలోకి దిగిన అధికారులు ఆందోళనకారులను అడ్డుకునేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటి వరకూ దాదాపు 200 మందిని అరెస్ట్ చేసినట్లు అంతర్గత మంత్రి బ్రూనో రిటైల్లూ ప్రకటించారు. అంతేకాదు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలను మోహరించినట్లు చెప్పారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మరోవైపు ఫ్రాన్స్ నూతన ప్రధానిగా సెబాస్టియన్ లెకోర్నూ నియమితులైన విషయం తెలిసిందే. విశ్వాసపరీక్షలో ప్రధాని బేరో ఓటమిపాలవటంతో రక్షణమంత్రిని కొత్త ప్రధానిగా ఎంపికచేశారు. ఏడాది వ్యవధిలో ఫ్రాన్స్‌లో ప్రధానిగా బాధ్యత చేపట్టిన నాలుగో వ్యక్తిగా లెకోర్నూ నిలిచారు. అంతకుముందు బేరో ప్రతిపాదించిన విశ్వాస పరీక్షలో ఆయనకు వ్యతిరేకంగా 364 ఓట్లు, అనుకూలంగా 194 ఓట్లు వచ్చాయి.

# సహస్ర సీమాదళ్ భద్రతలో నేపాల్ సరిహద్దులు

**డెహ్రాడూన్, సెప్టెంబరు 10:** నేపాల్‌లో చెలరేగుతున్న జన్‌జడ్ నిరసనలను నిశితంగా పరిశీలిస్తున్న భారత్ అప్రమత్తమైంది నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్ సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరి జిల్లాలోని గౌరిఫంటా సరిహద్దు వద్ద భద్రతా దళాలు పోలీసు పోర్టును ఏర్పాటు చేశారు. నేపాలీ పౌరులను భారత భూభాగంలోకి అనుమ తించడం లేదు. అయితే, పొరుగు దేశంలోని భారతీయుల్ని మాత్రం స్వదేశంలోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా నేపాల్ కూడా భారతీయుల్ని తమ భూభాగంలోకి అనుమతించడం లేదు. సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి.

# కెనడాకంటే జర్మనీ వైపు ఫోకస్ పెంచిన భారతీయ విద్యార్థులు

## వీసా నిబంధనలు కఠినతరం కావడమే కారణం

**టొరంటో, సెప్టెంబరు 10:** దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధమైన అత్యంత నిర్బంధ వీసా విధానాలను కెనడా ప్రస్తుతం అమలు చేస్తోంది. దీంతో 2025 విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు దాదాపు 80 శాతం మంది భారతీయ విద్యార్థుల దరఖాస్తులను తిరస్కరించింది. కెనడా తిరస్కరణలతో ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని దేశాల విద్యార్థులపై ప్రభావం పడింది. దీంతో వారు ఇతర దేశాల్లోని ప్రముఖ యూనివర్సిటీలు, కాలేజీల్లో చేరడం మొదలుపెట్టారు. అక్కడ విదేశీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిగత భద్రత లభిస్తుంది. 2023 నుంచి కెనడా ప్రభుత్వం కఠినమైన స్టూడెంట్ వీసా నిబంధనలు, అడ్మిషన్ విధి విధానాలను అమల్లోకి తెచ్చింది. అయినప్పటికీ ఏటా ఎంతోమంది భారతీయ విద్యార్థులు కెనడా వీసాల కోసం అప్లై చేస్తున్నారు. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందాలనే లక్ష్యంతో భాషా పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఇందుకోసం వివిధ ప్రిపరేషన్ కోర్సులు చేస్తున్నారు. ఈక్రమంలో ఎంతో డబ్బును ఖర్చు చేస్తున్నారు. అయినా కెనడా విద్యాసంస్థల్లో ప్రవేశాలు రాకపోవడంతో ఎంతోమంది భారతీయ విద్యార్థులు ఇతర దేశాల విద్యాసంస్థలను అన్వేషిస్తున్నారు. కెనడా యూనివర్సిటీల్లో చేరాలని భావించే విదేశీ విద్యార్థులు చూపించాల్సిన బ్యాంకు బ్యాలెన్స్ మొత్తాన్ని పెంచారు. ఇప్పుడు భారతీయ విద్యార్థులు ఇందుకోసం ఏకంగా రూ.12.73 లక్షలు చూపించాల్సి వస్తోంది. కఠినమైన భాషా పరీక్షలను సైతం రాయాల్సి వస్తోంది. భారతీయ విద్యార్థులు చదువుకుంటూ, పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకునే మార్గాలపైనా పరిమితులను విధించారు. భారత్, చైనా వంటి దేశాల విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే 'స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్' వ్యవస్థను సైతం కెనడా మూసివేసింది. 2024లో ఉన్నత విద్య కోసం భారతీయ విద్యార్థులు ఆసక్తి చూపిన గమ్యస్థానంగా జర్మనీనిలుస్తోంది. భారతీయ విద్యార్థుల్లో 31శాతం మంది జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. కెనడాలో చదవాలని కోరుకునే మనదేశ స్టూడెంట్స్ సంఖ్య రెండేళ్ల వ్యవధిలో 18 శాతం నుంచి 9 శాతానికి తగ్గిపోయింది విదేశీ విద్యార్థుల ట్యూషన్ ఫీజులపైనే ఆధారపడి నడుస్తున్న కెనడాలోని విశ్వవిద్యాలయాలు, కాలేజీల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. కొన్నింటిని పెద్ద యూనివర్సిటీల్లో విలీనం చేస్తున్నారు. ఇంకొన్ని మూసివేత ముప్పును ఎదుర్కొంటున్నాయి. అక్కడి ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. జర్మనీ యూనివర్సిటీలు, కాలేజీలకు సరిపడా ప్రభుత్వ నిధులు అందుతున్నాయి. విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను జర్మనీ సర్కారు ప్రోత్సహిస్తోంది. ఆంగ్ల భాష వచ్చిన భారతీయ విద్యార్థులకు సులభంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు.



# 'పిండ ప్రదానం'పైనా బీహార్ ఎన్నికల రాజకీయాలు!

**గయా, సెప్టెంబర్ 10 :** బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పితృదేవతలకి సమర్పించే పిండ ప్రదానం మీద కూడా రాజకీయాలు నడుస్తున్నాయి. ఇదే అంశాన్ని విమర్శనాస్త్రంగా చేసుకుని బీహార్‌లోని రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలకు దిగారు. ప్రధాని మోదీ గయాలో తన మాతృమూర్తికి చేయదల్చిన 'పిండ ప్రదానం' కార్యక్రమం మీద లాలూ యాదవ్ విమర్శలు గుప్పించారు. జనతా దళ్‌యునైటెడ్ అధ్యక్షుడు నీతీష్ కుమార్ రాజకీయ జీవితానికి 'పిండ ప్రదానం' చేయడానికి ఉద్దేశించిందంటూ లాలూ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బీహార్ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. కాగా, ప్రధాని నరేంద్రమోదీ తన పుట్టిన రోజైన సెప్టెంబర్ 17వ తేదీన తల్లి దివంగత మీరాబెన్‌కి గయాలో పిండప్రదానం చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే లాలూ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక వీడియో షేర్ చేస్తూ, మోదీపై ఓట్ చోరీ ఆరోపణలు చేశారు. గయాలో మోదీ 13,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, రెండు రైళ్లను జెండా ఊపి ప్రారంభించడం ఓట్ చోరీలో భాగమేనని లాలూ యాదవ్ ఆరోపించారు. మోదీ రాష్ట్రంలో ఎన్నికల ముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తల్లికి గయాలో పిండ ప్రదానం కూడా ఇలాంటిదేనన్నారు.

పిండ ప్రదానం అనే హిందూ సంప్రదాయాన్ని రాజకీయ కోణంలో ఉపయోగించడం ద్వారా మోదీ, బీహార్ లో కొత్త రాజకీయాలు చేస్తున్నారని లాలూ ప్రసాద్ యాదవ్ ఎద్దేవా చేశారు. నితీష్ కుమార్‌ను బీజేపీ, తన నీడలోకి లాగేసుకుందని కూడా లాలూ యాదవ్ అన్నారు.

# సంక్షిప్తంగా..

## సంవత్సరంలో 15 రోజులు మాత్రమే పనిచేసే రైల్వేస్టేషన్



**పాట్నా, సెప్టెంబర్ 10:** భారత్‌లో దాదాపు 7,500 రైల్వే స్టేషన్లు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వీటిలో బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో అనుగ్రహ నారాయణ్‌రోడ్ ఘాట్ స్టేషన్ మాత్రం చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇది సంవత్సరంలో 15 రోజులే పని చేస్తుంది. అది కూడా పితృపక్షంలో ప్రజలు తమ పితృదేవతలను పూజించుకోవడానికి కావడం విశేషం. ఈ ఏడాది పితృపక్షం సెప్టెంబర్7న మొదలైంది. దీంతో అనుగ్రహ నారాయణ్‌రోడ్ ఘాట్‌స్టేషన్ సమీపంలోని పున్‌పున్ నదీ తీరంలో రెండు వారాలపాటు పిండ ప్రదానాలు జరగనున్నాయి. పున్‌పున్ నదికి ఆదిగంగ పున్‌పున్ అనే పేరు కూడా ఉంది. ఇది గంగా నది కంటే ప్రాచీనమైందని భావిస్తారు. ఈ 15 రోజులు ఈ ప్రాంతానికి దేశంలోని ప్రజలే కాకుండా విదేశాల నుంచి కూడా తరలివస్తారు. అందుకే ఇక్కడ ఈ నెల 21 వరకు రైళ్లు ఆగుతాయని అధికారులు తెలిపారు.

## పోలెండ్ ఎయిర్‌స్పేస్‌లోకి రష్యా డ్రోన్లు

**వార్సా,సెప్టెంబరు 10:** తమ వైమానిక క్షేత్రంలోకి ఎంటర్ అయిన రష్యా డ్రోన్లను కూల్చివేసినట్లు పోలాండ్ ప్రకటించింది. మంగళవారం రాత్రి సుమారు 19 రష్యా డ్రోన్లు పోలాండ్ ఎయిర్‌స్పేస్‌లోకి ప్రవేశించాయి. అయితే దాంట్లో నాలుగు డ్రోన్లను పోలాండ్ కూల్చినట్లు స్పష్టం అవుతున్నది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత మళ్లీ యుద్ధం చేసేందుకు పోలాండ్‌ను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని ఆ దేశ ప్రధాని డోనాల్డ్ టస్క్ తెలిపారు. పోలాండ్, నాటోకు చెందిన విమానం ద్వారా ఆ డ్రోన్లను కూల్చివేశారు. ఓ నాటో దేశం వైమానిక క్షేత్రంలో రష్యా డ్రోన్లను కూల్చడం ఇదే తొలిసారి. ఏడు డ్రోన్ల శకలాలు, గుర్తు తెలియని వస్తువులను పసికట్టామని పోలాండ్ హోంశాఖ మంత్రి వెల్లడించారు. అయితే నాటో దేశంలోకి కావాలనే డ్రోన్లను ఎంటర్ చేయించారేమో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పోలాండ్ ఎయిర్‌స్పేస్‌లోకి డ్రోన్లు వెళ్లినట్లు వచ్చిన వార్తలను రష్యా దౌత్యవేత్త ఖండించారు. పోలాండ్‌లోని వార్సాకు రావాల్సిన విమానాలను ఆలస్యం చేశారు.

## ఆప్ ఎమ్మెల్యే అరెస్టుపై వెల్లువెత్తిన నిరసన



**శ్రీనగర్, సెప్టెంబరు 10:** దోడాకు చెందిన ఏకైక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ ఆ జిల్లా మేజిస్ట్రేట్ హర్విందర్ సింగ్ మధ్య వివాదం తలెత్తింది. గ్రామస్తుడికి అద్దె చెల్లించని ఆ ఎమ్మెల్యే ప్రజా దుర్వినియోగానికి పాల్పడ్డారని, అన్‌పార్లమెంటరీ భాష ఉపయోగించారని మేజిస్ట్రేట్ ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్‌పై కఠినమైన ప్రజా భద్రతా చట్టం (పీఎస్ఏ) కింద కేసు నమోదుకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ చట్టం కింద విచారణ లేదా ప్రాసిక్యూషన్ లేకుండా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రెండేళ్లపాటు జైలులో ఉంచవచ్చు. కాగా, ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ అరెస్ట్‌పై దోడా జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఆయనను విడుదల చేయాలంటూ ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. జనాన్ని చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ ఘర్షణల్లో ఒక పోలీసు అధికారితో సహా పలువురు గాయపడ్డారు. నిరసనలు మరిన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో దోడా జిల్లాలో కర్ఫ్యూ వంటి ఆంక్షలు విధించారు.

## సుప్రీంను ఆశ్రయించిన ఉమర్ ఖలీద్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** దేశ రాజధాని ఢిల్లీ లో 2020లో చోటుచేసుకున్న అల్లర్ల కేసు లో నిందితుడిగా ఉన్న ఉమర్ ఖలీద్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఢిల్లీ హైకోర్టు తనకు బెయిల్ నిరాకరించడాన్ని అతను సుప్రీంకోర్టు లో ఛాలెంజ్ చేశాడు. ఢిల్లీ హైకోర్టు ఈ నెల 2న ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ సహా 9 మంది బెయిల్ పిటిషన్‌లను తోసిపుచ్చింది. బెయిల్ పిటిషన్‌లు తిరస్కరణకు గురైన వారిలో ఖలీద్, షర్జీల్‌తోపాటు మహ్మద్ సలీమ్ ఖాన్, షిఫా ఉర్ రెహ్మాన్, అథర్ ఖాన్, మీరన్ హైదర్, అబ్దుల్ ఖాలిద్ సైఫీ, గుల్ఫిషా ఫాతిమా, షాదాబ్ అహ్మద్ ఉన్నారు. వారిలో షర్జీల్ ఇమామ్, ఫాతిమా గత వారమే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇప్పుడు ఉమర్ ఖలీద్ సుప్రీంకు వెళ్లాడు. ఢిల్లీ హైకోర్టు తన బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చడాన్ని సవాల్ చేశాడు. 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో సీఏఏ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటనలో దాదాపు 53 మంది దుర్మరణం పాలయ్యారు.

# 15 నెలలు -15 వైఫల్యాలు!

## జగన్ చేసిన తప్పులు పునరావృతం : బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

**ప్రభాతవార్త ప్రతినిధి,పుంగనూరు,సెప్టెంబర్ 10** కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 15 అతిపెద్ద వైఫల్యాలు ఉన్నాయని.. వాటిని కప్పిపుచ్చుకోడానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అబద్ధపు సభ నిర్వహించారని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ దుయ్యబట్టారు. బుధవారం ఆయన పుంగనూరులో విలేకరులతో మాట్లాడుతూ అనంతపురంలో కూటమి నిర్వహించిన సభపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ 15 నెలల కూటమి పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేరని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ పెనంపై పెడితే, ఈ కూటమి పెనం నుండి పొయ్యిలో పడేసిందని విమర్శించారు. ఈ సభ అబద్ధాలతో కూడిన సెన్స్ డబ్బా సభ అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు.నిరుద్యోగం తీవ్రమైందని,జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదనీ, అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు లెక్కన ఈ 15 నెలల్లో కనీసం 5 లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంది, కానీ కనీసం 50 వేల ఉద్యోగాలు కూడా కల్పించలేదని ఆరోపించారు.వ్యవసాయ సంక్షోభం ముదిరిపోయిందని, వ్యవసాయం చేసే ఏ రైతు సంతోషముగా లేరని,గడిచిన 15 నెలల్లో అనేక పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.మామిడి, కోకో, ఉల్లి, టమాటా రైతులు రోడ్డెక్కిన సంగతి మార్చి పో యారా..? అని ప్రశ్నించారు. కూటమి అధి కారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారని,లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర సహా, ఎన్నికల ప్రచార సభల్లో కూడా హామీలిచ్చారని,కానీ ఈ 15 నెలల కాలంలో ఎక్కడా ఆ ప్రస్తావన లేక పోగా, బీసీలపై దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కూటమి 15 నెలల పాలనలో 150 మందికి పైగా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగాయని, కర్నూలు జిల్లా మచ్చుమర్రి మొదలుఎన్నో ఘటనల్లో ఇంకా బాధితులకు న్యాయం జరగ లేదని, సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఆడబిడ్డ నిధి కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అంటే మీరు హామీ ఇచ్చినట్టు ఆరు పథకాలు అమలు చేయాలనీ, నాలుగు మాత్రమే అసంపూర్తిగానే చేశారని, మరి సూపర్ హిట్టు అని ఎలా అంటారనిప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10 లక్షల కోట్లు అప్పులు చేసారంటూ విస్తృతంగా ప్రచారం చేసిన కూటమి, ఈ 15 నెలల కాలంలో లక్షన్నర కోట్లకు పైగా అప్పులు చేశారని,ఇది ఘోరమైన వైఫల్యం కాదాని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఇదిగో పరిశ్రమలు, అదిగో పరిశ్రమలు అంటున్నారనీ, కానీ ఈ 15 నెలల్లో ఒక్కటి కూడా సరైన పరిశ్రమ రాలేదు, పరిశ్రమలు, పెట్టుబడులు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో డిసిఎం పవన్ ఫోటోను తొలగించాలంటూ

# హైకోర్టులో పిల్ కొట్టేసిన న్యాయస్థానం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలతో హైకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) దాఖలైంది. చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఇటువంటి చర్యలు జరుగుతున్నాయని ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)లో పేర్కొన్నారు.ఈ పిల్‌ను విజయవాడకు చెందినరైల్వే విశ్రాంత ఉద్యోగి, వై. కొండలరావు దాఖలు చేశారు. ఆయన తన పిటిషన్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలను ప్రదర్శించడంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్దిష్ట విధానం రూపొందించలేదని స్పష్టం చేశారు. చిత్రపటాల ప్రదర్శన విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని తీసుకొచ్చేంత వరకు పవన్ కల్యాణ్ ఫోటోలను తొలగించేలా ఆదేశించాలని కోరారు. ఈ కేసులో సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శి, సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కూడా వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవి ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ పిల్‌పై బుధవారం విచారణ జరిపింది.ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం ఫోటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడ ఉంది ? అని ఏపి హైకోర్టు ప్రశ్నించింది. ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్ పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. వాదనల సందర్భంగా.. డిప్యూటీ ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడ ఉందని ధర్మాసనం ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో పిటిషన్ వేశారని పేర్కొంటూ పిల్‌ను డిస్మిస్ చేసింది. సమాజానికి పనికొచ్చే ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలు చేయాలని కోర్టు సూచించింది.

## దగదర్తి విమానాశ్రయానికి

# సర్కార్ ఓకే

**- రూ.916కోట్లతో మొదటి దశ పనులకు టెండర్లు**

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరులోని దగదర్తి విమానాశ్రయం మొదటి దశ పనులను రూ.916 కోట్లతో ప్రభుత్వం చేపట్టనుంది. పీపీపీ విధానంలో దీనిని చేపట్టాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విమాన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు దగదర్తి దగ్గర గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. జిల్లాలో పారిశ్రామికంగా, పర్యాటకంగా జరిగే కార్యకలాపాలతో విమానాశ్రయం నుంచి ప్రయాణీకులు, సరకు రవాణా బాగా పెరుగుతుందని ఏపీఏడీసీఎల్ అంచనా వేసింది. దీనివల్ల కడప, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల ప్రజలు, పరిశ్రమలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. విమానాశ్రయాన్ని నిర్మించే సంస్థతో 45 ఏళ్ల పాటు అమలులో ఉండేలా రాయితీ ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకోనుంది. ప్రతి 15 ఏళ్లను ఒక దశ కింద పరిగణించి విమానాశ్రయాన్ని నిర్మించేందుకు చేసిన మూలధన ఖర్చును భవిష్యత్తులో పెరిగే ప్రయాణికుల రద్దీ, కార్గోసేవలకు అనుగుణంగా సర్దుబాటు చేసేలా ప్రతిపాదించింది. మొదటి 15 ఏళ్లలో డిమాండ్ తక్కువగా ఉంటుందని రెండో దశలో డిమాండ్ పెరుగుతుందని, మూడో దశలో గరిష్ఠ స్థాయికి చేరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త విమానాశ్రయం నుంచి ప్రారంభంలో ఎయిర్‌బస్ ఎ320/ఎ321 రకం మీడియం సైజు విమానాలు నడపాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఒక రన్‌వేను నిర్మిస్తారు. రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తునిఅన్నవరం, ఒంగోలులో నూతన ఎయిర్‌పోర్టులను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు ఎయిర్‌పోర్టుల విస్తరణ, నిర్మాణం, కొత్త విమానాశ్రయాల కట్టడంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు ఇటీవల సమీక్ష నిర్వహించారు.

## విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల రవాణా కట్టడికి కఠిన చర్యలు

**- గంజాయి విక్రయ,రవాణాదారులు పట్టుబడితే యేడాది జైలు**

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల రవాణా కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.గంజాయి,మాదక ద్రవ్యాల విక్రయదారులు పట్టుబడితే కనీసం ఏడాదిపాటు జైలుకు పరిమితమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తూ ఎక్కువ సార్లు పట్టుబడిన వారిని గుర్తించి పిట్ ఎన్డీపీఎస్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1988) ప్రయోగిస్తున్నారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసినా కొన్నాళ్లకే బయటకు వచ్చి మళ్లీ బరితెగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిట్ ఎన్డీపీఎస్ అస్త్రాన్ని తెచ్చారు. తాజాగా మంగళవారం నలుగురు గంజాయి విక్రేతలను డిటెయిన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ 11 మందిని ఈ చట్టం కింద నిర్బంధించారు. ఏడాదిపాటు జైలులోనే: గంజాయి సాగు, మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, క్రయవిక్రయాలు, రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనే వారి కట్టడికి ఈ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. వీటిలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి విచారణ, శిక్షలతో సంబంధం లేకుండా ముందే నిర్బంధిస్తే వారిని కట్టడి చేయొచ్చనేది భావన అయితే ఉంది. ఈ మేరకు చట్టాన్ని ప్రయోగిస్తూ నిందితులను అదుపులోకి తీసుకుని ఏడాదిపాటు జైలులో ఉంచుతున్నారు. ఇప్పటికే దీని కింద నిర్బంధించిన ఐదుగురితో పాటు మరికొందరిని గుర్తించారు. వారందరి జాబితా సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదించి, పిట్ ఎన్డీపీఎస్ చట్టాన్ని అమలు చేయనున్నారు. మరో రెడ్డిగూడెం మండలం ముచ్చినపల్లి చెందిన వ్యక్తి జీవన్ (22)పై గంజాయి కేసులు ఉన్నాయి. మాచవరం, విస్సన్నపేట ఠాణాల పరిధిలో, ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి తీసుకెళ్తూ దొరకగా కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ విచారణలోనే ఉన్నాయి. ఇవేకాక పోక్సో, చోరీ కేసులు అదనంగా నమోదయ్యాయి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం వాసి కట్టా శ్రీనుపై రెండు ఎన్డీపీఎస్ కేసులు నమోదు అయ్యాయి. 2016లో రాజమహేంద్రవరంలో 3 కిలోల గంజాయి తరలిస్తూ దొరికాడు. 2017లో రంగారెడ్డి జిల్లాలో 70 కిలోలు తీసుకెళ్తూ దొరికాడు. హయత్‌నగర్ ఠాణాలో కేసు నమోదవగా దీని నుంచి విముక్తుడయ్యాడు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం, సింగ్‌నగర్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. ఇవేకాక సింగ్‌నగర్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల చోరీ కేసులు మూడు ఉన్నాయి. జక్కంపూడి వైఎస్సార్ కాలనీవాసి పెంటుపోని దుర్గాప్రసాద్‌పై అనకాపల్లి జిల్లా నర్సీపట్నం స్టేషన్‌లో ఒకటి, విజయవాడ రెండో పట్టణ స్టేషన్‌లో రెండు గంజాయి కేసులు నమోదయ్యాయి.

# తురకపాలెంలో కార్యక్రమాలపై గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 10:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామంలో బుధవారం జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం(ఎన్ సీ డీ సీ) ఎన్ సీ డీ సీ సంయుక్త సంచాలకులు డా. హేమలత, డా. ప్రవీణ్ నేతృత్వంలోని నిపుణుల బృందం సందర్శన కొనసాగుతుందని, వ్యాధి కారణాలపై విశ్లేషణ జరుగుందని, నివేదికను త్వరలో ప్రభుత్వానికి అందించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాలలోని ఎస్ పీ ఎం బృందం మరియు ప్రైవేటు ఆసుపత్రులలోని ఇన్ఫెక్షన్స్ వ్యాధుల నిపుణులు రోగుల కేస్ షీట్ లను పరిశీలిస్తున్నారని, మరణాలకారణాల పై నివేదిక 2 రోజుల్లో అందుబాటులోకి రానున్నందన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు పరీక్షించిన 84 రక్త సాంస్కృతిక (బ్లడ్ కల్చర్) నమూనాల్లో 64 (84 ) నెగటివ్‌గా తేలాయని, మిగిలినఫలితాలు 24 గంటల్లోవస్తాయన్నారు. గ్రామానికి సంబంధించిన డయాగ్నస్టిక్స్ పరీక్షా ఫలితాలను మెడికల్ కళాశాల బృందం సమీక్షిస్తోందని వివరాలు 24 గంటల్లో వెల్లడిస్తారన్నారు. గుంటూరు సమగ్ర ఆసుపత్రి నిపుణులు రక్తనమూనాల పరీక్షలలో అసాధారణ నివేదికలు ఉన్న రోగులకు వీశి సెషన్లు నిర్వహించి, మందులు సూచించటంతో పాటు మరింత స్కాన్లకు మార్గనిర్దేశం చేశారన్నారు. గ్రామంలో వైద్యారోగ్య శాఖ బృందాలు, 56 బలహీనగృహాలను (పడకగదిలో ఉన్నవారు, కదలలేనివారు, మార్జినల్వర్కర్స్, సంచార జీవులు) సందర్శించి ఆరోగ్య అవగాహన కల్పించి, అసరమైన మందులు అందిస్తునా న్నరన్నారు. గ్రామవీధుల్లో నిది కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, సురక్షిత ఆహార అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నార న్నారు. వైద్యరోగ్య శాఖ రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ చైర్ పర్సన్ డా. ఎ. సిరి, ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాలపై విచారణ ఆరోగ్య పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు.

## నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కోర్సు ఆధారంగా రూ.36,000 నుంచి రూ.64,000 వరకు వేతనం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉజ్వల భవిష్యత్తు చూపించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ), డీడీయూ జీకేవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన) ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

ఇంటర్, డిగ్రీ, బీటెక్‌లో ఎన్ని మార్కులొచ్చినా ఉద్యోగం రావాలంటే ప్రతి విద్యార్థికి కనీస నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రైవేటు సంస్థల్లో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నా ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి (సీడాప్) విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ప్రొడక్షన్ ఇంజినీర్ మల్టీ స్కిల్ టెక్నీషియన్ వేర్‌హౌస్ సూపర్‌వైజర్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (నాన్ వాయిస్) రెస్టారెంట్ కెప్టెన్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ స్పెషలిస్ట్ ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫెరల్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు.డొమైన్ కంప్యూటర్ ఇంటర్వ్యూ సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లిష్‌లను నేర్పిస్తారు.,ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఏపీ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) ఛైర్మన్ దీపక్‌రెడ్డి తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. యువతకు ఉపాధిని కల్పించడమే తమ లక్ష్యంగా దాదాపు 24 సెక్టార్స్ లో శిక్షణ కోసం ఐఎస్ బీతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదం సాకారం చేసేందుకు ఐఎస్ బీతో కొన్ని కోర్సులకు ఎంవోయూ చేసుకున్నామని అన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీతోనూ గతంలో ఒప్పందం చేసుకున్నామనీ, శిక్షణలో 40 శాతం ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో రానున్న మూడు సంవత్సరాల్లో దాదాపు 22,000 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సీడాప్ ఒక నోడల్ ఏజెన్సీగా ఉండేలా సీఎం చంద్రబాబు దిశానిర్దేశంలో పని చేస్తుందని ఈ సందర్భంగా ఛైర్మన్ దీపక్‌రెడ్డి వివరించారు.

శిక్షణ పొందే యువతీ, యువకులకు ప్రత్యేక వసతి సదుపాయం ఉంది. రెండు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, తదితరాలు అందిస్తారు. వివిధ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు.



కళాశాల ఆవరణలో పరిశీలిస్తున్న జేయన్‌టియు ప్రతినిధి

# స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించిన జెఎన్‌టియు ప్రతినిధి

## ఈ యేడాది నుంచి తరగతులు ప్రారంభానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** సుమారు 20 సంవత్సరాల పాటు దేవాదాయశాఖ అధ్వర్యంలో నిర్వహించిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ఏడు సంవత్సరాల నుంచి మూత పడింది. ఈ కళాశాలను పునఃప్రారంభించటానికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తో పలు మార్లు చర్చించి అనుమతి సాధించారు. బుధవారం అనంతపురంనుంచి జేయన్‌టియు నుంచి ప్రతినిధి ఇక్కడి కళాశాలలో తరగతులు ప్రారంభించటానికి అనుకూల పరిస్థితులను పరిశీలించారు. రెండవ విడత కౌన్సెలింగ్‌లో చేరటానికి అవకాశం కల్పించారు. సోమవారం నుంచి మూడవ విడత కౌన్సెలింగ్ ప్రారంభం అయ్యాయి. ఈనేపథ్యంలో కొంత కాలంగా ప్రభుత్వం జేయన్‌టియుల మధ్య ప్రతిష్టంభన చోటు చేసుకుంది. ప్రభుత్వం మూడేళ్ళపాటు ఏడాదికి రూ.40కోట్లు చొప్పున రూ.120కోట్లు భరించుటకు నిర్ణయించింది. ఈ మేరకు ఒప్పందం కుదిరింది కానీ అధికారికంగా రాతమూలకంగా ఉత్తర్వులు వెలువడలేదని జేయన్‌టియు మౌనం వహించింది. దాంతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు. శ్రీకాళహస్తిలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో క్లాసులను ప్రారంభించుటకు ఉన్న సదుపాయాల్ని బుధవారం జేయన్‌టియు ప్రతినిధిగా కలికిరి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావును నియమించారు. ఆయన ఇక్కడ స్కిట్‌కళాశాలలో చేరే విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలున్నాయి? ఎలాంటి ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉందో తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంసెట్ మూడో కౌన్సెలింగ్ చేపట్టిందని జేయన్‌టియు పరిధిలోని నాలుగు కళాశాలల్లోనూ ఉన్నత విద్యాప్రమాణాలు, మెరుగైన ఉన్నత విద్యాప్రమాణాలు మెరుగైన వసతి సదుపాయాలుంటాయో ఇక్కడి కళాశాలలో కూడా అలాంటి ప్రమాణాలను పాటించటం జరుగుతుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి అపోహలు వద్దన్నారు.అంతేకాక శ్రీకాళహస్తిలోని కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు ఉన్నాయి? మొదటి సంవత్సరం విద్యాబోధనకు అవసరమైన కంప్యూటర్లు, ప్రయోగశాలలు, గ్రంధాలయం సదుపాయాలను పరిశీలించామన్నారు. అలాగే ఇక్కడ టీచింగ్‌కు సంబంధించి చర్చించారు.గతంలో ఇక్కడ జేయన్‌టియు రిజిస్ట్రార్ పర్యటించినపుడు సూచించిన మేరకు ఏర్పాట్లు జరిగాయా? లేదా? అని పరిశీలించినట్లు తెలిపారు.ఇక్కడ హాస్టల్స్‌ను బాలురు,బాలికలకు వేర్వేరుగా ఏర్పాట్లను పరిశీలించారు.మూడవ కౌన్సెలింగ్‌లో విద్యార్థులు జేయన్‌టియు నాల్గవ కళాశాల స్కిట్‌లో వెబ్ ఆప్షన్లలో నమోదు చేసుకోవచ్చునని వివరించారు.ఆయనకు ఇక్కడ ఏర్పాట్లును పర్యవేక్షకులు సుధాకర్ వివరించారు. ట్యూషన్ ఫీజు రిఎంబర్స్‌మెంట్ పూర్తిగా ఉందన్నారు.ఇక్కడి కళాశాల జేయన్‌టి ఎస్‌కెఐఎస్ ఎప్‌కోడ్‌గా ఉందని వివరించారు.

## త్వరలో హుబ్లీ-గుంతకల్లు మధ్య మెమో రైలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 10,ప్రభాతవార్త** అనంతపురం,కర్నూలు జిల్లాల మీదుగా గుంతకల్లు-హుబ్లీ-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్ రైలు త్వరలో అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెమో రైలు బోగీలతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 56911/12పాసింజర్ రైలు సర్వీసులకు రైల్వే శాఖ 18ఐసిఎఫ్ కన్వెన్షనల్ బోగీలతో కూడిన ఫార్మేషన్‌తో నడుపుతుంది. ఈ రైలుకు రానున్న రోజుల్లో విద్యుత్ ప్రధాన రైలు మార్గంలో నడిపేందుకు సౌకర్యంగా మల్టిపుల్ యూనిట్ రైలు సర్వీసులను అందుబాటులో తెచ్చారు. అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ మెమో రైలు బోగీలతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## సత్యసాయి శతజయంతి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 10,ప్రభాతవార్త** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు నవంబరు 23న జరుగనున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే యాత్రికుల సౌకర్యార్థం 9 రైలు సర్వీసులకు నవంబరు 17నుంచి 30వరకు సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)లో తాత్కాలికంగా అదనపు హాల్టింగ్(స్టాపింగ్) సదుపాయం కల్పించడంతో పాటు మరో 25రైలు సర్వీసులకు నవంబరు 15నుంచి 30వరకు తాత్కాలికంగా పెనుకొండ, సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి), ధర్మవరంల మీదుగా మళ్లించారు.



# మియాపూర్‌లో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

**హైదరాబాదు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుధవారం మియాపూర్‌లో అధునాతన షాపింగ్ మాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతులమీదుగా ఈ షాఫింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ వ్యవస్థాపకులు, ్చెర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఏపీ, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలలో 40కు పైగా శాఖలను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని ఆయన వివరించారు. సీఎంఆర్ షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా వుంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్‌ను కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్. ప్రత్యేకత అని వివరించారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సీఎంఆర్ అందిస్తోందన్నారు. హైదరాబాద్లో మొట్టమొదటి సి.ఎం.ఆర్. జ్యూయలరీ సంస్థను మూడు అంతస్తులలో ఆరంభించి అత్యాధునిక డిజైన్లతో విస్తృతశ్రేణి బంగారు ఆభరణాలు అందిస్తున్నారు, ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 9 శాతం తరుగు, 1 కేజీ సిల్వర్ కొనుగోలుపై రూ.12,500 తగ్గింపు. ఇస్తున్నట్లు మావూరి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్, బుల్లిరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మృణాల్ ఠాకూర్ జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించి, ఇక్కడ అన్ని రకాల వస్త్రాలు నాణ్యత చాలా బాగుందని, సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. రిటైర్డ్ ఐఎస్ అధికారులు దాసరి శ్రీనివాసులు, ఉమా మల్లేశ్వరరావు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్.డి.పి.టి.) చైర్మన్ శ్రీకాంత్, కార్పొరేటర్ మాధవరం జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా సంకటహర చతుర్థి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ గణేశునికి సంకటహర చతుర్థి వేడుకలను బుధవారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూర్ణాహుతిలో ఇఓ వికె శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. - దుర్గమ్మవారి సేవలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి: దుర్గమ్మ వారిని బుధవారం రాష్ట్ర దేవదాయ శాఖ నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ అందించారు. వేదపండితల వేదాశీర్వచనాలు పలికారు. -దసరా ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరం: రాబోయే దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. ఇఓ వికె శీనా నాయక్ పనులు వేగం గా నిర్వ హించి నటానికి గాను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ అక్కడే పలు సూచనలు ఆదేశాలు జారీ చేస్తున్నారు.

-సుజనా చౌదరికి ఆహ్వానం: రాబోయే దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను విజయవాడ ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఇఓ వికె శీనా నాయక్, దేవాలయ అధికారులు, వేదపండితులు బుధవారం నాడు అందించారు.



హరిజవహర్‌లాల్ దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ



సుజనాచౌదరికి దసరా ఆహ్వానం అందిస్తున్న ఇఓ

# నేపాల్ జైళ్లనుంచి ఏడువేలమంది ఖైదీల పరార్



**ఖాట్మండు, సెప్టెంబరు 10:** దేశంలో వెల్లువెత్తిన హింసాత్మక సంఘటనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. మరోపక్క సంఘ విద్రోహశక్తులు కూడా పాలు పంచుకుంటున్నట్లు పాలకులు అనుమానిస్తున్నారు. ఈక్రమంలో నేపాల్‌లోని జైళ్లలో ఉన్న ఏడు వేల మంది ఖైదీలు పరారయ్యారు. నౌబస్తా లోని ఓ బాలసదనంలో భద్రతా బలగాలతో జరిగిన ఘర్షణల్లో ఐదుగురు మైనర్లు మృతిచెందారు. సిబ్బందినుంచి ఆయుధాల్లాక్కుని పరారయ్యే ప్రయత్నం చేసారని, ఈక్రమంలో సిబ్బంది కాల్పుల్లో ప్రాణాలు విడిచినట్లు తేలింది. జైళ్లలో నిప్పుపెట్టి భద్రతా సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి దేశవ్యాప్తం గా జైళ్లనుంచి సుమారు 7వేల మందికిపైగా ఖైదీలు పరారయ్యారు.రాజ్‌బిరాజ్, ఝుంప్కా, డిల్లీ బజార్,చిట్వాన్, నక్కూ, కైలాలి, జాలేశ్వర్ తదితర జైళ్లనుంచి వేలమంది తప్పించుకున్నారు నౌబస్తా బాలసదనం నుంచి 76 మందిమైనర్లు పరారయ్యారు. ఖైదీలనుంచి ప్రాణభయంతో అనేకమందిబాధితులు ఇళ్లు వదిలి వెళ్లిపోతున్నారు. సింధూలిగడీ జైల్లోఖైదీలు నిప్పుపెట్టి అక్కడినుంచి 43 మంది మహిళలు సహా మొత్తం 471మంది పరారయ్యారని అధికారులు తెలిపారు. నవాల్ పరాసీ వెస్ట్‌జిల్లా జైలునుంచి 500 మందికిపైగా తప్పించుకున్నా రు.

ఢిల్లీబజార్ జైలునుంచి పరారయ్యేందుకు యత్నించిన ఖైదీని స్థానికులు పట్టుకుని సైనికులకు అప్పగించారు. ఉత్తరప్రదేశ్‌లోనిసిద్ధార్థనగర్‌జిల్లాలోకి చొరబడేందుకు యత్నించిన ఐదుగురు ఖైదీలను సశస్త్రసీమాబల్ అదుపులోకి తీసుకుంది. ఇదిలాఉంటే మూతపడిన త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు తిరిగి పునరుద్ధరిం చారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం: రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రా నికి సరిపడా యూరియాను సకాలంలో అందించడంలో కేంద్రం విఫలమైందని తెలంగాణ రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ రైతులు ఆందోళనలు చేస్తున్నారన్నారు. అయినా కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదని చెప్పారు. యూరియా సరఫరాపై కేంద్రం వివక్ష చూపుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను కేంద్రం విడుదల చేయాలన్నారు.

11-9P g7exHMNWJQE 11_11-9P g7exHMNWJQE.qxd 9/11/2025 12:52 AM Page 1



## నైతిక విజయం ఇండియా కూటమిదే

### తెలంగాణ ఎంపిల కన్వీనర్ మల్లురవి

### విజయాలు అంతిమ అజెండా కాదు: చామల

**హైదరాబాద్,సెప్టెంబరు10,ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైద్ధాంతికంగా నైతికంగా ఇండియా కూటమికి విజయం లభించిందని తెలంగాణ ఎంపిల కన్వీనర్ మల్లురవి అన్నారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీలను కూడగట్టి సమన్వయంతో ఎన్నికల పోరాటం చేసిందని అన్నారు. ఓ ఆదర్శవంతమైన అంశాన్ని 'ఇండియా' కూటమి దేశ ప్రజల ముందుంచిందని ఆయన తెలిపారు. భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ విజయాలు అంతిమ ఎజెండా కాదని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటం కోసం ప్రయత్నం మొదలైందని తెలిపారు. ఈ దేశ ప్రజలు వినడానికి ఒక స్వరం, ఓటు వేయడానికి ఒక స్వరం ఉండేలా చూసుకోవడం ఇండియా కూటమి ఎజెండా అవుతుందని ఆయన తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలతో ముఖ్యంగా బి. సుదర్శన్ రెడ్డితో చర్చలు జరపడానికి మేము మా వంతు ప్రయత్నం చేసాము, వారికి అపారమైన మద్దతు లభించింది.బహుశా నేడు కొంతమంది సభ్యులు ఓటువేసి ఉండకపోవచ్చు. కానీ ఆయన దేశ వ్యాప్తంగా పర్యటించినప్పుడు అఖండ స్పందన వచ్చిందని చామల అన్నారు. కొత్తగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఇండియా కూటమి అభినందించిందని తెలిపారు.

## సిఎంతో నే తెలంగాణ యువతకు భరోసా

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డితోనే తెలంగాణ యువతకు భరోసా ఉంటుందని,బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేమాటలు నమ్మకూడదని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌పై హైకోర్ట్ చెప్పిన తీర్పులో కాంగ్రెస్‌పార్టీని కానీ ప్రభుత్వాన్ని ఎక్కడ ఒక్క మాట అనలేదని ఆయన వివరించారు. ఏలాంటి అవకతవకలు జరగలేదు లక్ష మందికి ఉద్యోగాలు ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిస్తున్నాను అవాస్తవాలు రెచ్చగొట్టే మాటలు మానుకో లేదంటే మాటలు కాదు చేతలతో చూపించాల్సి వస్తది జాగ్రత్తా అని ఆయన అన్నారు. యువత ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఏ నిరుద్యోగికి నష్టం జరగకుండా చూసుకుంటుందని అన్నారు. మా ప్రభుత్వం ఈ ఫార్ములా కేసువిచారణ చేపడుతోందని, పాడి కౌశిక్ మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన సూచించారు.



స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## సంస్కారం లేని విద్య ఎందుకూ పనికిరాదు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** విద్యతో పాటు ప్రతి ఒక్కరూ సంస్కారం అలవర్చుకోవాలని, సంస్కారం లేని విద్య ఎందుకూ పనికిరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బుధవారం దోమలగూడలోని రామకృష్ణ మఠంలో స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై వెంకయ్యనాయుడు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను, కుటుంబ వ్యవస్థను కాపాడుకోవల్సిన అవసరం ఉందని, అందుకే తన వంతుగా వీటిని నేటి యువతకు తెలియచేయటం కోసం దేశవ్యాప్తంగా తిరుగుతున్నానని తెలిపారు. తాను పదవి నుంచి విరమణ పొందానని, పెదవి నుంచి కాదని, అందుకే నాకు తెలిసిన మంచి విషయాలను యువతకు తెలియచేయటం కోసం కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రామకృష్ణమఠం అధ్యక్షులు స్వామి బోదమయానంద, స్వామి నిత్యాముక్తానందజీ, స్వామి జ్ఞానానందజి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురికి పదేళ్ల జైలు

**హైదరాబాద్,సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** 22 కేజీలగంజాయిని ఒడిశా నుంచి తీసుక వచ్చి సంగారెడ్డిలో అమ్మకాలకు పాల్పడుతూ పట్టుబడినముగ్గురికి సంగారెడ్డి ఫస్ట్‌క్లాస్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్ కోర్టు న్యాయమూర్తి కె. జయంతి పదేళ్ల జైలుశిక్షతోపాటు రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. 2018లో ఈ కేసు సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐగా పని చేసిన మధుబాబు కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. 47/2018ఈ కేసులో ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన పరిమిల్ భద్రా, కరువ సర్కార్, మదాపు మండల్ నిందితులుగా ఉన్నారు. వీరికి సంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి మంగళవారం సాయంత్రం తీర్పు వెలువరించారు. గంజాయి నిందితులకు శిక్ష పడేవిధాంగా చర్యలు చేపట్టిన సీఐ మధుబాబు, సిబ్బందిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ షానవాజ్ ఖాసిం,మెదక్ జిల్లా డిప్యూటి కమిషనర్ జె.హరి కిషన్,ఈఎస్ నవీన్‌చంద్రా అభినందించారు.

బాలనగర్‌లో 710కేజీల గంజాయి పట్టివేత.బాలనగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సుచిత్ర డైరీ ఫార్మ్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సీ టీమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మంజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. అకారం రంజిత్ వ్యక్తి 710 గ్రాముల గంజాయి లభించింది. గంజాయిని, నిందితుడిని బాలనగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## మేడారం మాస్టర్ ప్లాన్ ఖరారుకాలేదు: మంత్రి సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా, సమక్క-సారలమ్మ తల్లుల త్యాగాల స్ఫూర్తిని ప్రతిబింబించే మేడారం మాస్టర్ ప్లాన్ డీపీఆర్ ఇంకా తుది రూపం దాల్చలేదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. దీనిపై అనవరసర రాద్ధాంతం చేయడం తగదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి మేడారం పర్యటన అనంతరం మాస్టర్ ప్లాన్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.సమక్క-సారలమ్మల త్యాగాలు, ఆదివాసీల అచంచలమైన తెగువ, వారి పోరాట స్ఫూర్తి ప్రతిఫలించేలా మేడారం మాస్టర్ ప్లాన్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో సమ్మక్క సారలమ్మ తల్లుల పూజారుల సూచనలు, రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటివారి ప్రమేయం ఉండదని ఆమె స్పష్టం చేశారు.

## అనిల్ యాదవ్‌కు సోనియా ఆశీస్సులు

### స్వీట్ తినిపించిన ఖర్గే

**హైదరాబాద్, సెప్టెంబరు10, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్‌కు ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో జీవించాలని దీవెనలు బుధవారం అందజేశారు. ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్ జన్మాదినోత్సవం సందర్భంగా కేసి వేణుగోపాల్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ అభినందించారు.



# వరదసహాయ చర్యలను ముమ్మరం చేయండి

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బుధవారం సచివాలయంలో వరదసాయక చర్యలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.సిఎం రేవంత్ రెడ్డి సూచనలతో బుధవారం డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం,ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖలవారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలతో చాలా వరకు ప్రాణ,ఆస్తి నష్టం తగ్గించగలిగామన్నారు.సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయక పోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో తీవ్రంగాదెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు,సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేశామన్నారు.సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్‌నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు.అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష**

నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక, సీపీఆర్‌ఓ జి.మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ,జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికా రులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

## ఎల్లంపల్లిని ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేసిన కెసిఆర్

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** ఎల్లంపల్లి ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించకుండా కెసిఆర్ నిర్లక్ష్యం చేశారని కాళేశ్వరం ప్రారంభత్సోవానికి మాత్రం ఇద్దరు ముఖ్యమంత్రులను తీసుకొచ్చారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం సిఎల్‌పి మీడియా సెంటర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టును మేమే నిర్మించామన్నట్లుగా హరీష్ రావు తెగ ఊదరగొడుతున్నాడని ఎల్లంపల్లికి బిఆర్ఎస్‌కు ఏం సంబంధం? ఎల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని అన్నారు. 2004 జూలై28 అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లికి శంకుస్థాపన చేశారని, నిర్మాణం పూర్తి చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని చరిత్రను వివరించారు.ఎల్లంపల్లిని ప్రారంభిస్తే కాంగ్రెస్ కు పేరు వస్తుందన్న భయంతో ఇప్పటి వరకు అధికారికంగా ప్రారంభోత్సం లేకుండా చేశారని ఆవేదన చెందారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎల్లంపల్లితో ఏలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.ప్రాణహిత చేవేళ్ల ను రద్దు చేసి కెసిఆర్ కాళేశ్వరం తీసుకువచ్చాడని అన్నారు.. లక్షన్నర కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే బ్యారేజీలు పనికి రాకుండా పోయాయని ఆవేదన చెందారు.తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన రిజర్వాయర్లు, కాలువలను కూడా ఉపయోగించుకోవద్దని హరీష్ రావు అంటున్నాడని ఆరోపించారు. మల్లన్న సాగర్ 50 టిఎంసిల సామర్థంతో నిర్మించడం వల్లే గోదావరి జలాలు ఫేజ్ 2 ను మల్లన్న సాగర్ నుంచి తీసుకుంటున్నామని ఆయన అన్నారు. కాళేశ్వరం నిర్మించింది తమరే,కూల్చింది కూడా తమరే ఈ విషయం తెలంగాణ ప్రజలకు తెలుసు నువ్వు కాళేశ్వరరావు కాదు నువ్వు కరప్షన్ రావు, కలెక్షన్ రావు అని కవితనే సర్టిఫికెట్ ఇచ్చిందని ఆయన అన్నారు.అయినా సిగ్గులేకుండా మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నావు..కరప్షన్ రావు ముందు కవితారావు అడిగిన ప్రశ్నలకు ప్రెస్ మీట్ ప్రెస్‌మీట్ పెట్టి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కవిత చెప్పింది అబద్దమైతే ఆమె పైన పరువు నష్టందావా వెయ్యాలని సూచించారు. కోర్టుకు ఈడ్చుఆమె ఇంటి ధర్నా చేయి,క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయి అని అన్నారు. హరీష్ రావు నీకాళేశ్వరం కహానీలను సిబిఐ త్వరలోనే తేల్చుతుందని మీలాగాదోచుకుతినే బుద్ది మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని ఆయన అన్నారు.

## అమరవీరుల జ్ఞాపకార్ధం స్తూపం ఏర్పాటు: విహెచ్



అమరవీరుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేయబోయే స్థూపం

**హైదరాబాద్ సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని 1948లో స్వాతంత్ర ఉద్యమంలో అసువలు బాసిన 10 మంది అమరవీరులు జ్ఞాపకార్థం స్తూపాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. భారత దేశానికి 15 ఆగస్టు 1947 లో స్వాతంత్రం వచ్చిన ఆ నాడు ఇక్కడ నిజం సర్కారు రజాకర్ల పాలన కొనసాగించిన సమయంలో శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని ప్రస్తుతం ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 1948లో జాతీయ జండా ఎగురవేసినందుకు నిజం సర్కారు సైనికులు కాల్పులు జరపగా 10 మంది బలైన సంఘటన స్థలంలోనే, వారి జ్ఞాపకార్ధంగా ఈ స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వి.హెచ్ తెలిపారు.భారతదేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్రను వెలికి తీసి ఉల్లాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ స్థూపని ఈ శుక్రవారం 12 సెప్టెంబర్ రోజున 03:30 గంటలకు, టిపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి విశ్వనాథ్ తో పాటు నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు, ఇంచార్జి మంత్రి, జిల్లాకు సంబంధించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు పాల్గొంటారు.కావున కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్, మహిళా, యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు నివాళాలు అర్పించాలని వి.హెచ్ కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆధార్ కార్డులో తప్పులు సరి చేయండి

### కలెక్టర్లను ఆదేశించిన హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్

**హైదరాబాద్,సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారులకు నగదు చెల్లింపు అంశంలో అవకతవకలు జరగకుండా చూడటం కోసం ఆధార్ ఆధారిత పేమెంట్స్‌ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ విధానంలో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. చాలా మంది లబ్ధిదారులు వివరాలు.. వారి ఆధార్ కార్డ్ వివరాలతో సరిపోలడం లేదు. దీంతో పేమెంట్స్ ఆగిపోయి.. లబ్ధిదారులు ఆందోళన పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందిరమ్మ ఇళ్ళ పథకం అమలును.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. సొంతంగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మించుకునేందుకు ఆర్థికంగా సాయం చేయడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు కూడా దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ప్రస్తుతం ఇవన్నీ నిర్మాణ దశల్లో ఉన్నాయి. కొన్ని పూర్తి కావొచ్చాయి కూడా. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర సర్కార్ రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కీలక అలర్ట్ జారీ చేసింది. మరీ ముఖ్యంగా ఆధార్ కార్డుల్లో తప్పులున్న వారి కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నగదు చెల్లింపుల కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. లబ్ధిదారులకు సంబంధించి నగదు చెల్లింపులను ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ద్వారా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీని వల్ల పథకం అమలులో పారదర్శకతతో పాటు వేగంగా చెల్లింపులు చేసేందుకు వీలుగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చెల్లింపుల వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. అయితే ఇప్పుడు ఇదే పెద్ద తలనొప్పి వ్యవహారంగా మారింది. ఆధార్ ఆధారిత చెల్లింపుల నేపథ్యంలో చాలా వరకు లబ్ధిదారుల వివరాలు.. వారి ఆధార్ కార్డ్‌లో ఉన్న వివరాలతో సరిపోలడం లేదని తెలుస్తోంది. మొత్తం లబ్ధిదారుల్లో సుమారు 30 శాతంమంది ఇదే సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఆధార్ వివరాలు సరిపోకపోవడం వల్ల.. పేమెంట్స్ ఆగిపోతాయని అధికారులు చెప్పుకొస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం వారికి ఊరట కలిగించే ప్రకటన చేసింది. లబ్ధిదారుల ఆధార్ వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం పనులు వేగం పుంజుకుంటున్నాయి. ఇప్పటికే కొందరు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా.. మరికొన్ని ఇళ్ల విషయానికి వస్తే బేస్‌మెంట్,గోడలు,స్లాబ్ లెవల్‌లో నిర్మాణాలు ఉన్నాయి. త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు కోరుతున్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నారు. ఈక్రమంలో అధికారులు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తయ్యేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## మానసిక సమస్యలకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదు: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** సమాజంలో వేగంగా పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన తదితర మానసిక సమస్యలకు పరిష్కారం చూపించగల సామర్థ్యం టెక్నాలజీకి ఉందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సైబర్ హోప్ హెల్ప్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఏఐ ఆధారిత మెంటల్ హెల్త్ సపోర్ట్ సిస్టం హోప్ ఐను ఆయన బుధవారం రాయదుర్గంలోని టి హబ్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. ఇన్నోవేషన్ హబ్‌గా తెలంగాణ తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఈ సందర్భంగా వివరించారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఆవిష్కరణలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఆ దిశగా దృష్టి సారించి ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుక్కోవాలని యువ ఆవిష్కర్తలకు సూచించారు.

కార్యక్రమంలో టి హబ్ సిఈఓ కవి కృత్, సైబర్‌హోప్ హెల్ప్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఛైర్మన్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెట్రోలియం, గ్యాస్ సరఫరా, రవాణా భద్రతపై సమీక్ష




ఆన్‌షోర్ సెక్యూరిటీ కో..ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి జితేందర్, చిత్రంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ తదితరులున్నారు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్రోలియం, గ్యాస్ రవాణా, సరఫరాకు సంబంధించి డిజిపి జితేందర్ నేతృత్వంలో బుధవారం నాడు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, సిఐడి చీఫ్ చారు సిన్హా, గేల్ సెక్యూరిటీ సలహాదారుగా వున్న సీనియర్ ఐపిఎస్ అధికారి సౌరబ్ తౌలుంబియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి జితేందర్ మాట్లాడుతూ ఆన్‌షోర్‌గా పిలువబడే ఈ సమావేశం పోలీసు శాఖలో ఎంతో ముఖ్యమైనదని అన్నారు. పెట్రోలియం, గ్యాస్ సరఫరా, రవాణా భద్రతకు రాష్ట్రంలో ప్రాధాన్యత వుంటుందని ఆయన పేర్కొన్నారు. భౌతిక భద్రతతో పాటు సైబర్‌కు సంబంధించిన భద్రత కూడా పెట్రో లియం కంపెనీలకు ముఖ్యంగా మారిందని ఆయన తెలిపారు. పెట్రో లియం కంపెనీలకు తెలంగాణలో భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, అయితే సైబర్ నేరాల విషయంలో మరింత అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందని డిజిపి తెలిపారు. పెట్రోలియం కంపె నీలు భద్రతకు సంబంధించి అత్యున్నత ప్రమాణాలను పాటించాలని ఆయన కోరారు. పెట్రోలియం, గ్యాస్ సరఫరా సమయం లో జరిగే చోరీల విషయంలో కంపెనీలు జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. ఈ చోరీల వల్ల అనేక సార్లు ప్రమాదాలు జరిగి మర ణాలు సంభవిస్తున్నాయని, ఈ విషయంలో కఠినంగా వుండా లని డిజిపి పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాచ కొండ కమిషనర్ సుధీర్ బాబు, సైబరాబాద్ కమి షనర్ అవినాష్ మొహంతి, కో..ఆర్డినేషన్ ఐజి శ్రీనివాసులు. సిటీ పరిపాలనా విభాగంజాయింట్ పోలీసుకమిషనర్.

## తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలి

### రెవెన్యూ మంత్రి పొంగులేటిని కోరిన ట్రెసా

**హైదరాబాద్,సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ పటిష్టతకు అనేక చర్యలు చేపట్టి 5,601 మంది జీపీవో నియామకం, సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చి 33 మందికి పదోన్నతి కల్పించటం పట్ల తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, కె గౌతమ్ కుమార్ లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం మంత్రిని సచివాలయంలో కలిశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు 45 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించారనికొనియాడారు.ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులపై ఉంచిన నమ్మకాన్ని నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసి నిలబెట్టుకుంటామన్నారు. 33 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లకి సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు గా పదోన్నతితో ప్రారంభమైన ఈ ప్రమోషన్ల ప్రక్రియను కింది స్థాయి వరకు కొనసాగించినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. వెంటనే తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రిని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్, డిప్యూటీ కలెక్టర్లు కె.చంద్రకళ, ఉపేందర్ రెడ్డి,రాజేశ్వరి, ట్రెసా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పి.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు అన్వర్, సెక్రటరీ వాణిరెడ్డి, మాజీ వీఆర్వోల సంఘం అధ్యక్షుడు గోల్కొండ సతీష్ ఉన్నారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణను నంబర్1గా నిలిపిన సిఎం రేవంత్

### టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు10,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక క్రమశిక్షణతో వ్యవసహరించడంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలో నెంబర్1 నిలిపారని టిపిసిసి చీఫ్‌బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో అభినందించారు.తెలంగాణ తలసరి ఆదాయం రూ.3.87లకు నమోదు కావడం హర్షణీమని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సామాజికన్యాయంతపాటు అభివృద్ధిఫలాలలో అందరికి సమాన అవకాశం కల్పించడానికి అనుగుణంగా పాలనముందుకు సాగుతోందని ఈ ప్రయత్నం విజయంసాధించబోతుందని మహేష్‌కుమార్ ఆశాభావం వ్యక్తంచేశారు.

## కాంగ్రెస్ సంస్థాగత అభివృద్ధికి మహేష్‌కుమార్ కృషి: కంది శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** ప్రభుత్వంను పార్టీని సమన్వయం చేస్తూ కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి గతసంవత్సరకాలంగా టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ ఎంతగానో కృషిచేస్తున్నారని ఆదిలాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తిచేసుకొన్న సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో "మహా అన్నదానం" నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ సంత్సరకాలంగా మంత్రులతో ముఖాముఖి వంటి కార్యక్రమాలతో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గాంధీభవన్‌కు మంత్రులను తీసుకొచ్చి ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంచారని అన్నారు. ఎఐసిసి ఇంచార్జ్‌తో కలిసి పాదయాత్రలు చేయడం రాత్రి గ్రామాలలో బసచేయడం తెల్లవారి శ్రమదానం చేయడం వంటికార్యక్రమాలు ఆయన పదవికి వన్నెతెచ్చాయని ఆయన కొనియాడారు.

## పనిచేసిన కార్యకర్తలకు చోటు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** స్వార్థం లేకుండా, నిబద్ధతతో పని చేసిన కార్యకర్తలకు చోటు కల్పించారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేము ల అశోక్‌అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సాధారణ కార్యకర్తగా ఉన్న నన్ను బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంలో, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావుకి, జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాకి, కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత 47 సంవత్సరాలుగా స్వయంసేవక్‌గా, 30ఏళ్లుగా బిజెపిలో వివిధ హోదా ల్లో సేవలందిస్తూ, వృత్తిరీత్యా న్యాయవాదిగా ఉన్న నన్ను, దేశం, రాష్ట్రం కోసం ప్రజల అవసరాలను తీర్చే ఆలోచన విధానంతో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొప్ప బాధ్యతలు అప్పగించడం గర్వకారణంగా ఉందన్నారు. కొంతమంది బిజెపిపై, నూతన కమిటీల విషయంలో తప్పుడు వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## గ్రూప్-1 పరీక్ష పత్రాల రీవాల్యూవేషన్‌కు హైకోర్టు ఆదేశించడం ప్రభుత్వానికి చెంపపెట్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** గ్రూప్-1 పరీక్ష పత్రాల రీవాల్యూయేషన్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం గ్రూప్-1అభ్యర్థులు తార్నాకలో బిజెపితెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. హైకోర్టు తీర్పుతో ఆనందాన్ని వ్యక్తంచేశారు.అభ్యర్థులు హైకోర్టు తీర్పు వచ్చినందుకు పూర్తి సంతోషం వ్యక్తంచేసి,ఇది బిజెపి నిరంతర పోరాట ఫలితం అని స్పష్టం చేశారు.



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును కలిసిన గ్రూప్1 అభ్యర్థులు

11-09pg10exHMNWJQET 12 ONG_11-09pg10exHMNWJQET.qxd 9/11/2025 12:36 AM Page 1



# పాక్‌కు ఘోర అవమానాలు

## మూడింటిలో దారుణ ఓటమి

### భారత్, పాక్ మధ్య ఓల్టేజ్ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఈ నెల 14న 2025 ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. క్రికెట్ చరిత్రలో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రమైన పోటీ కొన్ని ఉత్తేజకరమైన మ్యాచ్‌లను అందించింది. అయితే, కొన్నిసార్లు పాకిస్థాన్ తమ చిరకాల ప్రత్యర్థితో ఆడినప్పుడు దారుణమైన ఓటములను ఎదుర్కొంది. ఈ ఓటములు కేవలం మ్యాచ్‌లు ఓడిపోవడం మాత్రమే కాదు. అవి దేశానికి అవమానకరమైన సందర్భాలుగా మిగిలిపోయాయి. ఈ పరాజయాలు భారీ ఓటములుగా, ఊహించని షాక్‌లుగా గుర్తిండిపోయాయి. 1980లలో పాకిస్తాన్ జట్టు చాలా బలంగా ఉండేది. 1985లో షార్జాలో భారత్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో వారి బౌలింగ్ అద్భుతంగా కనిపించింది. రవి శాస్త్రి, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు పెద్దగా రాణించకపోయినప్పటికీ, అప్పటి కెప్టెన్ కపిల్ దేవ్, మొహమ్మద్ అజారుద్దీన్ జట్టును 125 పరుగుల గౌరవప్రదమైన స్కోర్‌కు చేర్చారు. ఈ లక్ష్యం పాకిస్తాన్‌కు చాలా సులభం అని అందరూ అనుకున్నారు. కానీ, పాకిస్తాన్ బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కేవలం 87 పరుగులకే ఆలౌట్ అయ్యి, భారీ ఓటమిని చవిచూశారు. అలాగే గత ఏషియా కప్‌లో కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్ పాకిస్తాన్ అభిమానులకు పీడకలగా మిగిలిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీల సాయంతో 356 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఈ లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ కేవలం 32 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయ్యింది. భారత్ చేతిలో 228 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇది పాకిస్తాన్‌కు భారత్ చేతిలో ఎదురైన అతి పెద్ద పరాజయాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఇక భారత్ చేతిలో పాకిస్తాన్‌కు ఎదురైన మరో అవమానకరమైన ఓటమి ఇది. కరాచీలో పాకిస్తాన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్ చేసి 286 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. సొంత గడ్డపై విజయం సాధిస్తారని ఆశించినా కానీ, భారత్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి, 46.5 ఓవర్లలో 287 పరుగులు చేసి సులభంగా విజయం సాధించింది. ఇది కూడా పాకిస్తాన్‌కు పెద్ద అవమానంగా మిగిలిపోయింది.






# సత్తా చాటిన భారత్

ఆట

**కొరియా 4-2 తేడాతో ఓటమి**

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025, తొలి సూపర్ 4 పోరులో కొరియాను ఓడించి భారత్ సత్తా చాటింది. హాంగ్జౌలో బుధవారం జరిగిన తొలి సూపర్ 4 మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు దక్షిణ కొరియాను 4-2 తేడాతో ఓడించింది. భారత్ తరపున వైష్ణవి ఫాల్కే, సంగీతా కుమారి, లాల్రెమ్సియామి, రుతుజా పిసల్ గోల్స్ చేయగా, కిమ్ యుజిన్ కొరియా తరపున రెండు గోల్స్ పెనాల్టీ కార్నర్ల ద్వారా సాధించారు. మ్యాచ్ ప్రారంభమైన రెండు నిమిషాల్లోనే పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుని భారత్ శుభారంభం చేసింది. ఉదిత కొట్టిన స్టింగ్ స్ట్రైక్‌ను కొరియా గోల్ కీపర్ సియోయోన్ లీ అడ్డుకున్న తర్వాత సెట్‌పీస్ నుండి ఇంజెక్టర్ వైష్ణవి విఠల్ ఫాల్కే (2వ నిముషం) రీబౌండ్‌లో బంతిని గోల్‌గా చేసి భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించింది. రెండవ క్వార్టర్‌లో భారత్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. నాలుగు నిమిషాల కంటే తక్కువ సమయంలో పెనాల్టీ కార్నర్‌ను సంపాదించింది. కానీ భారత గోల్ కీపర్ బిచు దేవి ఖరీబమ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సేవ్‌ను చేయడంతో మొదటి అర్ధభాగం ముగిసే సమయానికి 1-0 ఆధిక్యంలో ఉంది. రుతుజా దాదాసో పిసల్ దీ ఏరియా లోపల ముగ్గురు డిఫెండర్లను డ్రిబుల్ చేసి సంగీతా కుమారి (33)కి పాస్ ఇచ్చారు. అయితే, యుజిన్ కిమ్ (33) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో కొరియా ఒకదాన్ని వెనక్కి తీసుకుంది. అయినా భారత్ దాడి కొనసాగించి 40వ నిమిషంలో లాల్రెమ్సియామి క్లినికల్ చేసిన ప్రయత్నంతో 3వ క్వార్టర్ ముగిసే సమయానికి భారత్3-1తో నియంత్రణలో ఉంది. నాల్గవ క్వార్టర్‌లో యుజిన్ కిమ్ (53) ఆటలో తనరెండవ గోల్‌ను కొట్టి, మరోసారి పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చింది. రుతుజా మొదటి సూపర్ 4పూల్ ఎన్‌కౌంటర్‌లో 4-2తేడాతో ఆధిక్య విజయాన్ని సాధించింది.

## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్: కాంస్య పతక పోరులో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025, మహిళల రికర్వ్ జట్టులో భారత్ ఓటమిని ఎదుర్కొంది. కాంస్య పతక పోరులో ఒలింపిక్ ఛాంపియన్ దక్షిణ కొరియాతో భారత్ పోరాడినా ఫలితం లేకుండా పోయింది. బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల రికర్వ్ జట్టు దీపికా కుమారి, అంకితా భకత్, గాథా ఖడ్కే దక్షిణ కొరియా చేతిలో 3-5 తేడాతో ఓడిపోయారు, చివరి సిరీస్‌లో షూటాఫ్‌కు 58 పరుగులు అవసరమైనప్పుడు 56 పరుగులు చేశారు. తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో గాథా తన తొలి రెండు షాట్‌లలో 6, 8 పరుగులు చేయడంతో భారత్ మ్యాచ్‌ను పేలవంగా ప్రారంభించింది. ఈ స్కోర్‌లను కొరియా సద్వినియోగం చేసుకుని తొలి సెట్‌ను 54-51తో గెలుచుకుంది. కానీ, తరువాతి రెండు సెట్లలో భారత్ బలంగా పుంజుకుని వరుసగా రెండు సెట్లను 57 పరుగులు సాధించి, ఒక సెట్‌ను గెలిచి, మరొక సెట్‌ను సమం చేయడం ద్వారా మ్యాచ్ స్కోరును 3-3తో సమం చేసింది. చివరి సెట్‌లో, కొరియా తన ప్రతిభను ప్రదర్శించింది, మ్యాచ్‌లో అత్యధిక స్కోరు అయిన 58ని నమోదు చేసింది. చివరికి 2 పాయింట్ల తేడాతో భారత్ ఓడిపోయింది. దీనితో, భారత్ రికర్వ్ జట్టు 4వ స్థానంలో నిలిచింది. మరియు 2015 ఎడిషన్‌లో రజతం తర్వాత భారత్ ఆర్చర్ల తొలి రికర్వ్ మహిళల జట్టు పతకాన్ని జోడించడంలో విఫలమైంది.



## ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భారత్ గెలుపు

### అర్హత రేసు నుంచి 6-0తో బ్రూనై నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో 6-0 తేడాతో బ్రూనైను భారత్ ఓడించింది. తదుపరి అర్హత రేసు నుంచి నిష్క్రమించింది. ఖతార్‌లోని దోహాలోని సుహీమ్ బిన్ హమద్ స్టేడియంలో జరిగిన క్వాలిఫయర్స్‌లో గ్రూప్ బీలో భారత అండర్ 23 పురుషుల జాతీయ జట్టు తమ చివరి మ్యాచ్‌లో 6-0 తేడాతో బ్రూనై దారుస్సలామ్‌ను ఓడించింది. బ్లూ కోల్ట్స్ బహ్రెయిన్‌ను 2-0తో ఓడించి, ఆతిథ్య ఖతార్ చేతిలో 1-2తో ఓడిపోయి, బ్రూనై దారుస్సలాంపై విజయం సాధించింది. గ్రూప్ దశలో రెండవ స్థానాన్ని దక్కించుకున్నా కానీ తొలి ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. మిడ్‌ఫీల్డర్ విబిన్ మోహనన్ (5వ నిముషం, 7, 62) హ్యాట్రిక్ సాధించగా, మహమ్మద్ ఐమెన్ (87, 90+7) రెండు గోల్స్, ఆయుష్ ఛెత్రి (41) ఒక గోల్ చేశాడు. భారత్ తన తొలి గోల్‌తో శుభారంభం చేసింది. ఐదవ నిమిషంలోనే విబిన్ టాకిల్ కొట్టి తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. రెండు నిమిషాల తర్వాత మిడ్‌ఫీల్డర్ మళ్ళీ గోల్ చేశాడు. మూసా 32వ నిమిషంలోనే సెంటర్ ఫార్వర్డ్ పార్థిబ్ గొగోయ్‌ను పోటీలోకి ప్రవేశపెట్టడంతో మరింత దాడి చేసే అవకాశం లభించింది. తొమ్మిది నిమిషాల తర్వాత, ఆయుష్ మూడవ గోల్ చేశాడు. నాల్గవ గోల్ చేయడానికి 15 నిమిషాల కంటే కొంచెం ఎక్కువ సమయం పట్టింది. ఐమెన్ కూడా బ్రూనై గోల్‌మోత్‌ను ఢీకొట్టి 83వ నిమిషంలో గోల్‌లోకి దూసుకెళ్లాడు. ఐమెన్ మరో రెండు అద్భుతమైన గోల్స్ చేసి జట్టును ఆరు గోల్స్‌గా మార్చాడు. ఈ రెండూ ఆటలో చివరి దశలో ఉన్న లాంగ్ రేంజర్లే, బ్లూ కోల్ట్స్ ఆధిక్యాన్ని 6-0 గా నిలిపాయి.



## హాంకాంగ్ ఓపెన్‌లో.. లక్ష్యసేన్ ముందుకు

### పివి సింధు, ధ్రువ్-తనీషా ఓటమి



న్యూఢిల్లీ: హాంకాంగ్ ఓపెన్ 2025లో లక్ష్య సేన్ ముందుకు దూసుకుపోగా, పివి సింధు, ధ్రువ్‌తనీషా ఓటమితో ముందస్తుగానే టోర్నీనుండి నిష్క్రమించారు. బుధవారం జరిగిన హాంకాంగ్ ఓపెన్‌లో భారత్‌కు చెందిన లక్ష్య సేన్ 22-20, 16-21, 21-15 తేడాతో వాంగ్ త్జు వీని ఓడించి ఆర్16 కి చేరుకున్నాడు. అయితే, పివి సింధు తొలి రౌండ్‌లోనే ఘోర పరాజయంతో నిష్క్రమించింది. డెన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్‌సన్ చేతిలో గట్టి పోటీని ఎదుర్కొని ఓడిపోయింది. సింధు తొలి గేమ్‌ను 21-15తో కైవసం చేసుకుని, తదుపరి గంటలోపు 16-21, 19-21 తేడాతో ఓడిపోయింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కు మరింత నిరాశ ఎదురైంది, ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి మ్యాచ్‌లో తైవాన్‌కు చెందిన చెన్ చెంగ్‌కువాన్-హ్సు యా చింగ్ చేతిలో 16-21, 11-21 తేడాతో ఓడిపోయారు. ఇక క్వాలిఫయర్స్‌లో కిరణ్ జార్జ్ 21-18, 21-14 తేడాతో ఎస్. శంకర్ ముత్తుసామి సుబ్రమణియన్‌ను ఓడించి ప్రధాన డ్రాలో స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఇక తరుణ్ మన్నెపల్లి తన తొలి క్వాలిఫయర్‌లో సంచలనం సృష్టించాడు, మాజీ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్‌ను 28-26, 21-13 తేడాతో ఓడించాడు, ఆ తర్వాత మూడు గేమ్‌లలో మలేషియాకు చెందిన జస్టిన్ హో చేతిలో ఓడిపోయాడు. దీంతో శ్రీకాంత్, మన్నెపల్లి క్వాలిఫయర్స్‌లో నిష్క్రమించారు.

## ఇక ఐఫోన్17 తయారీ భారత్‌లోనే!

**ముంబయి, సెప్టెంబరు 10:** టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ 17 సిరీస్‌ను పూర్తిగా భారత్‌లోనే తయారు చేయాలని నిర్ణయించింది. ఈ పరిణామం కేంద్ర ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియాకు ఊతమివ్వడమే ప్రీమియం పరికరాల తయారీ కేంద్రంగా భారత్‌ను నిలబెడుతుంది. భారత్‌లో ఐఫోన్ల తయారీని విస్తరించడం ద్వారా యాపిల్ అనేక ప్రయోజనాలు పొందనుంది. పూర్తిగా తయారైన ఫోన్లను దిగుమతి చేసుకుంటే విధించే 20 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ భారం నుంచి కంపెనీ తప్పించుకోగలుగుతుంది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని తన భాగస్వాములైన ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ద్వారా ఈ ఉత్పత్తి ప్రక్రియను చేపట్టనుంది. గ్రాంట్ థార్న్‌టన్ భరత్ సంస్థకు చెందిన నిపుణుడు క్రిషన్ అరోరా మాట్లాడుతూ భారత్‌లో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరుగుతాయి. హైటెక్ తయారీ రంగంలో మన దేశ విశ్వసనీయత మరింత బలపడుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కూడా యాపిల్‌కు కలిసివస్తోంది. ఈ పథకం కింద, భారత్‌లో తయారు చేసి విక్రయించే ఫోన్లపై 5 ఏళ్లపాటు 4 నుంచి 6 శాతం నగదు ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఈ ప్రోత్సాహకాలతో యాపిల్ కాంట్రాక్ట్ తయారీదారులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేశారు. 2025 ప్రథమార్థంలో ఎగుమతులు గత సంవత్సరంతో పోలిస్తే 53 శాతం పెరిగి 2.39 కోట్ల యూనిట్లకు చేరాయి. ఈ నిర్ణయం వల్ల భారతీయ వినియోగదారులకు ఐఫోన్ల ధరలు వెంటనే తగ్గే అవకాశం లేకపోవచ్చని క్రిషన్ అరోరా స్పష్టం చేశారు.

# వాణిజ్యం




## అనిల్ అంబానీపై మరో చీటింగ్‌కేసు

**ముంబయి, సెప్టెంబరు 10:** ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. రూ.2,929 కోట్ల మోసం కేసులో అనిల్ అంబానీపై ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు చేసింది. రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవలే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అనిల్ అంబానీపై కేసు కూడా నమోదు చేసింది. ఈ కేసులో అంబానీకి చెందిన సంస్థలపై సీబీఐ ఇటీవలే సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. సీబీఐ దాఖలు చేసిన ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఆధారంగా తాజాగా ఈడీ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అనిల్ అంబానీని ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే.



## సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి, ఆర్థికరంగ షేర్ల మద్దతు

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, సెప్టెంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,504.36 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,235.42 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,643.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 104.5 పాయింట్లు పెరిగి 24,973.10 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ లాభాలను ఆర్జించాయి. అయితే, ఎంఅండ్ఎం, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆటో ఇండెక్స్ ఒకశాతం, ఐటీ ఇండెక్స్ 2.6శాతం వృద్ధిని నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.2శాతం, రియాలిటీ ఇండెక్స్ ఒకశాతం దాకా పెరిగింది. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 16శాతం ర్యాలీ చేశాయి. అవంతి ఫీడ్స్ 15శాతం, కోస్టల్ కార్పొరేషన్ షేర్లు 20శాతం, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ 4శాతం పెరిగాయి. వెల్స్పన్ లివింగ్ 8, అరవింద్ షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. ఆసియా మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే యూరోపియన్ సూచీలుకూడా లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి.

## హుండై, ఫోర్డ్ వాహనాల భారీ రీకాల్

**ముంబయి, సెప్టెంబరు 10:** ప్రముఖ ఆటోమొబైల్ కంపె నీలు హ్యుందాయ్ మోటార్, ఫోర్డ్‌సహా మరో3 సంస్థ లు భారీ రీకాల్‌ను ప్రకటించాయి. వాహనాల్లో భద్రతా పరమైన లోపాలున్నట్లు గుర్తించిన కంపెనీలు, మొత్తం 40,000కు పైగా వాహనాలను వెనక్కి పిలిపిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ రీకాల్‌లో హ్యుందాయ్, ఫోర్డ్, డీఎన్‌ఏ మోటార్స్, మెర్సిడెస్ బెంజ్ కొరియా, స్టెల్లాంటిస్ కొరియా (జీప్ మాతృ సంస్థ) కంపెనీలు ఉన్నాయి. ఈ ఐదు కంపెనీలకు చెందిన 16 వేర్వేరు మోడళ్లలో మొత్తం 40,380 యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు కంపెనీలు వెల్లడించాయి. యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, వాహనాల్లో పలు కీలకమైన సమస్యలను అధికారులు గుర్తించారు. హ్యుందాయ్ వారి పాలిసేడ్ ఎస్‌యూవీలో హుడ్ లాచ్ బలహీనంగా ఉండటం, ఫోర్డ్ ఎక్స్‌ప్లోరర్ ఎస్‌యూవీలో సీట్ బెల్ట్ బకిల్ బోల్టులలో లోపం ప్రధాన కారణాలుగా ఉన్నాయి. అదేవిధంగా మెర్సిడెస్ బెంజ్ జీఎల్‌సీ 300 4మ్యాటిక్ మోడల్‌లో స్టీరిం గ్ సిస్టమ్‌కు సంబంధించిన భాగాలు వదులుగా ఉండటం, జీప్ వ్రాంగ్లర్ వాహనాల్లో యాంటెన్నా కేబుల్స్‌లో సమస్యలు ఉన్నట్లు తెలిపారు. డీఎన్‌ఏ మోటార్స్‌కు చెందిన యూహెచ్‌ఆర్125 మోటార్‌సైకిల్‌లో సెన్సార్ లోపం ఉన్నట్లు కూడా తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో వాహనాల్లో లోపాల కారణంగా రీకాల్స్ జరగడం ఇదే మొదటిసారి కాదు. జూన్‌లో జాగ్వార్ ల్యాండ్ రోవర్, జనరల్ మోటార్స్ వంటి సంస్థలు 14,000 లకు పైగా వాహనాలను భద్రతా కారణాలతో వెనక్కి పిలిపించాయి. అంతకుముందు మే నెలలో కూడా కియా, బీఎండబ్ల్యూ, హ్యుందాయ్ కంపెనీలు 16,000 లకు పైగా వాహనాలను రీకాల్ చేయడం గమనార్హం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps